

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 229 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, నవంబర్, 22, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# డిసెంబర్ 9నుంచి తెలంగాణ అసెంబ్లీ..

హైదరాబాద్,నవంబర్,21, తెలంగాణ పత్రిక : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి క్లారిటీ వచ్చింది. సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు ప్లాన్ చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతోమంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలి సింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరిం చేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది.

## ప్రభుత్వం నుంచి వచ్చిన క్లారిటీ..!

- సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు ప్లాన్.. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని, రైతు,కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం..! అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్..? - డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి... - మంత్రివర్గ విస్తరణ దిశగాప్రభుత్వం అడుగులు..!



# అదానినీ అరెస్టు చేయాలి

## ప్రతిపక్ష నేత రాహుల్ డిమాండ్

- అదానిని ప్రధాని మోదీ కాపాడుతున్నాడని విమర్శ
- తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలని డిమాండ్
- శీతాకాల సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తుతాం: రాహుల్



ఢిల్లీ: అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలతో అదానీపై అమెరికాలో కేసు నమోదైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీఈరోజు మీడియాతో మాట్లాడుతూ... అదానీఅమెరికా, భారత్ చట్టాలను ఉల్లంఘించినట్లుగా తేలిపోయిందన్నారు. మోదీ-అదానీ బంధం భారత్ లో ఉన్నంత వరకే సురక్షితమని వ్యాఖ్యానించారు. అమెరికాలో కేసు నేపథ్యంలో తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. అదానీ తన అవినీతి ద్వారా దేశాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. అదానీని అరెస్ట్ చేయడంతో పాటు ఆయనను కాపాడుతున్న సెబి చీఫ్ మాధభి పురి బచ్‌పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అయినా అదానీ అరెస్ట్ కాదని కచ్చితంగాచెప్పగలనని..ఎందుకంటే ఆయనను మోదీ కాపాడుతున్నారని ఆరోపించారు.కాగా,భారత్‌లో భారీసోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గౌతమ్ అదానీ, మరో ఏడుగురు కలిసి అధికారులకు లంచం ఆఫర్ చేసినట్లుగా అమెరికాలో కేసునమోదైంది. రూ. 2,000 కోట్లకుపైగా లంచం ఇవ్వజూపి నట్లు అమెరికాలోని బ్రూక్లిన్‌లోని ఫెడరల్ కోర్టు అభియోగాలుమోపింది. అలాగే, బ్యాంకులు, ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు యత్నించినట్లు అమెరికా ఎఫ్‌బీఐ ఆరోపణలు చేసింది.

## మూసీ ప్రక్షాళన

# చేసి తీరుతాం..



- ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం
- మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం
- ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్,21,తెలంగాణ పత్రిక: మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కులగణన విజయవంతం చేస్తా: భట్టి



హైదరాబాద్,నవంబర్,21,తెలంగాణ పత్రిక: కుల గణనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎందరుకుట్ర చేసినా కుల గణనను విజయవంతంచేస్తామని అన్నారు. గురువారంగాంధీభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభు త్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని.. ముఖా ముఖీ కార్యక్రమానికి రావడం జరిగిందని అన్నారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలన్ని నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను,ఇబ్బందులను తెలు సుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకు న్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా..డైట్ చార్జీలు 40శాతం పెంచి అందిస్తున్నామని చెప్పారు..చాలా పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. "రాష్ట్ర సాధనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు..ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి.. 50వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. పదేళ్లలో గ్రూప్- 1 పరీక్షలు సరిగ్గా నిర్వహిం చాలేక గాలి వదిలేశారు. బీఆర్ఎస్ నేతల కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలభర్తీ చేస్తున్నాం. మహిళసంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తూ..ఆవడ్డీనీ సైతం ప్రభుత్వం కట్టనుంది. మహిళ సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. 60ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాం.ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం.

## గుంట భూమి కబ్జా చేయలేదు

# దమ్ముంటే సర్వేకు రా..

## సీఎంకు హరీశ్ రావు సవాల్



హైదరాబాద్,నవంబర్,21,తెలంగాణ పత్రిక: సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపు తున్నాడని మండిపడ్డారు. గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరివో గషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే ఉన్నాను. నువ్వు ఎప్పుడు వస్తావో చెప్పు రేవంత్ రెడ్డి.. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం. నువ్వు ఎన్ని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసినా భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెరవేర్చ గలిగాడా? అని ప్రశ్నించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో సైతం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టు బడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిం దన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.



## బీఆర్ఎస్ మహాధర్నాకు

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

హైదరాబాద్,నవంబర్,21,తెలంగాణ పత్రిక: మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతిం చింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహా ధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు.

## అదానికో న్యాయం..

# ఆడబిడ్డకో న్యాయమా..?

## కల్వకుంట్ల కవిత సంచలన ట్వీట్..!



హైదరాబాద్,నవంబర్,21,తెలంగాణ పత్రిక: అదానీవ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు.జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్ని సార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు. అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు కవిత. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు

## న్యూయార్క్ లో గౌతం అదానీపై

# అరెస్టు వారెంట్ జారీ..!

న్యూఢిల్లీ,నవంబర్ 21: 265 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,029 కోట్లు) లంచం తీసుకున్నారనే ఆరోపణలపై న్యూయార్క్ లోని గ్రాండ్ జ్యూరీ వ్యాపార దిగ్గజం, మరో ఏడుగురిపై బుధవారం అభియోగాలు మోపిన తర్వాత, గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీలకు యునైటెడ్ స్టేట్స్ లో అరెస్ట్ వారెంట్లు జారీ చేసినట్లు రాయిటర్స్ నివేదిక (నవంబర్ 20) పేర్కొంది. ప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్ అయిన లిసా హెచ్ మిల్లర్, అదానీ, అతని సహచరులు భారత ప్రభుత్వ అధికా రులకు లంచం ఇచ్చి లాభదాయ కమైన సౌరశక్తి సరఫరా ఒప్ప oదాల ను "యుఎస్ పెట్టుబడిదారుల ఖర్చుతో అవినీతి, మోసం ద్వారా" పొందేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు.



# మత్స్యకారుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం..

## నీలం మధు ముదిరాజ్








**తెలంగాణ పత్రిక నవంబర్ 21** ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో సంప్రదాయ మత్స్యకారుల మహాసభ..నీలం మధుకు ప్రతి మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికిన మత్స్యకారులు..పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ,డప్పు వాయిద్యాలు,పూలు చల్లుతూ, బాణాసంచాలతో స్వాగత ర్యాలీ నిర్వహించారు..మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లాపూర్ నియోజక వర్గం కొల్లాపూర్ పట్టణం ఎస్ ఎమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సాంప్రదాయ మత్స్యకారుల 8వ మహాసభలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడీల శ్రీనివాస్ గారితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పులతో, భారీ ర్యాలీతో నీలం మధు కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ నీలి విప్లవంతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు గానే చూసిన మత్స్యకారులను రేవంత్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు. ఆ దిశగానే చెరువుల సంరక్షణకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి హైడ్రాను ఏర్పాటు చేసి చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగననతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరగడంతో చట్టసభల్లో మన వానిని వినిపించే అవకాశం లభించనుందన్నారు. ఇప్పటికే ముదిరాజులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని త్వరలో మన సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మన జాతిని గౌరవించి జాతి అభ్యున్నతి కోసం సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్ సోదరులంతా స్థానిక ఎన్నికల్లో సహకరించి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వాకిటి ఆంజనేయులు,%ూణ% రజని,మల్లికార్జున్, కొల్లాపూర్ మత్స్యశాఖ వైస్ చైర్మన్ సొప్పరి మల్లయ్య,సోపరి వెంకటస్వామి ,నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ వెంకటస్వామి,మల్లయ్య, మత్స్యశాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర రావు



**రేగోడు నవంబర్ 21: (తెలంగాణ పత్రిక)**ప్రభుత్వం అందించే సంక్షేమ పథకలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబ రావు అన్నారు. గురువారం రేగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు నాయకులు అధికారుల చేతుల మీదుగా లబ్దారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయని పార్టీల అతీతంగా ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఆర్ఐ ఫిరోజ్, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి, మాజీ జెడ్పిటిసి యాదగిరి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, ఫాజిల్, మాజీ ఎంపీటీసీ నరేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 21 :** ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో జరుగుతున్న రిజర్వేషన్ దోపిడీని ప్రతిఘటించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఆయన సూర్యాపేటలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, గాలి రామకృష్ణ కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల అవకాశాలు ఈ డబ్ల్యూ ఎస్ కోటా కొల్లగొడుతుందని జనాభా ప్రాతిపదికన అందాల్సిన రిజర్వేషన్లు నాలుగు శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారు ఎక్కువ ఉద్యోగాలు పొందుతున్నారని కేవలం బిసి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు అని చెప్పి వారినేదో ఉద్ధరిస్తున్నట్టుగా పాలకులు బిసి ఎస్సి ఎస్టి వర్గాలను మోసం చేస్తూ వారి రిజర్వేషన్లను అగ్రవర్ణాల వారికే కట్టబెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మెరిట్ మార్కులు సాధించిన బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరి పోస్టులు పొందే జీవో 55 ను రద్దుచేసి, మెరిట్ మార్కులు పొందినా కూడా కేవలం రిజర్వేషన్ కేటగిరి పోస్టులలో మాత్రమే భర్తీ చేసి జీవో 29 ని అమలులోకి తేవడం మెజారిటీ అభ్యర్థులకు అన్యాయం చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు గ్రూపు 4 ఉద్యోగాలలో ఈ డబ్ల్యూ ఎస్ - డబ్ల్యూ లో మూడు వందలఅరవై ఐదు ర్యాంకు వచ్చిన వారికి జాబు వస్తే బీసీ -ఇ లో 35 ర్యాంకు వచ్చిన వారికి జాబు రాలేదని అందువల్ల మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఇప్పటికైనా రిజర్వేషన్ల దోపిడీ కి అడ్డుకట్ట వేసేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు

# చిత్రకళా పోటీలో.."సత్తా చాటిన న్యాల్ కల్ గురుకుల విద్యార్థులు"..!

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక..!





**జహీరాబాద్ నవంబర్ 21** న్యాల్ కల్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (దిగ్వాల్)కు చెందిన 53 . జిఎంఆర్ ప్రైవేట్ స్కూల్ కు చెందిన . విద్యార్థులు కొందరు గురు విద్యార్థులు చిత్రకళా పోటీలో పాల్గొని జాతీయ స్థాయిలో సత్తా చాటి, అంతర్జాతీయ చిత్రకళా పోటీలకు ఎంపికయ్యారు. 2024/25 విద్యా సంవత్సరానికి గాను రంగోత్సోవ్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ముంబైలో నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రకళా పోటీలో గురుకుల పాఠశాలకు చెందిన 53 మంది విద్యార్థులు సత్తా చాటి బహుమతులను అందుకున్నారు. గురుకులానికి చెందిన విద్యార్థినీలు సాయి తేజకు ద్వితీయ బహుమతి, ప్రభాస్ కు నాలుగవ బహుమతి, ఇంటర్ విద్యార్థులు మాణిక్ ప్రభు, విన్నులు హార్ట్ మెరిట్ అవార్డులు అందుకున్నారు. మరో 20 గురు విద్యార్థులు బంగారు పథకాలు,15 గురు కాంస పథకాలు, 10 గురు రజిత పథకాలు, 4 కన్సోలేషన్ పథకాలను సాధించారు. 53 గురు విద్యార్థులు చిత్రకళా ప్రదర్శనలో భాగంగా గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, టాటూ మేకింగ్, హ్యాండ్ రైటింగ్, కార్టూన్ మేకింగ్, స్కేటింగ్, ఫోటోగ్రఫీ, తదితర అంశాలతో కూడిన చిత్రకళాను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. జాతీయస్థాయిలో ప్రతిభను చాటి అంతర్జాతీయ చిత్రకళా పోటీలకు ఎంపికవ్వడం పట్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎల్. రాములు, ఆర్ట్ ఉపాధ్యాయుడు శ్రీపాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# సామాజిక సేవలతో ముందున్న వికాస తరంగిణి

## - ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్



**సుల్తానాబాద్, నవంబర్-21 (తెలంగాణ పత్రిక) :** వికాస తరంగిణి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సామాజిక, ఆరోగ్య పరిరక్షణ సేవలు నిర్వహిస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్ అన్నారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వర్యంలో స్వర్ణామృతప్రాసన ఔషధ గుళికల మందు పంపిణి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ప్రతినెల పుష్యమీ నక్షత్రం ఉన్న రోజున స్వర్ణామృత ప్రాసన ఔషధ గుళికల మందు చిన్న పిల్లలకు పంపిణీ చేయడం గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నదని, జీరో నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు ఇట్టి మందు వినియోగించుకున్నచో వారికి జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి,మేధాశక్తి పెంపొందించబడునన్నారు. మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చుటకు తోడ్పడునని, రోగ నిరోధక శక్తి పెంపొందించడం వలన పిల్లలకు తరచుగా వచ్చే సీజనల్ వ్యాధులు కూడా రాకుండా ఉండే అవకాశం ఉందని, ఇట్టి మందు హైదరాబాదు మచింతల్ లో ఉన్న జీయర్ ఆయుర్వేదిక్ యునివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేయబడినదని వివారించారు.తమ తమ పిల్లల కోసం వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ మాట్లాడుతూ స్వర్ణామృత ప్రాసన గుళికలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కోఆర్డినేటర్లు పొదిళ్ల రమేష్ గొట్టం రమేష్ గసిగంటి రవీందర్, ప్రసాద్,జూపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జల విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ ప్రోగ్రాం

## విద్యార్థులు శాస్త్రీయ సాంకేతిక రంగాలలో రాణించాలి. ఎంఈఓ నీరజ



**చేగుంట నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక):** చేగుంట మండలంలో మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 14 పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎంఈఓ నీరజ మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి, మక్కువ పెరుగుతుందని, విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట. తెలంగాణ మోడల్ స్కూల్ చేగుంట, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చేగుంట, పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. మండల స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో నవంబర్ 28 న చెకుముకిపరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రఘుపతి, సుధాకర్ రెడ్డి ,శ్రీనివాస్, రాజేశ్వర్, ఉపాధ్యాయులు,వెంకటేష్, మనోహర్, నరసింహారావు, నర్సింలు, రాజిరెడ్డి, గోవింద్, వివేక్, రాజా గౌడ్, శ్రీదేవి, సంధ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంజేడు ముసలమ్మ జాతర లో బినామి వ్యాపారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఈక విజయ్ డిమాండ్



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబరు 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** కొత్తగూడ మండలం లోని ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ గుంజేడు ముసలమ్మ జాతర ప్రాంగణం లో, బినామి పేరిట కొబ్బరి కాయలు, ఫొటోలు, పూజా సామాగ్రి అమ్మకం షాపు ను నడుపుతున్న నల్లెపు సాంబయ్య అనే గిర్జనేతరుడు జాతర లో, నాశి రకం సామాగ్రి ని అధిక ధరలకు అమ్మకాలు చేస్తూ, ఇష్టా రాజ్య అక్రమ ధరలకు అమ్మకాలకు పాల్పడుతూ. జాతరకు వచ్చే భక్తులను దోపిడీ చేస్తున్నాడని, అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇదే ప్రాంగణంలో కిరాణం సైతం నడుపుతున్నాడని అన్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, జాతర యొక్క విశిష్టతను దెబ్బ తీస్తున్నాడని, తక్షణమే ఇతని పై దేవదాయ అధికారులు చర్యలు తీసుకుంటూ.. ఇతని బినామీ దోపిడీని కట్టడి చేసి, ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. జాతర ప్రాంగణం నుంచి సదరు వ్యక్తిని బయటకు పంపించి, జాతర యొక్క ప్రతిష్టను కాపాడాలని లేని యెడల తుడుందెబ్బ ఆధ్వర్యంలో, ఆందోళన చేస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ మండల అధ్యక్షడు ఈక విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్క పవన్, పులసం శివకృష్ణ, వట్టం కౌశిక్, బొల్లి సుశాంత్, బంగారి చరణ్ లు పాల్గొన్నారు.

# ధరణి ఒక మోసాల పుట్ట

## - డిసెంబర్ 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు

## - తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చాతిరి స్వామి



**సిద్దిపేట, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):** ధరణి ఒక మోసాల పుట్టగా తయారై రైతులను నరకయాతనకు గురి చేస్తుందని తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చాతిరి స్వామి ఆరోపించారు. రెవెన్యూ చట్ట సవరణలు, భూసంస్కరణల కేంద్రంగా జరపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు కార్యక్రమ కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలుపరిచిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో ఉసిరి పారేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు భూమాత పేరుతో అదే ధోరణి అవలంబించడం సరికాదు అన్నారు. రెవెన్యూ సంస్కరణను భూ సంస్కరణలతో జోడించి రూపొందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించి తలపెట్టిన రాష్ట్ర సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టి యూ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మేకల రాములు, రైతు కూలీ సంఘం నాయకులు కిసరి ఎల్లం, మల్లేశం, గొర్ల ప్రభాకర్, మల్లుపల్లి ఎల్లం పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఏటూరునాగారం నవంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఎల్లవేళలా ఆదుకుంటా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరు నాగారానికి చెందిన గణపారపు శైలజ కొన్ని రోజుల కిందట చనిపోవడం జరిగింది అది తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికి 5.000.వేల రూపాయలు మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వారి తల్లి శారద కి అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో తాడూరి రఘు. గండేపేల్లి నర్సయ్య. కుమ్మరి చంద్రబాబు. జాడి బోజారావు. దేపాక శ్రీరాములు. వావిలాల కిషోర్. కుదురుపాక రాకేష్. రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధువుకు "పుస్తే - మెట్టెలు" అందజేసిన బీజేపీ నాయకులు...



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:21( తెలంగాణ దినపత్రిక )**శివ్వంపేట మండలంలోని పోతులబోగూడ గ్రామానికి చెందిన మంద చంద్రవ్వ – మైసయ్య ముదిరాజ్ గార్ల కుమార్తె "అంజలి" వివాహానికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు "శ్రీ రామిరెడ్డి గారి రఘువీరారెడ్డి" అన్నగారు శివ్వంపేట మండల బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల గారి చేతుల మీదుగా నూతన వధువుకు "పుస్తే – మెట్టలను" అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ వెల్దుర్తి మండల అధ్యక్షులు, శెట్ పల్లి ఎంపీటీసీ నర్సింలు ముదిరాజ్ గారు, శివ్వంపేట మండల ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్ గారు, ఆంజనేయులు గారు, మైసయ్య గారు, ప్రవీణ్ గౌడ్ గారు, ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం ఎక్కడ?

రాజ్యాంగం ఎంత గొప్పదైనా, ఉత్తమమైనదైనా దానిని అమలు చేసే పాలకులు ఉత్తములు కాకపోతే రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరవు' అన్నారు డా. బి.ఆర్.అంబేద్కర్. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో పాలకులు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో పాలన సాగించారు. అందుకే మొదటి పంచవర్ష ప్రణాళిక విజయవంతం అయింది. సాగునీటి ప్రాజెక్టులు, కొన్ని భారీ పరిశ్రమలు దేశంలో నెలకొల్పబడ్డాయి. తర్వాతి పదేళ్ల పాటు కూడా కొంత సానుకూల వాతావరణం కొనసాగినా, రాను రానూ అధికారమే లక్ష్యంగా సాగిన రాజకీయాల కారణంగా పాలన గాడితప్పుతూ వచ్చింది. ఎన్నికల్లో గెలుపు కోసం కుల, మత, ధన ప్రభావాలను నాయక శ్రేణి పెంచి పోషిస్తూ వచ్చింది. దీంతో రాజ్యాంగం అనేది అప్రస్తుతమనే భావన పాలక వర్గాలలో బలంగా ఏర్పడిపోతూ వచ్చింది.రాజ్యాంగం అంటే పెత్తనం చెలాయించే సాధనం కాదని అది కేవలం సమాజంలో అసమానతలను చట్టబద్ధంగా తొలగించి నవ జీవనాన్ని క్రమ పద్ధతులలో నడిపే ఒక మార్గదర్శిగా ఉండాలని' అంబేద్కర్ కోరుకున్నారు. కానీ, ఇన్నేళ్ల స్వతంత్ర పాలనలో అత్యధిక సంఖ్యాకులైన సామాన్య ప్రజానీకం ప్రాథమిక అవసరాలైన నివాసం, విద్య, వైద్యాలకు దూరంగా ఉండిపోయారు. ఈ వర్గాల ప్రజల ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీదనే ఆధారపడుతూ అత్యంత దీన స్థితిలో తమ జీవితాలను వెళ్లదీస్తూ రావటం మనం చూస్తున్నాం. మరోవైపు దేశంలోని రాజకీయ పక్షాలు కుటుంబ పాలన, కుల, మత, వర్గ రాజకీయాల పేరుతో రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటూ ఇప్పుడున్న పరిస్థితిని మరింత దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీల నేతలు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, దేశపు వాస్తవిక స్థితి, బహుళత్వపు విలువల కంటే.. తమ పార్టీ నేతల మనోభావాలకే పెద్దపీట వేస్తూ వారికి పూర్తి విధేయులుగా మారిపోవటం విషాదం. దీంతో ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభలలో ఎలాంటి చర్చలు లేకుండానే దేశ భవిష్యత్తును నిర్ణయించే బిల్లులు అలవోకగా చట్టాలుగా మారిపోతున్నాయి. తమ కళ్లముందే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నప్పటికీ, తాము ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాలను, పార్టీలను సామాన్య ప్రజలు నిలదీయలేకపోవటం ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్యపు బలహీనతగా మారిపోయింది. స్థానిక పాలనలోనూ ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాల్సినంతగా మన పౌరుల చైతన్యం పడిపోవటంతో.. లోకల్ బాడీ ఎన్నికల్లోనూ సీఎం రాజకీయ ప్రచారం చేయాల్సి వస్తోంది. దీంతో కింది స్థాయిలో.. కొత్త నాయకత్వం రావటం లేదు. ఇదీ మన ప్రజాస్వామ్యం.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు నిండినా, రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం వంటివి పేదలు, దిగువ వర్గాలకు అందని ద్రాక్షగానే మిగిలాయి. మరోవైపు, పాలక వర్గాల ఒంటెత్తు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలతో.. రాజ్యాధికారంలో తమకు న్యాయమైన వాటా దక్కటం లేదనే అసంతృప్తి దిగువ వర్గాల యువతలో పెరుగుతూ పోతోంది. దేశపు ఉమ్మడి వనరులలో తమ వాటాను తమ కళ్లముందే కార్పొరేట్లకు కట్టబెడుతున్న పాలక వర్గాలను నిలదీయటానికి వారికి వేదికలూ లేకుండా పోతున్నాయి. ఆర్టికల్ 14 సమాజంలో పౌరులందరూ సమానమేనని, ఈ విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి వివక్షత చూపరాదని చెబుతోంది. కానీ, ఇప్పట్లో ఇవేవీ బలహీన వర్గాలకు అందేలా కనిపించటం లేదు. సమాజంలో నేటికీ వారు ఏ హక్కులూ లేని, ద్వితీయ శ్రేణి పౌరులుగానే బతుకుతున్నారు. విద్య, ఉద్యోగాల్లో వివక్షత, ఆదివాసీ, గిరిజనులు హక్కుల విషయంలో గళం విప్పిన కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరుగుతోంది. దీంతో రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ దిగువ వర్గాల ప్రజలకే లేదా? అనే అనుమానం కలుగుతోంది. ప్రైవేటీకరణ కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడటం, అందిన కాడికి అమ్మేసే ప్రక్రియ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలే లేకుండా పోవటంతో విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోరే వాతావరణమే నేడు లేకుండా పోతోంది. ఉన్న ఉద్యోగాలనూ ఏళ్ల తరబడి భర్తీ చేయకుండా ఎన్నికల ముందు హడావుడి చేయటమే జరుగుతోంది. దీంతో దిగువ వర్గాలనుంచి చదువుకుని పట్టా పుచ్చుకున్న తొలితరం యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఉపాధి లేని విద్య వారి కుటుంబాలను ఆర్థికంగా మరింత కుంగదీస్తోంది.మరోవైపు మనదేశంలో ఎన్నికలు అనేది అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారుతోంది. చట్టసభలు ధనికుల అడ్డాలుగా మారుతున్నాయి. దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికతపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ బ్యాంకులనుంచి కార్పొరేట్లు తీసుకున్న రూ. 10.72 లక్షల కోట్ల ఋణాన్ని కేంద్రం మాఫీ చేసిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఎకానమీ రెండేళ్ల నాడు వెల్లడించింది. వీటిలో 85 శాతం రుణాలు కార్పొరేట్ కంపెనీలు చెల్లించాల్సినవే కావటం గమనార్హం. మరోవైపు, 2020-21లో బడా కార్పొరేట్స్ లాభం 5.5 లక్షల కోట్లు, 2021-22లో 9.3 లక్షల కోట్లతో దేశంలో గుప్పెడు మందితో కూడిన ప్రభుత్వ అనుకూల సూపర్ రిచ్ వర్గం బలపడింది. దేశంలోని ఒక శాతంగా ఉన్న ధనిక కుటుంబాల చేతిలో 42.5 శాతం, పది శాతం మంది చేతిలో 74.3శాతం, తొంభై శాతం చేతిలో 25.7 శాతం దేశ సంపద కేంద్రీకృతమైంది. విచిత్రంగా దేశంలో సగం జనాభా మొత్తం సంపద విలువ 2.8 శాతానికే పరిమితమైంది. గత రెండేళ్ల నుంచి ఈ సంపద కేంద్రీకృతం కావటం నిలకడగా సాగుతూనే ఉంది. ఈ ఆర్థిక గణాంకాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుకు అద్దం పడుతున్నాయి. దేశ జనాభాకు సరిపడా ఉద్యోగాల కల్పన జరగక నిరుద్యోగం పెరిగిపోతుండగా, ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకున్న యువత దేశం విడిచి, శాశ్వతంగా విదేశాలకు వలస పోతోంది. ఈ పరిణామాలను చూసినప్పుడు మన స్వాతంత్ర్యోద్యమం, మనం రాసుకున్న రాజ్యాంగపు లక్ష్యాలు నెరవేరలేదనే నిర్వేదం కలుగుతోంది.చట్టసభల్లో గణనీయమైన మెజారిటీ సాధించిన తర్వాత పార్టీలు, అవి ఏర్పరచే ప్రభుత్వాల వైఖరి సామాన్యులను నివ్వెరపరుస్తోంది. ఒకవైపు అంతులేకుండా సాగుతున్న అధికార దుర్వినియోగం, చాపకింద నీరులా సాగే అవినీతి కారణంగా మన రాజ్యాంగం నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా కుప్పకూలి పోయే వాతావరణం దేశంలో ఏర్పడుతోంది. ఈ కీలక సమయంలో మరోసారి రాజ్యాంగం, దాని లక్ష్యాల మీద దేశవ్యాప్తంగా చర్చ జర గాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న పరిణామాల కారణం గా రాబోయే రోజుల్లో సంభవించబోయే పరిణామాల మీద విద్యాధికులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, విశేషించి పౌర సమాజం సమన్వయంతో కలిసి పనిచేయటమే గాక వర్తమాన సమాజంలో సంభవిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులపై లోతైనఅధ్యయనం జరగాల్సి ఉంది. రాజ్యాంగ వ్యవస్థల మీద దాడి చేస్తున్న శక్తులను ప్రతిఘటించేందుకు, రాజ్యాంగ వ్యవస్థల జవాబుదారీతనాన్ని పెంచేందుకు.. ఇప్పుడు దేశంలో మరిన్ని కొత్త వేదికలు, సరికొత్త కార్యాచరణల అవసరం మరింతగా ఉంది.

# జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం

## ప్రజా ఆరోగ్యం, ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ









**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):-** ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిజిఎంఎస్ఐడిసి ఎండి హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ కనీస వేతనాల వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎండి సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత, నమ్మకం కలిగిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రతి 30, 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్స్ లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండా ఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమ శిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని, 800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ మాత్యకారుల దినోత్సవ సంబరాలు....ధర్మవరం, కోరకల్, అయ్యవారిపేట గ్రామంలో

**వాజేడు తెలంగాణ పత్రిక నవంబరు 21** వాజేడు మండల కేంద్రంలో ధర్మవరం,అయ్యవారిపేట, కోరకల్, గ్రామస్తులు కలిసి మత్స్యకారు దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది మత్స్యకారులు అందరూ ఒకే తాటిపై నడవాలని మరియు చైతన్యవంతులు అయి లైసెన్స్ తీసుకొని సొసైటీలో చేరి లబ్ధి పొందాలని తెలియజేయడం జరిగింది మనమంతా అన్నిరంగంలో ముందడుగు ఉండాలని అలాగే మత్స్యకారులు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ఎలా పొందాలో తెలియజేయడం జరిగింది ఆ పథకాలను అందరికీ చేరేలాగా దృష్టి పెట్టాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య రాష్ట్ర సభ్యులుఅలాగే ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి, వైస్ ఎంపీపీ అల్లి సూరిబాబు, బుల్లె సూర్యం మండల ఉపాధ్యక్షుడు రఘు మండల కోశాధికారి సురేష్ ధర్మవరం గ్రామ అధ్యక్షుడు గౌరవరపు సర్వేశ్వరావు, తోట సమ్మయ్య, బుల్లె దేవేందర్ మూర్తి, గారు సర్వేశ్వరావు అల్లి రఘుబాబు ఉత్తెబోయిన సురేషు మెట్టిపల్లి రఘు అల్లి శ్రీకాంత్ బుల్లి వీరబ్రహ్మం గార భాస్కరు గార ముతేశ్వరావు దర్రా లక్ష్మీనారాయణ ధరా నరసింహారావు బొల్లె శివకుమార్ ముత్యబోయిన ప్రసాదు బొల్లె రమేష్ కొప్పుల యశ్వంత్, ముత్తే బోయిన ప్రసాదు, ఈ కార్యక్రమనికి హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో????ఈరోజు ??ప్రపంచ మాత్యకారుల??దినోత్సవ?? సందర్భంగా ధర్మవరం?? అయ్యవారిపేట కొరకల్ గ్రామస్తులు కలిసి మాత్యకరుల దినోత్సవ0 గనం గా జరుపుకోవడం జరిగింది.లి....ఈ కార్రృమంలో మాత్యకరులకు ప్రభుత్వ ద్వారా పథకాలను రాయితీలను ఎలాపొంధలో తెలియచేయడం జరిగింది ...మత్యకరులు అందరూ చైతన్య వాంతులు అయ్యి లైసెన్సు తీసుకుని సోసిటి లో చేరి లబ్ధి పొందాలని తెలియచేయడం జరిగిందిఈ కార్రృమంలో రాష్ట్ర ఉపాధ్యక్షడు గగ్గురి రమణయ్య గారు రాష్ట్ర సభ్యులు అలాగే ములుగు జిల్లా ఉప అధ్యక్షులు గారా తిరుపతి వైస్ ఎంపీపీ అల్లి సూరిబాబు బోల్లే సూర్యం మండల ఉపాధ్యక్షుడు తునూరు రఘుబాబు మండల కోస అధికారి పానేం సురేష్ ధర్మవరం గ్రామ అధ్యక్షుడు గౌరారపు



సర్వేశ్వరరావు అయ్యవరిపేట గ్రామ అధ్యక్షుడు తోట సమ్మయ్య బొల్లె దేవేందర్ మూర్తి. గారా సర్వేశ్వరరావు అల్లి రఘు బాబు ముత్తేబోయిన నరేష్ మెట్టిపల్లి రఘు అల్లి శ్రీకాంత్ బోల్లే వీరబ్రహ్మం గారా భాస్కర్ గారా ముత్ఈశ్వరావు డర్ర లక్ష్మీనారాయణ డర్ర నరసింహారావు బొల్లె శివకుమార్ బోల్లే శేసు కుమార్ కొప్పుల యశ్వంత్ బోల్లి కోటేశ్వరరావు ముత్తే బోయిన సత్యం గారా రాంబాబు ముత్తే బోయిన ప్రసాద్ బోల్లేరమేష్ పాల్గొన్నారు జై వొడవలిజ

# వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలి

## వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ సభ్యులు కర్ల విజయరావు

## వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్

**తెలంగాణ పత్రిక సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 21:** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలునాల్గవ రోజుకు చేరుకున్నాయి.గురువారం రోజు దీక్షలను వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ సభ్యులు కర్ల విజయరావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ దీక్షను ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ శాఖ ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి జీవో నెంబర్ 33ను అమలు చేయాలన్నారు. వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని అన్నారు. నాల్గవ రోజు దీక్ష లలో కోదాడ నియోజకవర్గనుంచి 50 మంది వికలాంగులు దీక్షలో పాల్గొన్నారు . ఈ దీక్షలకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కులపోరాట సమితి రాష్ట్ర నాయకులు పులి నాగేశ్వరరావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జహీర్ బాబా, జిల్లా ఉపాధ్యక్షులు చింత సాంబయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యా తాకుల ఎల్లయ్య మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు బుల్లికొండ వెంకన్న, నాయకులు దున్నపోతుల



కార్తీక్, ములకలపల్లి సైదులు, షేక్ సొందు, యాతం వీరస్వామి, రాయిల అరుణ, కుంటి గొర్ల గోపి యాదవ్, కొండా వీరస్వామి గౌడ్, తోకల చంద్రయ్య, కంచర్ల నారాయణమ్మ, డోగుపర్తి రమణ, ఆంగోతు షవల్, పులి రోశయ్య, తుపాకుల నాగేశ్వరరావు, పాల కుర్తి నాగరాజు, ముడియాల శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం

**తెలంగాణ పత్రిక నవంబర్ 21** వనపర్తి జిల్లా పెబ్బేర్ మండల కేంద్రంలో ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా మత్స్య కార్మిక దినోత్సవాన్ని ముదిరాజుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రం ముదిరాజులకు ఇచ్చిన 10 రకాలహామీలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మత్స్యకార మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి, మత్స్యకార సంఘం అధ్యక్షుడు చింతకాయల కురుమూర్తి, సెక్రటరీ మహేష్,గొనేల సహదేవుడు,భీముడు యువజన సంఘం గౌరవ అధ్యక్షులు సంగనమోని శ్రీనివాసులు, ముదిరాజ్ బంధు మిత్రులు పాల్గొన్నారు.



# ఐలయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ"శే"మట్ట ఐలయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ,సీనియర్ నాయకులు మట్ట రాజు ,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు డ్యాగం శివాజీ,మండల నాయకులు బండారి ప్రకాష్ ,రాజాబాబు లు మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో గిరిజన అమాయకుల భూములు లాక్కుంటారా..

### బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్
### ఎవరి కోసం ఇలా గిరిజన ప్రజల్ని రైతుల్ని ఇబ్బందులు పెడుతున్నారో చెప్పాలి...?
### ఫార్మా కంపెనీల ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి కి ఎందుకంత పంతం..!





టేక్మాల్ నవంబర్ 21: (తెలంగాణ పత్రిక):లంబాడా గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి భూములు బలవంతంగా లాక్కుంటున్నారని మెదక్ జిల్లా బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్ మండిపడ్డారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో గురువారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. వారసత్వంగా వచ్చిన గిరిజనుల భూములు ఫార్మా కంపెనీ ఇండస్ట్రీల పేరుతో చూస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. లగచర్ల లంబాడా గిరిజన రైతులకు సంకెళ్లు వేసిన కాంగ్రెస్ సర్కార్, గిరిజన రైతుల భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఈ పరిస్థితిలు రాకుండా ఫార్మా కంపెనీ ఏర్పాటులో ఎమ్మెల్యేగా స్థానిక ప్రజలతో ఎందుకు చర్చించలేదు అక్కడ ప్రజలు రైతులు ఏం చెప్తున్నారో వినాల్సి ఉండే. ఎక్కడ మా భూములు పోతాయోనన్న భయంలో ఆ ప్రజలు ఉన్నారు. అర్ధరాత్రి సమయంలో పోలీసుల దాడులు దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల లంబాడా గిరిజన రైతులపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని,వారిని బేసరత్తుగా విడుదల చేయాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని లంబాడా గిరిజనులపై ఆక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టి వారి కుటుంబాలను ప్రభుత్వం భయబ్రాంతులకు గురి చేస్తుందని ఆరోపించారు.ఫార్మా కంపెనీల ఇండస్ట్రీ కోసం రేవంత్ రెడ్డి కి ఎందుకంత పంతం ఎవరికోసం ఇలా ప్రజల్ని గిరిజన రైతులను ఇబ్బందులు పడుతున్నారో సమాధానం చెప్పాలి. నిరుపేద గిరిజన ప్రజల భూములు లాక్కున్న కాంగ్రెస్ సర్కార్..

కొడంగల్ నియోజకవర్గ ప్రజలు ఓట్లేసిన పాపానికి పేద గిరిజన రైతుల భూములపై కన్నేసిన రేవంత్ రెడ్డి సర్కారు.. సీఎం రేవంత్ రెడ్డి కూతురు అల్లుడి కోసం ఫార్మా ఇండస్ట్రీ కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల లంబాడా గిరిజనులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారి భూములను వారికి ఇప్పించే వరకు యావత్ తెలంగాణ లంబాడా గిరిజన బిడ్డలందరం ఒక సైన్యంగా మా గిరిజన రైతులకు అండగా ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల బంజారా సేవాలాల్ సంఘం నాయకులు, రేద్య నాయక్, చంద్రశేఖర్ నాయక్, సురేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మోహన్ నాయక్, సుభాష్ నాయక్, సురేష్ నాయక్, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది సెలెక్టివ్ జస్టిస్ :

### ఎమ్మెల్సీ కవిత




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21అదానీకి రక్షణ కల్పిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఆమె 'ఎక్స్' వేదికగా కేంద్ర సర్కారును నిలదీశారు. 'అఖండ భారత్‌ను ప్రచారం చేస్తారు.. కానీ మనిషిని బట్టి న్యాయం అందిస్తారు! రాజకీయ ప్రత్యర్థులను సాక్ష్యాలు లేకుండా అరెస్టు చేసి నెలల తరబడి విచారణలో ఉంచుతారు.. పదే పదే తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న గౌతమ్ అదానీ మాత్రం స్వేచ్ఛగా బయటి ప్రపంచంలో తిరుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు ?' అని 'ఎక్స్'లో కవిత పోస్ట్ చేశారు.

# నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సైదాపూర్ లో ఘన సన్మానం

### - మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామన్న పాలకవర్గం...



**సైదాపూర్,నవంబర్21(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా సైదాపూర్ మొట్టమొదటి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ నియామకం కాగా గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు.వైస్ చైర్మన్ గా న్యాదండ్ల రాజ్ కుమార్,డైరెక్టర్లుగా నెల్లి సదానందం,మహమ్మద్ చోటేమియా,పల్లె గోపాల్ రెడ్డి, బొల్లం సమ్మయ్య,పెద్ది తిరుపతి,బైరి రాజు,చల్లూరి రాజయ్య,మద్దూరి రజిత రవీందర్ రెడ్డి,ఎర్రల శ్రీనివాస్,తాళ్లపెల్లి వెంకటేశం,ఉడికే రాజశేఖర్ లు నియమితులయ్యారు .సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నూతన పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.సైదాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు స్వీట్లు పంపిణీ చేసి, శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్, కొత్త మల్లారెడ్డి,సారబుడ్ల రాజిరెడ్డి,పల్లెని రవీందర్ రావు, కూతురు విధ్వాన్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కొడగాని మోహన్ రావు,బొమ్మగాని రాజు గౌడ్,ప్రముఖ డాక్టర్ పోతరాజు శ్రీనివాస్,గర్రేపల్లి బాలవికాస అధ్యక్షులు కొడగాని కిషన్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ వేముల కొమురయ్య,వెన్నంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ కొడగాని మోహన్ రావు,ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వర్నే సతీష్,దారిపల్లి సమ్మయ్య,ఆరెపల్లి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అవునూరి శ్రీనివాస్,మల్లయ్యఅనగోని శ్రీనివాస్,కాశబోయిన రవీందర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయానికి సందర్శించిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియా.



ఏటూరునాగారం నవంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:గురువారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయం సందర్శనకు విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియాకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికినారు.రామప్ప ఆలయ ప్రాంగణం లో పోలీస్ ల గౌరవ వందనం కేంద్ర మంత్రి స్వీకరించారు.కేంద్ర మంత్రి కి దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.కేంద్ర మంత్రి రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు కేంద్ర మంత్రి కి పట్టు వస్త్రాల తో సత్కరించి , ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.రామప్ప దేవాలయ ప్రత్యేకత అయినటువంటి నీటి పై తేలియాడే ఇటుక గూర్చి, ఆలయ చరిత్ర , శిల్ప సంపద విశిష్టత గూర్చి ఆలయ గైడ్ కూలంకషంగా కేంద్ర మంత్రి కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా మరియు పిఆర్ఓ గా ఎన్నికైన బరిగెల భూపేష్

### అభినందించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక). పాల్వంచ** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా మరియు పిఆర్ఓ (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) గా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్ ఎన్నికయ్యారు.కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి ప్రస్తుత చైర్మన్ గా నియమితులైన కె మహీధర్ అధ్యక్షత జరిగిన ఈ జనరల్ బాడీ సమావేశం లో జిల్లా లోగల సుమారు 30 స్పోర్ట్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం పరంధామ రెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు, రాసపల్లి రాజేంద్రప్రసాద్ జిల్లా సెక్రటరీ, జిల్లా కోశాధికారి పి. కశీహుస్సైన్ మరియు వైస్ ప్రెసిడెంట్స్ లు వై.వెంకటేశ్వర్లు, బి ఎం.ప్రేమ్ కుమార్,మొగిలి,నాగేంద్ర త్రివేది, జీవి రామిరెడ్డి, మట్టపర్తి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇళ్ల ఆదినారాయణ, ఇంద్రాల శ్రీధర్, ఇమామ్, గమలాపురం సత్యనారాయణ, వి మల్లేష్ మరియు అంతర్జాతీయ క్రీడాకారిణి సింధుతపస్విని,బార్ కౌన్సిల్ సభ్యులు,అడ్వకేట్ అనుదీప్ అబ్జర్వర్లు గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గుమ్మడి సాగర్, నాగేందర్, వెంకట ప్రసాద్, డివైఎస్ఓ సిబ్బంది తిరుమలరావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ లో చేరికలు...



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 21( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండలం పెనుగొండ శివారు మగ్రితండా లో గురువారం ఎంసిపిఐ మండల కన్వీనర్ మగ్రిపల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ ఆధ్వర్యంలో ఎంసిపిఐ పార్టీలో 50 మంది చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంసిపిఐ పార్టీ కండువాను ఎంసిపిఐ మండల కన్వీనర్ మగ్రిపెల్లి మొగిలి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ మండల కన్వీనర్ మగ్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయిన దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ కృషితో ఈ ప్రాంతంలో అనేకమంది గిరిజనులకు పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయని తెలిపారు. ఓంకార్ పై ఉన్న అభిమానంతో తమ పార్టీలో గిరిజనులకు చేరుతున్నట్లు తెలిపారు. పోడు రైతులు, పేదల పక్షాన నిలబడి ఎంసిపిఐ పోరాటం చేస్తుందని చెప్పారు. మగ్రితండాకు చెందిన వాంకుడోత్ మొగిలి, వాంకుడోత్ రాంజీ, వాంకుడోత్ వెంకన్న, బానోత్ శ్రీను, జాటోత్ వీరు, బోడ శంకర్, ఆంగోత్ బావుసింగ్, వాంకుడోత్ శ్రీను, భూక్య మంగ్యా, వాంగుడోత్ శ్రీను, భూక్య రెడ్యా తదితరులు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

### జిల్లా వ్యాప్తంగా దాదాపు 100 శాతం ఇంటింటా సర్వే జరిగింది.
### సర్వే డేటా ఎంట్రీ తీరును పరిశీలించి, ఆపరేటర్లకు దిశానిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు నవంబర్21 తెలంగాణ పత్రిక (ములుగు జిల్లా ప్రతినిధి** )డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు గా 100 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎం.పి. ఓ. రహీం, ఈ డి ఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు



**ఏటూరునాగారం నవంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో**:తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు డిసెంబర్ మాసంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల ములుగు జిల్లా గిరిజన వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ములుగు లో తేది.22.11.2024 సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు.కార్యదర్శి, తెలంగాణ మీడియా అకాడమీ, హైదరాబాద్.

# చెకుముకి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్..

### -.ప్రవేట్ పాఠశాల విభాగంలో ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయికి ఎన్నిక..



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 21**:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కేజీ టు పీజీ ప్రాంగణంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఇట్టి మండల స్థాయి పరీక్షలో ప్రైవేట్ పాఠశాల విభాగం నుండి ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎన్నిక కావడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతోపాటు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# పాన్ గల్: తెలంగాణ పత్రికను విడుదల చేసిన ఎస్సై శ్రీనివాస్ ఎమ్మార్వో సత్యనారాయణ రెడ్డి




**తెలంగాణ పత్రిక:** పానుగల్ మండలం రిపోర్టర్ ప్రతినిధిపాన్ గల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నాగరాజ్ ఆధ్వర్యంలో వేరువేరుగా తెలంగాణ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త పత్రికలు పనిచేయాలని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్చార్జి రంజిత్, మండల మండల్ రిపోర్టర్ కురుమూర్తి, కొల్లాపూర్ మండల్ రిపోర్టర్ సాయిబాబా పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక )**డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీ నీ చెందిన వెల్పుకొండ లీలావతి కి మంజూరైన 36,000/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ బాసటగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అవకాశాలను అందరూ వినియోగించుకోవాలి అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,

# గుర్తుతెలియని వాహనం ఢీకొని 2పశువుల మృతి

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా ఫస్ట్ బైపాస్ రోడ్డులో రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొని శాంతినగర్ కు చెందిన దుమల రంజిత్ అనే రైతుకు చెందిన పశువులు రెండు మరణించగా మూడు తీవ్రంగా గాయపడినాయి తమకు జీవనోపాధి అయిన బర్లు మరణించడంతో తీవ్ర దుఃఖంలో మునిగిపోయిన రైతు దాదాపు 2 లక్షల నష్టపోయామని ప్రభుత్వం ఎలాగైనా తమని ఆదుకోవాలని రైతు కోరుతున్నారు



# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ ) వరంగల్ జిల్లా ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నియామకం

**- వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బేతి విశ్వబంధు (భాస్కర్)**
**- ప్రధాన కార్యదర్శులుగా చెన్నూరి రవి**
**- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్**

నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక (ప్రతినిధి) నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ( ఎన్ జి ఓ)జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ నర్సంపేట పట్టణానికి చెందిన బేతి విశ్వబంధు (భాస్కర్) ను వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ గా మరియు చెన్నారావుపేట మండలం పాపయ్యపేట




గ్రామానికి చెందిన చెన్నూరి రవి ని వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ గా నియమిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ తెలిపారు.

# మెదక్ జిల్లాలో ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన




(తెలంగాణ పత్రిక) నవంబర్ 21 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ఆటపాటలతో అవగాహన సారధి కళాకారులు జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శన.ప్రజా పాలన జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్స వాలలో భాగంగా నర్సాపూర్ మండలం, నర్సాపూర్ , జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు సారధికళాకారులచే పాటలు పాడటం జరిగింది. గ్రామాలలో ప్రజాపాలన పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్దులు సాంస్కృతి సారధి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మెరుగుపడాలిలిఆదివాసి సంక్షేమ పరిషత్

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 21 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు అధ్యక్షనలోముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగం లో పేర్కొన్నటువంటి విద్య హక్కును అందరికీ న్యాయమైన విద్యను అందించాలన్నారు.దేశం అభివృద్ధి జరగాలంటే దానికి పునాది పాఠశాల విద్య ,కాలేజీ విద్య,విశ్వ విద్యాలయ విద్య అనేది చారిత్రిక సత్యం. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకు ఇచ్చే ప్రాజెక్టుల పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కలిగిన చదువు చెప్పించడం మీద దృష్టి పెట్టలేకపోతున్నారని మండుపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య లేకపోవడం వల్లనే ప్రైవేటు కాన్వెంట్ స్కూళ్లలో పిల్లలను చదివించుకుంటున్నారని అన్నారు. పేద నిరుపేదలైన ఆదివాసుల పిల్లలు ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఊర్లోని ప్రభుత్వ బడి చదువుకు పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.ఆలుబాక గ్రామపంచాయతీ ముత్తారం, కలిపాక గ్రామంలో మూడు నెలల నుండి టీచర్స్ లేక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు ఆటపాటలతో ఫలక బలపం పట్టాల్సిన వయసులో అడవుల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు



కొంతమంది తరగతి గదుల్లో సమయపాలన పాటించట్లేదని, సమయానికి బడికి రావట్లేదని మండిపడ్డారు. అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ఎలా వస్తుందని వాపోయారు. కొన్ని ప్రభుత్వ బడి లో పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఇవ్వట్లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా మెరుగైన ప్రభుత్వ బడుల విద్యా వ్యవస్థ కోసం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపి, కుర్సం ముత్తయ్య ,మీడియం పెద్ద ముత్తయ్య, కుంజా సంతోష్ మడకం ప్రసాద్,మీడియం అర్జున్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం...

ఇల్లంతకుంట – నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) తెలంగాణలో టీడీపీ కి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పార్లమెంట్ కమిటీ సభ్యులు దామెర సత్యం అన్నారు. గురువారం ఇల్లంతకుంట మండలకేంద్రంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి 2026 వ సంవత్సరం వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 26 వ తేదిన వర్చువలుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారని, ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ అధికారంలో వున్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసారని, చంద్రబాబు నాయుడు హయాంలో తెలంగాణ చేసిన అభివృద్ధి ఇప్పటికి ప్రజలు మర్చిపోరని అన్నారు. అలాగే మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి,



మండల సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్, దొమ్మాటి లక్ష్మణ్, చిరంజీవి, చంద్రయ్య, ఎల్లోజి, రాజిరెడ్డి, మైసయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభ్యుదయ సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయండి- చందా లింగయ్య

**- డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో భద్రాచలంలో రెండు తెలుగు రాష్ట్రాల సెమినార్**

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 21 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద గురువారం ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో సమావేశంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందా లింగయ్య దొరలిగిరిజన అభ్యుదయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.... ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం 1974 లో ఏర్పడిన లిజాతీయ ఆదివాసి గిరిజన సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను డిసెంబర్ 26,27,28 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనునట్లు ఆదివాసి సంఘాల జేఏసీ వెంకటాపురం మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో విలేఖరు లో సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది.గిరిజన అభ్యదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ప్రజల్లో చైతన్య%శీ% ఏర్పడ్డాయని దాని ఫలితంగానే జీవో 3 ద్వారా వేలాది మంది ఉద్యోగాలు పొందారని, అదే విధంగా అటవి హక్కుల చట్టం చట్టం 2006, పిసా చట్టం ద్వారా ఆదివాసులు లబ్ధి పొందారని ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆదివాసులు మెరుగైన అభివృద్ధి కోసం తోడ్పాలని



కోరారు... ఈ సందర్భంగా డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో భద్రాచలంలో జరుగు సెమినార్లు జయప్రదం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో... ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, ఆదివాసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ దొర, జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, డివిజన్ నాయకులు మడి నాగ శంకర్, జిల్లా నాయకులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తే ఎవరికి ఎక్కడైనా ఇల్లు కు పర్మిషన్ ఇవ్వచ్చా ?

**- ఆచంపల్లి కార్యదర్శి**

గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 21: గంగాధర మండలంలోని ఆచంపల్లి గ్రామంలో డబ్బులు ఇస్తే పర్మిషన్ ఎవరికి ఏక్కడైనా ఇవ్వచ్చా డబ్బు లేని వారికి పర్మిషన్ అడుగుతే 100 ప్రశ్నలు అంటున్న గ్రామ ప్రజలు కార్యదర్శి పర్మిషన్ ఇవ్వడం వల్లే ఇల్లు కట్టుకుంటున్నారు ,ఇల్లు కట్టుకునే స్థలముకు పోయి చూస్తే ఎలాంటి ఇబ్బందులు కూడా ఉండవు కొద్ది రోజుల క్రితం గర్శకుర్తి గ్రామంలో వైర్లకు గజం దూరం ఇల్లు నిర్మాణం చేస్తుండగా వలస కూలి ఆంధ్ర యువకుడు ఇల్లు నిర్మాణంలో కరెంటు షాక్ తో మరణించాడు ఇది మరచి పోక ముందే మళ్లీ తప్పు చేస్తున్న కార్యదర్శి గంగాధర మండలంలో ఆచంపల్లి గ్రామంలో కార్యదర్శి పూర్తిగా కరెంటు వైర్ల కిందనే పర్మిషన్ ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం అనుకోకుండా ఏమైనా సంఘటన జరిగితే పనిచేసే వలస కూలీలు మరణిస్తే ఎవరు దీనికి బాధ్యులు అంటున్నారు,గ్రామ ప్రజలు తక్షణమే కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోవాలని చెప్తున్నా గ్రామ ప్రజలు



# జిల్లా సిపిఎం పార్టీ మహాసభల నేపథ్యంలో...

**- జిల్లా కమిటీ సభ్యుడిగా రెండవసారితిరిగి ఎన్నిక.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఈనెల 19, 20, తేదీలలో జరిగిన రాజన్న సిరిసిల్లజిల్లా సిపిఎం పార్టీ మూడో మహాసభల సందర్భంలో జిల్లా పార్టీ నిర్ణయంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడిగా గురుజాల శ్రీధర్ అను నన్ను రెండవసారి నియమించినందుకు రాష్ట్ర జిల్లా పార్టీ నాయకత్వానికి విప్లవ వందనాలు తెలియజేస్తూ, రాబోయే మూడేళ్ల కాలంలో బోయినిపల్లి మండలంలో పార్టీ క్యాడర్ ను బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజలు, సామాన్య ప్రజలు,ను అన్ని రంగాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడంలో, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో పార్టీ అప్పజెప్పిన బాధ్యతను సంపూర్ణంగా నెరవేరుస్తూ కార్మిక వర్గానికి వెన్నుముకగా గా ఉంటూ పార్టీ అభివృద్ధికి సంపూర్ణ న్యాయం చేస్తాననితెలియజేయడం జరుగుతుంది.అలాగే ఈ జిల్లా మహాసభలకు మా బోయినిపల్లి



మండలం నుంచి హార్దిక సహకారాలు అందించినటువంటి వ్యాపారస్తులకు జిల్లా పార్టీ కమిటీ పక్షాన విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, మరియు పార్టీ నాయకులు ఎర్ర నాగరాజు, సింగిరెడ్డి శంకర్, కడుదుల రవి, అనుముల రవి, ఆవుల మల్లయ్య, ఆవుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాపి రెడ్డి కాలనీ రైల్వే అండర్ ప్రాస్ బ్రిడ్జ్ పునరుద్ధరణ..

శేర్లింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 21,తెలంగాణ పత్రిక ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపి రెడ్డి కాలనీ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ కృషితో పునః ప్రారంభమైన పాపిరెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్. పాపిరెడ్డి కాలనీ సురభి కాలనీ రాజీవ్ గృహకల్ప ఆరంబ్ టౌన్షిప్ లో నివసించే వేలాది ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకుని కొద్ది రోజులక్రితం రైల్వే అండర్ బ్రిడ్జ్ దగ్గర నిరసన తెలియజేసినారు అనంతరం జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ సహా ఇతర అధికారులకు వినతిపత్రాలు అందజేసినాము అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జ లో నిలిచిపోయిన మురుగు నీటిని తోడించిన మారబోయిన రవి యాదవ్ మరియు బి ఆర్ఎస్ నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు.. మరోసారి పాపిరెడ్డి కాలనీ కి వచ్చి పనులను పరిశీలించి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పాపిరెడ్డి కాలినీ ప్రజలు మారబోయిన రవి యాదవ్ కృషిపై ఆనందం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా రవి యాదవ్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నోట్లో మీన ఉన్న దృష్టి ప్రజల సమస్యల మీద లేదు. ఈ సన్నాసి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి రాష్ట్రాన్ని నాశనం చేశారు 2028లో కచ్చితంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది శేరిలింగపల్లి నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న ఆ సమస్యని పరిష్కరించటానికి నేను సిద్ధంగా ఉన్నాను శేరిలింగంపల్లి ప్రజలు ఎప్పుడూ నా గుండెల్లోనే ఉంటారా అని వ్యక్తపరిచారు.

# మల్లక్ పల్లి బిఎన్ఆర్కెఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమ్మె

ధర్మసాగర్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక): మల్లక్ పల్లిలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు గిన్నారపు రవి ఆధ్వర్యంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సహేతుకమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ గురువారం సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికులరా మన రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఒరిస్సా,ఛత్తీస్గఢ్,బీహార్, మధ్యప్రదేశ్,రాజస్థాన్ వలస కార్మికులను పర్మినెంట్ గా వారి రాష్ట్రాలకు పంపించి మా తెలంగాణ కార్మికులకు పని కల్పించడం కోసం వారి వారి రాష్ట్రాలకు పంపివేద్దాం అని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ పథకాలు వెల్ఫర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెపోద్దని టెండర్లను రద్దు చేయాలని కార్మికుల ఆరోగ్య పరీక్షల పేరిట కార్మిక నిధులను దోపిడీ చేసిన వారిపై చర్య తీసుకోవాలని



కార్మికుల వేల్ఫర్ బోర్డ్ కి కార్మికుడినే చైర్మెన్ గా నియమించాలని ప్రతి కార్మికునికి 55 సం లకే పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షలు భీమ సౌకర్యం కల్పించాలని కార్మికుని లేబర్ కార్డు శాశ్వత కాలం పని చేసేల రూపొందించాలన్నారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బైరపాక చిన్ని కుక్కల సది బైరపాక కుమార్ యస్ సతీష్ టీ యాదగిరి ఎ చెందురు ఎం మల్లయ్య ఎన్ సారయ్య ఓ.రాజు.చిరంజీవి. తాటికాయల శంకర్.ఓ రాజు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్యకారు దినోత్సవం



తెలంగాణ పత్రిక,వేములపల్లి నవంబర్ 21: ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షులు చింతకాయల వీరేందర్ మత్స్యకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజ్ సోదరులకు పెద్ద పీట దేశంలో ఎక్కడా లేనివిధంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజు కుటుంబాలకు అండగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నార్ల అజయ్ చింతకాయల సైదులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కుట్టు మిషను శిక్షణ సర్టిఫికెట్లను అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార సాధికారత సంస్థ వారీ అధ్వర్యంలో నర్సంపేట మండలం మధన్నపేట గ్రామానికి చెందిన 35 మంది మహిళలు కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికెట్లు అందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు.



# ముదిరాజులను బిసి'ఎ'లో చేర్చాలి..



**- సంఘం- శ్రీను,వెంకన్న,అశోక్,సంపత్..**

( తెలంగాణ పత్రిక) ముదిరాజులను బిసి-డి నుంచి ఎ లో చేర్చాలని ఆ సంఘం నాయకులు శీలం శ్రీను, శీలం వెంకన్న,ముత్యాల అశోక్,ముత్యాల సంపత్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని చిన్ననాగారం చెరువులో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన చేప పిల్లలను ముదిరాజులు గురువారం వదిలిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యడి కొయాకాంతం గౌడ్,బైరు శ్రీనివాస్ గౌడ్,మునిగంటి నాగేంద్ర చారి,గుండ్ల నరసయ్య,ముత్యాల వెంకన్న, బత్తేం సోమయ్య,బూడిది రాములు,ముత్యాల శ్రీను,శీలం నరసయ్య,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రజలకు అందుబాటులో నూతన జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్...



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజలకు నేటి నుంచి అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

# ఆలయ పునర్నిర్మాణ విరాళాల సేకరణకై త్వరలో కమిటీని వేస్తాం

**- శ్రీ చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక)హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో పలు పనులు చేస్తూ ముందుకు వెళ్లుతున్నామని ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం ఇప్పటికే కమిటీ వేసుకుని కొంతమంది సభ్యులకు భాధ్యతలు ఇచ్చామని మొన్న కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా విరాళాల సేకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసుకుందామని దానికి దేవసాని బాలచందర్ ని కేవలం విరాళాలు సేకరించడం కోసం ఇంచార్జీగా నియమించడం జరిగింది. కానీ పూర్తి ఫైనాన్స్ లెక్కలు చూడడంకోసం కాదని స్పష్టం చేశారు . జమఖర్చులు చూడడం కోసం కోశాధికారి, ఉపా కోశాధికారి ఉన్నారని వారికి తోడుగా లెక్కలు రాయడం చూడడం కోసం ఒక ఇంచార్జీ నియమించామని దాసరి కృష్ణ వెల్లడించారు. ఆలయకమిటీ బాలచందర్ ని కేవలం విరాళాలు సేకరించడం కోసం మాత్రమే నియమించామని కానీ న్యూస్ పేపర్లులో వచ్చిన వార్తలు వేరేవిధంగా ఉన్నందున అభ్యంతరాలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి తదుపరి కమిటీ సభ్యులు అందరం కూర్చుని మాట్లాడకోని విరాళాల సేకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ భాధ్యతను పక్కన పెట్టడం జరుగుతుంది. ఎందుకంటే ఎంతోమంది ఆలయ నిర్మాణం కోసం ఎలాంటి గుర్తింపు లేకుండా పనిచేస్తున్నారు. ఈ దైవ కార్యంలో వ్యక్తిగత రాజకీయాలకు తావులేదని నిన్న వార్త పత్రికల్లో ప్రచురితమైన వార్తలు ఆలయకమిటీకి, ఆలయకమిటీ అధ్యక్షుల దృష్టిలో లేకుండా వచ్చాయని వెల్లడించారు. అధ్యక్షుడిగా వివరణ ఇవ్వాలని మీడియా ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తున్నానని ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన...ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బంటు చొక్కాయ్య గౌడ్



తెలంగాణ పత్రిక,వేములపల్లి నవంబర్ 21: వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన ఊదరి రాజశేఖర్ వివాహం కసారబాద శివారులోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు బంటు చొక్కాయ్య గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ వలంపట్ల ప్రవీణ్ మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు చింతకాయల వీరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులు చిలక గోరింకల్లాగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ కలిసి ఉండాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో బంధు మిత్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేగోడు మండలంలో షాద్ ముబారక్ కళ్యాణ చెక్కులు పంపిణీ అందజేసిన వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శశి రెడ్డి

( తెలంగాణ పత్రిక )నవంబర్ 21 మెదక్ ఉమ్మడి జిల్లా బ్యూరో మెదక్ జిల్లా రేగోడు మండలం మండల పరిషత్ లో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మండలంలోని గురువారం కళ్యాణ్-షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ప్రత్యేకంగా వట్టిపల్లి మార్కెట్ చైర్మన్ లక్ష్మి శశి రెడ్డి కి, రేగోడు తాసిల్దార్ నరేష్ కు శాలువా కప్పినా పోలీస్ కృష్ణ, అనంతరం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ , పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, వట్టిపల్లి మార్కెట్ చైర్మన్ లక్ష్మి శశి రెడ్డి,జడ్పిటిసి యాదగిరి, తాసిల్దార్ నరేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపిటిసి నరేంద్ర, మాజీ చైర్మన్ రాధా కిషన్ , పోలీస్ కృష్ణ, వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ సంగన్న, శ్రీధర్ , ఫాజిల్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళ శక్తి భవనానికి నిధులు మంజూరు



**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21:కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాతీయ రహదారి నెంబర్ 44 ప్రక్కన గల సర్వే నెంబర్ 527 లో ఒక ఎకరం భూమి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, డిపిఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు చెక్కు ఆపరేషన్ చెబుత్ర





**- అర్ధరాత్రిలు అనవసరంగా రోడ్డుపై కనిపిస్తే కేసులు నమోదు**

**- టూ టౌన్ సిఐ పి. నాగార్జున**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 21:ఆపరేషన్ చెబుత్ర లో భాగంగా మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజా శేఖర్ రాజు ఆదేశాల మేరకు 21 తారీకు న అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణంలో పలు ప్రదేశాలలో అకస్మాత తనిఖీలు చేసి కారణం లేకుండా ఆకారణంగా రోడ్ పై తిరుగుతున్న 26 వాహనాలను 32 మంది వ్యక్తులను పట్టుబడి చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి అట్టి వాహనాల యొక్క డాక్యుమెంట్స్ పరిశీలించి సరేనా పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్య తీసుకోవడమైనది. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు తప్పవని బైండోవర్లు కూడా చేస్తామని గట్టిగా హెచ్చరించి పంపించడం అయినది. ఈ ఆపరేషన్ లో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్లు బి. సుధీర్ కుమార్, బి. రాంబాబు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు. మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి. నాగార్జున వివరాలు తెలిపారు.

# మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఏసీబీ దాడులు..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 21): మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సర్వే, భూమి రికార్డుల అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. డ్రాఫ్ట్ మాన్ అధికారి జ్యోతిశర్మబాయి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి కి పట్టుబడ్డారు. కలెక్టరేట్ లో విచారణ కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# ఆర్యవైశ్య మహా సభ జిల్లా మీడియా కమిటీ మెంబర్ గా తమ్మీ శెట్టి రాజు



వేములవాడ , తెలంగాణ పత్రిక నవంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కాబడిన బుస్స దశరథమ్ నూతనంగా జిల్లా మీడియా కమిటీ నీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా శభాష్ పల్లి ఆర్ ఆర్ కాలని కి చెందిన మీడియా ప్రతినిధి తమ్మీ శెట్టి రాజు నీ జిల్లా కమిటీ విభాగంలో మెంబర్ గా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ లు, పట్టణ కమిటీ మెంబర్ లు అధ్యక్ష ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది. జిల్లా మీడియా కమిటీ మెంబర్ గా నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుల కు తమ్మీ శెట్టి రాజు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# పుష్ప -2-తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ దేశాన్నే సంచనాలు సృష్టిస్తుంది

**- అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక)ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పుష్ప -2 సినిమా పాట్నాలో విడుదల చేసిన ట్రైలర్ కేవలం 3 రోజుల్లోనే ఒక్క తెలుగు భాషలోనే 60 మిలియన్ల వ్యూస్ సాధించి రికార్డు క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా గురువారం అల్లు అర్జున్ ని కలిసి ఘనంగా సత్కరించి పుష్ప -2 ట్రైలర్ విజయవంతమైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లుఅర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రవి కుమార్ గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ అభిమాన నటుడు నటించిన పుష్ప -2 సినిమా ట్రైలర్ దేశ వ్యాప్తంగా సంచలనాలు నమోదు చేసిందని పుష్ప రాజ్ దెబ్బకు యూట్యూబ్ షేక్ అవుతోందని గతంలో ఏ భారతీయ సినిమాకు రాలేనన్నీ వ్యూస్ వస్తున్నాయని వెల్లడించారు. ట్రైలర్ కే రికార్డ్ క్రియేట్ చేస్తున్న పుష్పరాజ్ దేశ వ్యాప్తంగా త్వరలో రిలీజ్ అవ్వబోతున్న ఈ సినిమా మరిన్ని సంచనాలు సృష్టిస్తుందని తమ అభిమాన నటుడు సినిమా కోసం దేశ వ్యాప్తంగా బన్నీ అభిమానులు ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. సినిమా విడుదల సందర్భంగా భారీ విజయం సాధించబోతున్న పుష్ప -2 సినిమా కోసం ఘనంగా సంబురాలు చేసుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమం లో అల్లుఅర్జున్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మాల మానడు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



వట్టి పల్లి తెలంగాణ పత్రిక నవంబర్21 వట్టిపల్లి మండలంలో మాల మానాడు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు డాకూరి మల్లేశం సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బహుజన ప్రసాద్ చెట్టయ్య బాంధవ్ అందోల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గొర్రెకల్ దాస్ వీరి అధ్యక్షతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది వట్టిపల్లి మండల మాల మానాడు అధ్యక్షుడిగా చంటి అనిల్ ఉపాధ్యక్షులు తలారి శీను గౌతాపూర్ ఖాదిరాబాద్ అంబేద్కర్ ప్రధాన కార్యదర్శులు నాగులపల్లి దండు జాన్ వట్టిపల్లి బేగరి ప్రకాశం ప్రచార కార్యదర్శి పత్రి చక్రపాణి దుద్యాల కోశాధికారి బూత్కూర్ విట్టల్ ఉప కోశాధికారి శివశంకర్ పాలడుగు సలహాదారులు మచ్చుకూరి గంగారాం గౌతాపురం అంబదాస్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# నూతన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎ.రవీందర్, ఆకస్మిక తనిఖీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- నూతనంగా మహబూబాబాద్ జిల్లాకు విద్యాశాఖ అధికారిగా నియమితులైన ఎ. రవీందర్ ఈరోజు గూడూరు మండల కేంద్రంలోని గూడూర్ బాయ్స్ హై స్కూల్ ను, మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. గుడ్లు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ రవీందర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు. అదేవిధంగా మండల స్థాయి చెకుముకి పరీక్షలో గెలుపొంది, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి, షీల్డు బహూకరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. విద్యార్థులకు 10/10 గ్రేడ్ సాధించడానికి 100% విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి పలు సూచనలు సలహాలు, విద్యార్థులకు సూచించారు. తప్పకుండా విద్యార్థులు 10/10 జిపిఎ. సాధించేలా కృషి చేయాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని ఉపాధ్యాయులకు కూడా, పలు సూచనలు చేశారు. ప్రత్యేక తరగతులు ప్రత్యేక చాప్టర్ వైస్ గా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. తిరిగి మళ్లీ



పాఠశాలను సందర్శిస్తానని, ఆలోపు విద్యార్థులు మరింత పురోభివృద్ధి సాధించాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, ఉపాధ్యాయులు, హరి శంకర్, సునీత, శ్రీనివాస్, శరత్ బాబు, అనిల్ కుమార్, సంధ్యారాణి, శ్రీధర్, ప్రమీల, వెంకటేశ్వర్లు, యాకలక్ష్మి పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే మెరుగైన జీవితం

## - ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్

ధర్మసాగర్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):ధర్మసాగర్ మండల స్థాయి చెకుముకి సంబరాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు .ధర్మసాగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో మొదటగా నిలిచిన 69 మంది విద్యార్థులు వారి గైడ్ టీచర్లతో హాజరయ్యారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ జీవపరిణామ సిద్ధాంత ప్రచారోద్యమం పోస్టర్ను ఆవిష్కరించారు . అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న శక్తులను బయటకు తీసేలా ఉపయోగపడతాయని, ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల రోజువారి సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథం కలుగుతుందని అన్నారు. పోటీలలో జయ అపజయాలను సమాన స్థాయిలో తీసుకొని అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రగతి పదంలో నడవాలని అన్నారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ, విద్యార్థులు



పాఠశాల స్థాయి నుండి హేతువాద దృక్పథాన్ని అలవర్చుకొని, సైన్స్ పద్ధతిలో జీవించాలని అన్నారు .ఈ ప్రతిభ పోటీలలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లక్ పెల్లి విద్యార్థులు శ్రీజ, దీక్షిత సాయి ,వర్షిత్ ప్రైవేట్ పాఠశాల విభాగం లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వెంకట్ ,సూర్య హరీష్ ,హితేష్ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో కేజీబీవీ ధర్మసాగర్ విద్యార్థులు, శ్రీరంగర్షణ సాహితీ, అభిజ్ఞ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు .ఈ చెకుముకి సంబరాలు ఉపాధ్యాయులు కవిత, సురేశ్ లు సమన్వయం చేశారు.

# పాఠశాల స్థాయినుండే శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించు కోవాలి

## - ఎంఈఓ భూక్యా లక్ష్మణ్ నాయక్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 21:దేశ అభివృద్ధి లో శాస్త్ర సాంకేతిక రంగానిది కీలక పాత్ర అని,సామాన్య ప్రజానీకం లో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు,ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక సంస్థ సేవలు అభినందనీయం వేములపల్లి మండల విద్యాధికారి భూక్యా లక్ష్మణ్ నాయక్ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి చెకుముకి పరీక్ష పేపర్ బండిల్ ను పరీక్షకు వచ్చిన అన్ని పాఠశాలల విద్యార్థులు వారి ఉపాధ్యాయుల సమక్షంలో ఓపెన్ చేయడం జరిగింది. గ్రామీణ పేద విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక ఆధునిక విజ్ఞాన శాస్త్ర అంశాల్ని పరిచయం చేసేందుకు జన విజ్ఞాన వేదిక బాలల సైన్సు మాసపత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుతోందని,ఈ పత్రిక నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం లక్షలాదిమంది విద్యార్థులకు చెకుముకి సైన్సు సంబరాలు పేరుతో ప్రతిభాపాటవ పరీక్షల్ని జనవిజ్ఞాన వేదిక నిర్వహించడం అభినందనీయం అన్నారు.జిల్లా పరిషత్ వేములపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ధృక్పధాన్ని పెంపొందించేందుకు వారిలో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులను ఈ సంబురాలు ద్వారా భాగస్వాములను చేయడం అభినందనీయం అన్నారు.అనంతరం ఉపాధ్యాయ సంఘ నాయకులు మైనం కృష్ణయ్య, ప్రభాకర్, మంత్రి ప్రగఢ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో



మండల స్థాయిలో పరీక్షను నిర్వహించారు. ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం లో ప్రథమ స్థానం జడ్పిహెచ్ఎస్ రావులపెంట, రెసిడెన్షియల్ విభాగం లో మోడల్ స్కూల్.ప్రథమ స్థానం లో వచ్చిన పాఠశాలల విద్యార్థులు జిల్లా చెకుముకి సైన్స్ సంబురాల పరీక్ష కు జిల్లా కేంద్రం లో 28 నవంబర్ న హాజరు కావాల్సి ఉంటుందని నిర్వహకులు మైనం కృష్ణయ్య తెలిపారు.ప్రథమ స్థానం పొందిన పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య సౌజన్యం తో మెమెంటో లను మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బ్రహ్మం,రామకృష్ణ, కల్పన, హేమ, ఎమ్మార్సీ సిబ్బంది లక్ష్మి, పార్వతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబ్ ఎంట్రీ సరిగా చేయాలి...





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన వరి పంటను రైస్ మిల్లర్లకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ సరిగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం రోజున సదాశివ నగర్ మండలం కుప్రియాల్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వరి పంటను శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ఎన్ని రోజుల క్రితం వరి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారని రైతులను అడిగారు. వారం క్రితం తీసుకవచ్చుమని రైతులు తెలిపారు. ఇప్పటివరకు 1877.20 క్వింటాళ్ల వరి పంటను 54 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు, కొనుగోలు చేసిన దానిలో 45 మంది రైతు ల వరి పంట1652 క్వింటాల్లు రైస్ మిల్లులకు పంపడం జరిగి, ట్యాబ్ ఎంట్రీ చేసినట్లు సెంటర్ ఇన్చార్జి తెలిపారు. మిగతావి లోడింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా 516 మందికి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం





## - అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.

(తెలంగాణ పత్రిక) నవంబర్ 21 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోగురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లు చేసిన డేటా ఎంట్రీని ఎన్యుమరేటర్ తప్పనిసరిగా పరిశీలించి ఓకే చేయాలన్నారు. జిల్లాలో సమగ్ర సర్వే నిన్నటి వరకు 86% శాతం పూర్తయిందని తెలిపారు. 516 డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇందుకోసం నియమించినట్లు తెలిపారు, 20 మంది ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు 04 ఎంపీ ఎస్వోలు-19 ఈ డేటా ఎంట్రీ లో పాల్గొంటారని తెలిపారు. అంతకుముందు సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఈడియం సందీప్ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరుగుతుందని లాగిన్ అయిన తర్వాత పాస్వర్డ్ చేంజ్ చేసుకోవాలని లైవ్ సర్వర్ ప్రొటెక్షన్ అనే వెబ్సైట్ను ఉపయోగించాలన్నారు సందీప్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ముఖ్య ప్రణాళికాధికారి బద్రీనాథ్, సంబంధిత ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సముద్ర లింగాపూర్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు గ్రామంలోని అల నారాయణ కు 60,000,తాటికొండ శ్రీలత తిరుపతి కి 20,000,బానోత్ లత గంగారాం నాయక్ కు 60,000రూ:లను గ్రామ శాఖ అధ్యక్షులు కూరెల్లి రామచంద్రం చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కె కె మహేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం కొరకు,మరియు వైద్యం కొరకు దవాఖానకు అయిన ఖర్చుల నిమిత్తం సహాయంగా %హాజ% లు,%జవీ=ఖీ% చెక్కులు ఇస్తూ, ప్రజా పాలనలో భాగంగా అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలకు బరోసగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజం భూమరాజు ఎర్ర కిషన్ గౌడ్,సంతోష్ ,షానూర్, రామా గౌడ్, రాజయ్య, సత్తయ్య, తిరుపతిచారి, నాగభూషణం, నాంపల్లి, పూజారి రాజయ్య, స్వామిలు పాల్గొనడం జరిగింది.







# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు

పాలకుర్తి,నవంబర్ 21(తెలంగాణ పత్రిక):జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తి అందు గురువారం రోజు నిర్వహించడం జరిగింది. మండలంలోనిప్రభుత్వ ,రెసిడెన్షియల్, ప్రైవేటు మొత్తం 20 ఉన్నత పాఠశాలలు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్టును మండల తహసిల్దార్ పి శ్రీనివాస్ , మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య ప్రారంభించారు.ఈ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన, పాఠశాలలు జెడ్ పి హెచ్ ఎస్ గూడూరు, ప్రగతి విద్యా నిలయం పాలకుర్తి,ట్రైబల్ వెల్ఫేర్ గూడూరు ప్రథమ స్థానం పొందాయి.ఈ పరీక్షా అనంతరం బహుమతి ప్రధానోత్సవం స్థానిక ప్రధానోపాధ్యాయురాలు పి శోభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ తృతీయ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి రమేష్, శైలజ జన విజ్ఞాన వేదిక కన్వీనర్



నీలకంఠం అబ్జర్వర్ శ్రీహరి ఉపాధ్యా యులుబాబయ్య ,శ్రీనివాస్ తమ్మి మధు, మరియా జెత్రుత, యాకయ్య, నరసింహామూర్తి, రవి, అన్నపూర్ణ ,సో%శీ%మల్లు, తిరుమల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం



## - ఎస్.రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి.

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 21: వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో,ఈ రోజు మధ్యాన్నం 12.00 గంటలకు వేములవాడ అర్బన్ తాసిల్దార్, కార్యాలయంలో ,వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.రాజేశ్వర్, సమావేశాన్ని నిర్వహించినారు.ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం మళ్లీ ఈనెల 23 నుండి డిసెంబర్ నెల 9 వ తేది వరకు ఉండునని ఆర్డీఓ, తెలిపారు. హార్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ,ఓట హక్కు నమోదు చేయించుకోవాలని ఆర్డీఓ కోరారు ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు చేసుకున్న వారి జాబితా ఈ నెల 23 న ప్రకటించబడునన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు.ఫామ్ 6,7,8 ల ద్వార ఓటరుగా నమోదు,చేర్పులు,మార్పులు చేసుకోవచ్చునన్నారు. ఇట్టి సమావేషమునకు రాజకీయపార్టీల ప్రతినిధులు వి.నిత్యానందరావు కాంగ్రెస్,పలాస నరేందర్ బి.అర్.ఎస్.పిన్నింటి హన్మాండ్లు,బి.జే.పి,సి హెచ్ .రామస్వామి గౌడ్, టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల తహశీల్దార్ ఎస్.మహేష్ కుమార్, మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్, లు పాల్గొన్నారు.

## నూతన కూల్ డ్రింక్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల ఎస్ఐ



తెలంగాణ పత్రిక నవంబర్ 21 వనపర్తి జిల్లా గురువారం నాడు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జె.రాముడు తమ స్వయం ఉపాధిగా నూతన కూల్ డ్రింక్ షాప్'ను ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి నూతన కూల్ డ్రింక్ షాప్ ను ప్రారంభించారు, ఎస్ఐ మాట్లాడుతూ బిజినెస్ పరంగా స్వయంకృషితో యువత ముందుకు వెళ్లాలని మీ కృషి మీ పట్టుదలే రేపటి భవిష్యత్తుకు పునాదుల అవుతాయని యువత ఎటువంటి చెడు అలవాట్లకు లోనవ్వకుండా బిజినెస్'ల పై దృష్టి పెట్టి అభివృద్ధి చెందుకుంటూ ఇంకా గొప్ప స్థాయిలకు వెళ్లాలని అన్నారు, కార్యక్రమంలో ఎస్సీ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బి.రమేష్, ఎస్సీ ఫెడరేషన్ మండల కన్వీనర్ జె.పర్వతాలు ఎస్సీ ఫెడరేషన్ మండల సెక్టార్ కన్వీనర్ జె ఆశన్న, లెక్చరర్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ బాస్ మౌనం వీడేనా..!?

**- కేసీఆర్ దర్శనం కోసం ఎదురుచూస్తున్న ప్రజానీకం**

**- అపరచాణిక్యుడి వ్యూహం ఎలా ఉండబోతుంది**

**- ప్రజాక్షేత్రంలోకి వస్తారా.. లేక వారసుణ్ణి ప్రకటిస్తారా..**

**- ఓటమి గాయాలకు అయింట్మెంటు రాస్తారా..**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూడడంతో జనక్షేత్రంలోకి రావడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు ప్రగతిభవన్ నుండి తన వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లికి పయనమయ్యారు. ఆ తర్వాత నుండి అటు పార్టీ ఆఫీస్ కు గాని, ఇటు ప్రజా సమూహంలోకి గాణి ఆయన రావడం లేదు. అప్పటి నుండి రెండు, మూడు సార్లు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మమా అనిపించినట్లు మాట్లాడారు. తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అన్ని జిల్లాల పర్యటనలు చేసి గులాబీ దండులో కొంత ఉత్సాహం నింపే ప్రయత్నం చేసినా ఆ ఫలితాలు కూడా గులాబీ శ్రేణులకు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఒక దశలో దేశ రాజకీయాలను ఒక ఊపు ఊపిన తమ నాయకుడు ఎప్పుడు ప్రజల్లోకి వస్తాడో అని కార్యకర్తలు వేయికన్నులతో ఎదురు చూడడం గమనార్హం.

### మాజీ సీఎం కేసీఆర్ దర్శనం ఎప్పుడో..!?

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి, పదేళ్ళ రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా పనిచేసిన కేసీఆర్ గత ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందడంతో ఇటు నాయకులను, అటు కార్యకర్తలను తన ఫాంహౌస్ లో కలుస్తున్నప్పటికి ప్రజా క్షేత్రంలోకి మాత్రం రావడం లేదు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇచ్చారు. కేసీఆర్ రాష్ట్ర ప్రతిపక్ష నేతగా ఉన్నారు. అయితే ప్రతిపక్ష నేత హెూదాలో కేసీఆర్ కేవలం ఒక్కసారి మాత్రమే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఇటు అసెంబ్లీ సమావేశాలకు, అటు ప్రజక్షేత్రంలో పూర్తిగా కనిపించక పోవడంతో గులాబీ బాస్ ఎప్పుడు దర్శనం ఇస్తారో అని గులాబీ దండు చర్చించుకుంటుంది. ఈ ప్రశ్నకు సమాధానం కేసీఆర్ మాత్రమే చెప్పగలరని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



### అపరచాణిక్యుడి వ్యూహం ఎలా ఉండబోతుంది

దేశ రాజకీయాల్లో ఒక సంచలనం సృష్టించిన నాయకుడు కేసీఆర్. ఆయనను అపరచాణిక్యుడు అని రాజకీయ విశ్లేషకులు పిలుచుకుంటారు. అన్నట్టుగానే కేసీఆర్ రాజకీయ వ్యూహాలు కూడా అంత తొందరగా ఎవరికి అర్థం కావు. ఆయన రాజకీయ చతురతతో, తన ప్రత్యేక వ్యూహలతో ఎన్నో రాజకీయ ఒడిదుకులు ఎదుర్కొన్నారు. గడ్డు పరిస్థితులనుండి ఎన్నో సార్లు గట్టెక్కారు. తన పదునైన మాటలతో రాజకీయ ప్రత్యర్థులను ఇరుకున పెట్టే కేసీఆర్ ఇప్పుడున్న రాజకీయ పరిస్థితిలో మౌనంగా ఉంటున్నారు. ఆయన తన వ్యవసాయక్షేత్రంలోనే కాలం గడుపుతున్నారు. ఆయన మౌనంగా ఉన్నారు అని కొందరు అంటుంటే, లేదు భవిష్యత్ రాజకీయ వ్యూహరచన చేస్తున్నారని మరి కొందరు ఆయన సన్నిహితులు మాట్లాడుకుంటున్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం రావాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

### ప్రజాక్షేత్రంలోకి వస్తారా లేక వారసుణ్ణి ప్రకటిస్తారా..

గడిచిన పది నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికార పార్టీ కొన్ని సంచనలన నిర్ణయాలు తీసుకుంటున్న సందర్భంలో రాష్ట్ర ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కొన్ని సార్లు తప్ప పెద్దగా స్పందించడం లేదు. అన్ని విషయాలలో కేటీఆర్, హరీష్ రావులు తప్ప కేసీఆర్ ఎక్కడ పెద్దగా కనిపించడం లేదు. హైడ్రా పేరుతో ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయం రాష్టాన్ని ఒక ఊపు ఊపింది. ఆ సందర్భంలో ప్రజల నుండి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికి, ప్రజలు కూడా కేసీఆర్ అనే పేరును బలంగా పిలిచినప్పటికి ఆయన నుండి పెద్దగా స్పందన రాలేదు. ప్రతిపక్ష నేతగా స్పందించని కేసీఆర్ మరి పార్టీ బాధ్యతలు ఇటు తన తనయుడు కేటీఆర్ చేతిలో పెడతారా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతుంది. ప్రభుత్వానికి ఇంకొంత సమయం ఇస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానం దొరకాలంటే కేసీఆర్ మీడియా ముందుకు వచ్చే రోజు కోసం ప్రజలు టీవీల ముందు, కూర్చోని, పేపర్లలో వార్తల కోసం ఎదురు చూడాల్సిందే.

### ఓటమి గాయలకు కేసీఆర్ అయింట్ మెంటు రాస్తారా..

గత ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవి చూసిన పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఒకప్పటి ఉద్యమ సింహం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ పార్టీ క్యాడర్ కు ఎలాంటి భరోసాను ఇస్తారో అని అంతటా ఆసక్తి నెలకొంది. ఓటమి గాయలతో ఉన్న పార్టీ క్యాడర్కు అధినేత అయింట్మెంటు రాస్తారా అన్న గుసగుస వినిపిస్తున్నాయి. తన మాటలతో అందరినీ మంత్రముగ్దల్ని చేసే కేసీఆర్ తన మాటలతో మరి క్యాడర్లో ఉత్సహం నింపుతారా, అధికార పార్టీ చేసే విమర్శలను ఎలా తిప్పికొడతారో చూడాలంటే కేసీఆర్ తో నిర్ణయంతో పాటు ప్రజలకు కాలమే సమాధానం చెప్పాలి. చూడాలి మరి రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో కేసీఆర్ మొఖం కనిపిస్తుందో లేదో.. రాజకీయం ఇంకెంత వేడెక్కుతుందో చూడాల్సిందే..

# భూకబ్జాలు చేసిన చరిత్ర మీదేనని ఆరోపించిన హరీష్ రావు

ఆందోల్ నియోజకవర్గం,తెలంగాణ పత్రిక,నవంబర్:- 21 భూకబ్జాల కోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. గురువారం అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మాణం చేపట్టిన పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని రకాల బ్లాక్ మెయిల్ చేసినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడి నిలదీస్తుందని అన్నారు.రైతుల పట్టా పాస్ బుక్కులు తీసుకొని ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లి పట్టా భూమిని రైతుల దగ్గర 13ఎకరాల భూమిని కొనుగోలు చేశామే తప్ప.. ఎక్కడ కూడా ఓ గుంట గానీ, ఎకరా గానీ భూమిని కబ్జా చేయలేమన్నారు. భూకబ్జాలు చేసిన చరిత్ర మీదని ఆరోపించారు. రైతులకు, ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటం ఉంటుందన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన ప్రతిపక్ష హెూదాలోనే ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వెంట అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, పార్టీ నాయకులు డిబి.నాగభూషణం, చాపల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంక్షేమానికి కృషి చేస్తా

**- రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ యెల్లె బాలకృష్ణ**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 21:తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి గా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కు చెందిన యెల్లె బాలకృష్ణ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నియామక పత్రాన్ని అందచేశారు. బాలకృష్ణ ప్రస్తుతం గంభీరావుపేట మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమంలలో చురుకుగా పాల్గొని పద్మశాలి అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. గురువారం రోజున విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పద్మశాలి భాంధవులకు అందే విధంగా వారి సంక్షేమానికి తొడ్పడతానని బాలకృష్ణ అన్నారు. తన నియామకానికి కృషి చేసి, సహాయ, సహకారాలు అందచేసిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ కి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఆర్యవైశ్య మహా సభ జిల్లా మీడియా కమిటీ మెంబర్ గా తమ్మి శెట్టి రాజు

వేములవాడ , తెలంగాణ పత్రిక నవంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కాబడిన బుస్స దశరథమ్ నూతనంగా జిల్లా మీడియా కమిటీ నీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా శభాష్ పల్లి ఆర్ ఆర్ కాలని కి చెందిన మీడియా ప్రతినిధి తమ్మి శెట్టి రాజు నీ జిల్లా కమిటీ విభాగంలో మెంబర్ గా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ లు, పట్టణ కమిటీ మెంబర్ లు అధ్యక్ష ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది. జిల్లా మీడియా కమిటీ మెంబర్ గా నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుల కు తమ్మి శెట్టి రాజు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



## పిల్లలకు విద్య బుద్దులు నేర్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 గురువారం కుప్రీయాల్ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామ్, మామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారు, పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వంటి విషయాలు అడిగారు. పిల్లలకు బాలమృతం, పౌష్టికాహారం, అందించడంతో పాటు, ఆట పాటలు నేర్పిస్తున్నమని, పప్పెట్ బొమ్మతో, రికార్డర్ తో ఆటపాటలు నేర్పిస్తున్నామని అంగన్వాడీ టీచర్ తెలిపారు. అనంతరం పిల్లల హాజరు, స్టోర్ రూం లోని సరుకులు, వండిన పదార్థాలన్నీ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, సూపర్ వైజర్ పద్మ,



తదితరులు పాల్గొన్నారు.

# రద్దు అయిన టెండర్లను వెంటనే ప్రారంభించాలి

**- 1వ వార్డు అభివృద్ధి పనులు రద్దు చేయించిన వారు ఎవరో చెప్పగలరు**

**- 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.**



నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)మున్సిపల్ 14 ఫైనాన్స్ ఆర్థిక సంవత్సరం నిధుల నుండి 1వ వార్డులో 18-11-2024 సోమవారం రోజున 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది..నర్సంపేట మాజీ శాసనసభ్యులు %ఒ% నర్సంపేట పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసమై టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగినది..అందులో భాగంగా మున్సిపల్ సమావేశంలో అట్టి పనులు తీర్మానమై టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగింది..1వ వార్డు అభివృద్ధి కోసమై మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 1 కోటి 60 లక్షల రూపాయలు సిసి రోడ్లు %ఒ% డ్రైనేజి పనుల కోసమై కేటాయించడం జరిగింది. ఇట్టి వివరాలు...బోడ దాస్రు ఇంటి నుండి కాసుల విజయ ఇంటి వరకు సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు 25 లక్షలు రూపాయలు..ముల్క భాస్కర్ ఇంటి నుండి ముష్కే కరుణాకర్ ఇంటి వరకు సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు.భూషణబోయిన లక్ష్మయ్య ఇంటి నుండి కల్వచర్ల మాధవచారి ఇంటి వరకు సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు 15 లక్షల రూపాయలు..టెంకురాళ్ల సుధాకర్ ఇంటి నుండి శీరంశెట్టి రమేష్ ఇంటి వరకు సీసీ డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు..ఆడెపు లక్ష్మి ఇంటి నుండి బానోత్ సూక్య ఇంటి వరకు 2లక్షల 50 వేల రూపాయలతో సిసి రోడ్డు. ఎండి పాష ఇంటి నుండి యాదండ్ల ఈశ్వరయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు 20 లక్షల రూపాయలు ..బోడ దస్రు ఇంటి నుండి భయ్యాబోయిన సోమయ్య ఇంటి వరకూ 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు.యాదండ్ల ఈశ్వరయ్య ఇంటి నుండి గడ్డం సమ్మక్క ఇంటి వరకు సిసి రోడ్ మరియు డ్రైనేజీ పనులకు 7 లక్షల 50 వేల రూపాయలు .కల్వచర్ల లింగాచారి ఇంటి నుండి కుసుంభ వినోద ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు 10 లక్షల రూపాయలు..కుసుంభ వినోద ఇంటి నుండి కొండపర్తి దేవేందర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు 5 లక్షల రూపాయలు.కీసర భాస్కర్ రెడ్డి ఇంటి నుండి మెరుగు పైడి ఇంటి వరకు ఇరువైపులా డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు.సిరికొండ సుమన్ ఇంటి నుండి భాస్కర్ రెడ్డి ఇంటి వరకు సిసి డ్రైనేజ్ పనులకు 2 లక్షల 50 వేల రూపాయలు సిరికొండ సాంబయ్య ఇంటి నుండి మహిళా పొదుపు సంఘం వరకు సిసి డ్రైనేజ్ పనులకు 2లక్షల 50 వేల రూపాయలు.కొంగ పూలమ్మ ఇంటి నుండి దంచనాదుల సురేష్ ఇంటి వరకు సిసి రోడ్డు మరియు సిసి డ్రైనేజ్ పనులకు 7 లక్షల 50 వేల రూపాయలు..అంబటి కొమురయ్య ఇంటి నుండి ఎండి పాషా ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు 5 లక్షల రూపాయలు.గాలి మల్లయ్య ఇంటి నుండి చింతల రమేష్ ఇంటి వరకు సిసి రోడ్ ఐదు లక్షల రూపాయలు. గుంటి సంజీవ ఇంటి నుండి రేవతి ఇంటి వరకు సిసి డ్రైనేజ్ 2 లక్షల 50 వేల రూపాయలు. శ్రీరంగం రేవతి ఇంటి నుండి కొండపర్తి దేవేందర్ ఇంటి వరకు సిసి మరియు డ్రైనేజీ పనులకు 5 లక్షల రూపాయలు..కుక్కల శ్రీను ఇంటి నుండి చేగొండ పాండు ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు15 లక్షల రూపాయలు ..యాదండ్ల ఈశ్వరయ్య ఇంటి నుండి కుసుంభ వినోద ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు.. ఈ విధంగా 1 కోటి 60 లక్షల రూపాయలు మున్సిపల్ లో తీర్మానమై టెండర్ కూడా వెయ్యడం జరిగింది..అట్టి టెండర్ ఎస్సీ రిజర్వేషన్ అయినందున.. టెండర్ ఎవరు వేయకపోతే పనులు రద్దయితాయని తెలిసి..నర్సంపేటలోని మంద ప్రసాద్ ను టెండర్ వెయ్యమని..తనకు టెండర్ డబ్బులు నేనే ఇచ్చి స్వయంగా టెండర్ వేయించడం జరిగింది..ఆ పనులు ఏమయ్యాయని అని మున్సిపల్ ఏ ఈ ని సంప్రదించగా 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు పనులు రద్దు అయ్యాయని చెప్పడం జరిగినది.. ఎవరు రద్దు చేయించినారు అని అడగగా పూర్తి వివరాలు నాకు తెలియజేయలేదు..కావున దయచేసి అట్టి పనులు ఎవరైతే రద్దు చేయించినారో వారి వివరాలు తెలియజేయాలి.1వ వార్డు ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నారని పలుమార్లు పేపర్ ప్రకటనలు ఇవ్వడం జరిగినది..మున్సిపల్ లో కమిషనర్ కు %ఒ% చైర్పర్సన్ కు వివిధ రకాలుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది..దీని కారణంగా 1వ వార్డు వెనుకబడిన వార్డుగా గుర్తించి మా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 1వ వార్డు అభివృద్ధి కొరకై 1 కోటి 60 లక్షల రూపాయలు కేటాయించడం..కావున 1వ వార్డు అభివృద్ధి పనులు రద్దు చేయించిన వారు ఎవరో దయచేసి..ఇట్టి టెండర్ అయిన పనులను మున్సిపల్ కమిషనర్ మరియు ఏఈ తో వెంటనే ప్రారంభించాలని కోరుకుంటున్నాను..

## హరిజనవాడ కొత్త బస్టాండ్ కాలనీ లో, డ్రైనేజీలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**- గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21: కామారెడ్డి పట్టణంలోని గురువారం 04, 37వ, వార్డులో డ్రైనేజ్ మంచినీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వార్డ్ లో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి డ్రైనేజ్ క్లీన్ చేయించారు.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోని,మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్,వేణు,వార్డ్ కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, పిడుగు మమతా సాయిబాబా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ సూపర్వైజర్ కృష్ణవేణి



( తెలంగాణ పత్రిక) నవంబర్ 21 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాదులూరు గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణవేణి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ పట్టికను చూడడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ , కిషోర్ బాల బాలికలకు సరైన పోషక ఆహారం పాలు, గుడ్లు,బాలామృతం మురుకులు,పెట్టాలని గర్భిణీ స్త్రీలకు ఆకుకూరలు పోషక పదార్థాలు తినే విధంగా పలు సూచనలు చేసింది. అంగన్వాడి కేంద్రాలలో కిషోర్ బాల బాలికలను సమయానికి తీసుకువచ్చి సరైన సమయనికి ఇంటికి పంపించాలని, అంగన్వాడి పిల్లలు తమ సొంత పిల్లల్లాగా చూసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి,జయరణి, కంసమ్మ, పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



**- జెండా ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షుడు రావిశెట్టి చంద్రయ్య...**

**- రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత స్ఫూర్తిని చాటాలని పిలుపు...**

సైదాపూర్,నవంబర్21(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లే గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయి శెట్టి చంద్రయ్య ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసి సీట్లు పంపిణీ చేశారు.అనంతరం రాయిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ ముదిరాజులు కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చేందుకు,50సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు చేనేత,గీత కార్మికులకు ఇస్తున్నట్లు మత్స్యకారులకు కూడా పింఛను ఇచ్చే విధంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌సీఎందృష్టికితీసుకుపోవాలనిచంద్రయ్యకోరారు.ముదిరాజులను రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఆదుకునేందుకు మంత్రివర్యులు ప్రత్యేక చొరవ చూపించి తద్వారా ముదిరాజులకు న్యాయం చేకూర్చాలని కోరారు.మత్స్యకారులు ఐక్యత స్ఫూర్తిని చాటుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లె ముదిరాజ్ సంఘం నాయకులు రాయిశెట్టి రఘుపతి,గాజరవేణి మల్లయ్య,రాయిశెట్టి ఐలయ్య, పుట్ట చంద్రయ్య,భాషవేణి సంపత్,గాజరవేణి వెంకటస్వామి,ముదిరాజ్ సంఘ సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

## బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన: బీసీ మెడికల్ నాయకులు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21నిజామాబాద్ నగరంలోని మేరు సంఘం లో గురువారం బీసీ కుల గణనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ...బీసీ బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు కావడంతోనే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన సాధ్యం అయ్యిందన్నారు.బీసీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే. సుధాకర్,ఏ.నవీన్,జి.వినయ్ రాజ్,బి.సుభాష్ పూలవకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# వేములవాడ టీఆర్ఎస్ పార్టీలో మీడియా సమావేశం

**- చెల్మెడ లక్ష్మీనరసింహారావు**

వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంత ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి పర్యటన కొనసాగలేదని బారాస వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ లోని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడం కొడంగల్ విషయాన్ని మాట్లాడడం తప్ప వేములవాడ ప్రాంత అవసరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడలేదన్నారు. గత తొమ్మిదిన్నర కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతం అభివృద్ధి కాలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన శంకుస్థాపన చేసిన వాటిలో బీఆర్ఎస్ హయాంలోనివే అన్నారు. ప్రాంతంలో రాష్ట్రానికి గుండెకాయ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయలేదన్నారు. 2014లో బారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసిందన్నారు. ప్యాకేజీ 9 పడవపడి ఉందని ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడడం తగదన్నారు. చేతకాని అసమర్థత వలన ఏడాది కాలంలో ఎలాంటి పనులు చేయలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష నాయకుల ను తిట్టడానికి సమయం వెచ్చించారని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 32 కోట్లు వెచ్చించి స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు. 70 కోట్లతో కట్ట నిర్మించి నట్లు చెప్పారు. గురు చెరువులో ఎల్లప్పుడు నీరు ఉండాలని మధ్యమానేర్ నుంచి పైపు లైన్ ద్వారా నింపడంతో పాటు ఆలయ ధర్మంగుండంలో నిళ్లను నింపడంతో పాటు ఆలయగదుల నీళ్ల సౌకర్యం కోసం ఐదు కోట్లు వెచ్చించి నీటిని నింపేందుకు పనులు చేపట్టినట్లు చెప్పారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యం కోసం 39న్నర గంటల భూమిని సేకరించినట్లు చెప్పారు ఇది ఆలయ అభివృద్ధిలో భాగం కాదని ప్రశ్నించారు ఆలయ అభివృద్ధి కోసం 150 కోట్లు వెచ్చించినట్లు తొమ్మిదినర యేండ్ల



కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం 4500 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు.

# ప్రపంచ మత్స్యకారుల అవతరణ దినోత్సవం...

**- పాలకుర్తిలో ముదిరాజ్ జెండా ఎగురవేస్తున్న మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి ముదిరాజ్**

పాలకుర్తి,నవంబర్21(తెలంగాణ పత్రిక):ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భవ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి చిక్కుడు రాములు మహాసభ మండల అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ సైనికుడు కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్ హాజరైనారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సైనికుడు కల్నల్ బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజు లంతా ఐక్యంగా ఉద్యమించి స్థానిక సంస్థలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గంలో ప్రకటించిన ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఎలకు మారుస్తానని మేనిఫెస్టులో పొందపరచిన అంశాన్ని త్వరగా నిరూపించుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా ఉత్పత్తి కులాల్లో ముదిరాజు కులం ఒకటైన తలసరి జిడిపి మత్స్య సంపదపై వస్తున్న ఆదాయాన్ని 7000 కోట్లు గవర్నమెంట్ కు ఆదాయంగా అందిస్తున్నారు. మత్స్యకారులను వలలు బుట్టలే కాదు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్ పాలకుర్తి మూడు మండలాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు దాసరి మధు ముకాటి కుమార్ నీరటి కొమురయ్య రేగుల సోమయ్య ఎల్ల బోయిన సోమలు దాసరి యాకయ్య కాశ బోయిన సాయి దొంతర బోయిన ఉప్పలయ్య దొంతర పోయిన సైదులు చిక్కుడు పెద్ద రాములు సంద్ర వెంకన్న బాల బోయిన నరేష్ దుంపల సంపత్ నీరటి సోమయ్య మహంకాళి సత్తయ్య రేగుల కృష్ణ అంజయ్య శ్రీనివాస్ దేశ బోయిన అశోకు ఈర్ల రాజు పిట్టల కొండయ్య బోయి నరసయ్య దేశ బోయిన సోమయ్య మామిళ్ళ సోమయ్య షేర్ అంజయ్య కాగితపు



యాకయ్య మాచర్ల కుమార్ వట్టిపెల్లి వెంకన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల నాయకులు యువ నాయకులు కుల పెద్ద మనుషులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్కండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తథ్యం

**- జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తథ్యంబిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21( తెలంగాణ పుత్రిక )జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తథ్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ జోస్యం చెప్పారు. అందుకోసమే తన పదవి కాపాడుకునేందుకు, సోనియా గాంధీకి తనపట్ల నమ్మకం కలిగించుకునేలా ప్రసన్నం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నానా రకాలుగా ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సోనియా దేవత అంటూ ఆమె కాళ్లు కడిగి నీళ్లు నెత్తిమీద జల్లు కోవాలంటూ.. రాహులే దేశానికి సర్వస్వమంటూ భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిత్యం కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం, కప్పం కట్టడంపైనే రేవంత్ కాలం గడుపుతున్నారంటూ విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన తీరుపై ఎన్.వి.ఎస్.ఎస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒకరోజు గడిస్తే చాలనే ఆలోచనలో రేవంత్ రెడ్డి..... హమ్మయ్య..! ఈరోజు గడిచిందనే భావనలో ప్రజలు ఉన్నట్లుగా అభివర్ణించారు. రేవంత్ రెడ్డి.. తన పదవిని కాపాడుకోవడానికే ప్రాధాన్యతనిస్తూ పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం ఎక్కడ తమ భూములను గుంజుకుంటుందోనని, ఇల్లు కూలగొడుతుందేమోననే భయంలో ప్రజలు ఉన్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. కూలగొట్టడం, కొల్లగొట్టడం.. దోచుకోవడం, దాచుకోవడం.. భూములు అమ్మడం, బీర్లు అమ్మడమేనా అంటూ ఎన్.వి.ఎస్.ఎస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల కోసం పాలన చేయకుండా ఇతర రాష్ట్రాల్లో రాజకీయాల కోసం, ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశాలను మెరుగుపర్చుకోవడం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చుకున్నారంటూ ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన తీరు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. అసలు తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ ముఖ్యమంత్రా.. లేక రేవంత్ రెడ్డా...? అన్న అనుమానం ప్రజల్లో నెలకొందని ఎన్.వి.ఎస్.ఎస్ విమర్శించారు.ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, సోనియా గాంధీ పట్ల విధేయత చాటుకుని, నమ్మకం కలిగించుకునేలా ప్రసన్నం చేసుకోవాలని రేవంత్ రెడ్డి నానా రకాలుగా మాట్లాడుతున్నాడు.అయినా, కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ ను నమ్మడం లేదనే విషయంలో అనేక అంశాల ద్వారా స్పష్టమవుతున్నది ఏడాది కాలం నుంచి మంత్రివర్గ విస్తరణ చేసి, కీలక శాఖలను తనవారికి అప్పజెప్పాలని పదేపదే కేంద్రాన్ని ప్రాధేయపడుతున్నా రేవంత్ కు అనుమతి ఇవ్వడం లేదు.రాష్ట్రాన్ని పాలిస్తున్నది ఎవ్వరనేది తెలంగాణ ప్రజల్లో సంశయం నెలకొంది. వీసీల నియామకం కావాలన్నా.. కార్పొరేషన్ల నియామకం జరగాలన్నా.. పదాధికారుల నియామకం జరగాలన్నా, మంత్రివర్గ విస్తరణ చేయాలన్నా ఫైలు పట్టుకుని ఢిల్లీకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాంట్రాక్టు రాహుల్ గాంధీ చెప్పినట్లుగానే రేవంత్ ముందుకెళ్తున్నడు.కులగణన, రైతు రుణమాఫీతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాల విషయంలో అదే తంతు నడుస్తున్నది.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు.ఒక్క విద్యార్థికి కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ చేసిన దాఖలాల్లేవు. ప్రభుత్వ బకాయిల కారణంగా ఏ ప్రైవేటు ఆసుపత్రిలో కూడా ఆరోగ్య శ్రీ ని సక్రమంగా అమలు చేయడం లేదు. దీనిపై సర్కారు కనీసం సమీక్షించలేదు.ప్రభుత్వం రైతు రుణమాఫీ చెల్లించదని చెప్పి.. రైతులకు బ్యాంకు అధికారులు పాసుపుస్తకాలు తిరిగి ఇచ్చిన దాఖలాలు ఎక్కడైనా కనపడుతోందా..? కాంగ్రెస్ సర్కారు భయానక పాలనలో రాష్ట్రంలో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకు వెల్లదీస్తున్నరు. కాంగ్రెస్ సర్కారు ఏ రోజు తమ



భూములు గుంజుకుంటుందో.. ఇల్లు కూలగొడుతుందేమోననే భయంతో రోజులు గడుపుతున్న పరిస్థితి ఏర్పడింది.రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్టు పెట్టి గట్టెక్కే విధంగా ఓట్లు దండుకుని పబ్బం గడుపుకున్నాడు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పథకాలు అమలు కాలే.. రుణమాఫీ అమలు కాలే.. ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు కాలేదు. దేవుడికి ఆగ్రహం వస్తుందేమోనని, తన పీఠం కదులుతుందేమోననే భయంతో రేవంత్ ఒక్కో దేవాలయాన్ని సందర్శిస్తున్నడు. మొన్న వేములవాడ, యాదాద్రి ఆలయాలను సందర్శించి చేసిన తప్పులకు చెంపలు వేసుకుని, గుంజీలు తీశాడు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణను ఉద్ధరించామని చెప్తూ ప్రచారానికి వెళ్లారు. జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి కావొస్తున్న తరుణంలో కనీసం మంత్రివర్గ విస్తరణ జరుపుకోలేని ముఖ్యమంత్రి పాలన సాగించడం ఎందుకన్నట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నరు. ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి ఎవరి కోసం పాలన కొనసాగిస్తున్నట్లు అని ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

# రైతులను మోసం చేసిన ఘనత హరీష్ రావుదే

**- కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగా నిలిచింది**

**- ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్**

సిద్దిపేట/ చిన్నకోడూరు, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలో ప్రాజెక్టుల పేరుతో రైతులను నమ్మించి మోసం చేసి భూములను దోచుకున్న ఘనత మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుదేనని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నకోడూరులో వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అలంకార్ మధు తో కలిసి మాట్లాడారు. నేడు రైతు ఖాతాల్లో దాన్యం కొన్న 48 గంటల్లోనే డబ్బులు జమ చేస్తూ ఉంటే... రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులకు సమాన భాగం నష్టపరిహారం ఇస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. రైతు కమిటీ చైర్మన్గా పనిచేసిన హరీష్ రావు తమకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని అడిగిన రైతులపై కేసులు పెట్టించి పోలీసులతో బెదిరింపులకు గురి గురిచేసిన సంఘటనలు రైతులు మర్చిపోలేదన్నారు. రైతుకు రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని రైతుల ఖాతాల్లో జమ అయిన విషయం తెలిసి కూడా... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణాలు మాఫీ చేరదని మోసపూరితమైన మాటలు మాట్లాడడం తగదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో హరీష్ రావుకు ఊడిగం చేసే అధికారుల తీరు మార్చుకోకపోతే వారి అంతు చూస్తామని ఘాటుగా హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాలోని రైతు రుణమాఫీ కాని రైతులు వారి ఆధార్ , పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా వివరాలను సరి చేసుకోవాలని.. రుణమాఫీ కానీ రైతులందరికీ ప్రభుత్వం



అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి బాలరాజ్, యువజన కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కూన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీకి టీచర్లను మినహాయించాలి



## - టీపీటీఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్మన నర్సింహా రెడ్డి

దుబ్బాక ప్రతినిధి,నవంబర్21(తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే లో భాగంగా గత ఇరవై రోజులుగా ఉపాధ్యాయులు ఇల్లుల్లు తిరిగి దాదాపుగా ప్రాథమిక సమాచారం మొత్తం సేకరించడం పూర్తి కావస్తున్నది.ఈ దశలో ఉన్నతాధికారులు సర్వేకు సంబందించిన డేటా ను కంప్యూటరైస్ చేయాలనీ చెప్పడాన్ని టీపీటీఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్మన నర్సింహా రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఇప్పటికే సర్వే వల్ల దాదాపుగా ప్రాథమిక విద్య పూర్తిగా నష్టం జరిగిందని సిలబస్ పూర్తి కాలేదని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతుందన్నారు.ఇప్పటికైనా అధికారులు తగిన విధంగా ఆలోచన చేసి డేటా ఎంట్రీ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని ఆయన కోరారు.

# రాజన్న సాక్షిగా రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి

## - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 21:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ వేములవాడ రాజన్న పై ఒట్టు వేసి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశాడని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం వేములవాడ పర్యటనలో భాగంగా బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన నిప్పులు జరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ సభలుగా మార్చి, కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని తిట్లు, ఒట్లు తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. వారిని తలవకుండా ఏ సభ జరగడం లేదని, రామ జపం చేసినట్లు కేటీఆర్ జపం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనం బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనని, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని కొనిపోయాడారు. 22 గుంటలు ఉన్న రాజన్న ఆలయం స్థలాన్ని 30 ఎకరాలకు పైగా సమకూర్చి, ఆలయ సుందరీకరణ పనులు చేసింది కేసీఆరేనని, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ చేసింది కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ అంటేనే అరాచక పాలనని, రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిందని విమర్శలు చేస్తున్నారని, ఆ ప్రాజెక్టు వల్లే భూమికి బరువన్నంత పంట పండుతుందని, దేశానికి అన్నపూర్ణలా తెలంగాణ మారిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ ఉద్యోగ పత్రాలు ఇస్తూ, 50 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ప్రకటించుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేసి, ఎల్బీ స్టేడియంలో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలకు సున్నాలు వేసి ప్రారంభిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిరిశాలగా ఉన్న సిరిసిల్ల మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉరిశాలగా మార్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ పాలనలో ఎమర్జెన్సీ పాలన వచ్చిందని, అసమర్థ ప్రభుత్వం పాలనలో గురుకుల విద్యార్థులు పురుగుల అన్నం తిని ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. రాష్ట్రంలో రైతులు ఆగమై ధాన్యం దళారులకు అమ్ముకుంటున్నారని, బోనస్ మాట బోగస్ అయ్యిందని ఎద్దేవా చేశారు. మహబూబ్ నగర్ జిల్లాను కోనసీమగా మార్చింది కేసీఆరేనని, రైతులను వంచించి సీఎం కుటుంబ స్వలాభం కోసం రేవంత్ పరిశ్రమలు చేస్తున్నాడన్నారు. ముఖ్యమంత్రి గలీజ్ మాటలు బందు చేసి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.మూసీ ప్రక్షాళన స్వాగతిస్తున్నామని, హైడ్రా పేరుతో పేదల పొట్ట కొట్టదన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీలతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, నాయకులు గూడూరి ప్రవీణ్, గుండ్లపల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వికలాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





## - క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 21:మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ ఎల్ వై ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఐఏఎస్ జీవితం వికలాంగులకు ఆదర్శమని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ అన్నారు అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్ సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంబించారు.దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి,ఐసిపిఎస్ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్న ఐదు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

## - బీసీ ఎస్సీ ఎస్టీ ఈబిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి



గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 21ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల రవి మాట్లాడుతూ బిసి ఎస్సి సిబిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరీష్కరించాలి. అని చెప్తూ గంగాధర మండల డిప్యూటీ తాహసిల్దార్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు,తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల డిప్యూటీ తహసీల్దార్ వినయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. 1,ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యనుఅందించాలి. 2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలి.3) ప్రజలందరికీ గౌరవ ప్రదమైన ఉపాధిని కల్పించాలి.4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. 5) అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలి.ఈ ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పు ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం అమలు చేయని పక్షంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నారం బాబు గంగాధర మండల అధ్యక్షుడు నరేష్. రమేష్. రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

మునగాల-ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):- మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్ఓ కోటాచలం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిధిలా వ్యవస్థలో ఉన్న ఆర్ఎంపీ భవనాన్ని కూల్చి, నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించాలని పలు పత్రిక కథనాలలో రావడంతో స్పందించిన డిఎంహెచ్వో మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆర్అండ్ బి ఏఈ తో చరవాణిలో మాట్లాడి వెంటనే భవనాన్ని కూల్చి వేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించడానికి అనుమతి కోరుతూ కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# చదువుతో పాటు కరాటే శిక్షణ పై శ్రద్ధ వహించాలి

## - ఆత్మరకక్షణకు కరాటే శిక్షణ దోహదం
## - లచ్చపేట మోడల్ స్కూల్లో కరాటే శిక్షణ కార్యక్రమం ప్రారంభం
## - మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్



దుబ్బాక ప్రతినిధి,నవంబర్21(తెలంగాణ పత్రిక): విద్యార్థుల ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతాయని,చదువుతో కరాటే శిక్షణపై విద్యార్థులు శ్రద్ధ వహించాలని దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లచ్చపేట మోడల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ జోగు ప్రభుదాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ఇచ్చే శిక్షణ ఎంతో దోహద పడుతుందన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు కరాటే శిక్షణను నేర్చుకోవాలన్నారు.సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు,హత్యాయత్నాలను ఎదుర్కోవడంతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి శిక్షణ ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మాజీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి సాదత్ అలీ , సిఆర్పి నవీన్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) మండల నూతన కమిటీ ఎన్నిక



కుకునూరుపల్లి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ పథకాలలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని, వికలాంగులకు ఉపయోగపడే పరికరాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) మండల కమిటీ సమావేశం గురువారం జరిగింది. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా బాల్ నరసయ్య పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ రూ. ఆరువేలకు అమలు చేయాలని కోరారు. కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వికలాంగుల గురించి ఏనాడు పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం మార్పు చేస్తామని అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం బాటలోనే నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేపత్రంలో వికలాంగుల వివరాలు వైకల్య రకాలు లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగుల పట్ల వివక్ష చూపడమేనని అన్నారు. వికలాంగులకు ఎలాంటి నిబంధన లేకుండా నడవలేని వారందరికీ ట్రై సైకిల్స్, చార్జింగ్ వాహనాలు, చెవిటి వారికి వినికిడి పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న కలెక్టరేట్ ఎదుట జరిగే దర్నాకు అందరు పాల్గొనాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుకునూరుపల్లి మండల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా అమ్ముల బాలనర్సయ్య, అధ్యక్షులుగా తన్నీరు సాయిలు, ఉపాధ్యక్షులుగా మేకల కనకయ్య, గణేశ్, యండి బీబిపాషా, కార్యదర్శిగా కోరే శ్రీనివాసు, సహాయకార్యదర్శులుగా కానుగంటి రాజు, బొల్లిపల్లి బాలలక్ష్మి, రాములు, కోశాధికారిగా ఎడ్ల వెంకటేశ్, కమిటీ సభ్యులు నవీన్, దీలిఫ్, సత్తయ్య, సాయవ్వ, కృష్ణవేణి, సత్యనారాయణ, నరేష్ ఎన్నకాయ్యారు.

# గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక)హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించడం జరిగింది. చెరువులో నుంచి తీసిన గుర్రపు డెక్కను చెరువు కట్టపై వేయడంతో దోమల సమస్య యధావిధిగా ఉండడంతో జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గుర్రపు డెక్కను ఇక్కడి నుంచి తరలించాలని కోరడంతో రామ్కీ వారు గురువారం గుర్రపు డెక్కను చెరువు కట్టపై నుంచి డంపు యార్డుకు తరలించే పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడమైనది. మరో రెండు మూడు రోజుల్లో నాచారం డివిజన్లో దోమల సమస్య పూర్తిగా తొలగి పోనట్లు కార్పొరేటర్ తెలియజేసారు. తొలగింపు పనులను కార్పొరేటర్ ఈరోజు పర్యవేక్షించడం జరిగింది. అలాగే చెరువు కట్టపై పేరుకుపోయిన చెత్తను కూడా తొలగించాలని రామ్కీ ఇన్చార్జ్ నవీన్ రెడ్డికి కార్పొరేటర్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేకర్ మేకల ముత్యం రెడ్డి విఠల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ భూపాల్ రెడ్డి మక్బూల్ ఆంజనేయులు హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు యాదగిరి రెడ్డి నర్సింగ్ రావు కిరణ్ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులు రుద్రాక్ష,నరసింహ చారి -**

**కార్యదర్శి తాటికొండ,కృష్ణ చారి**

తెలంగాణ పత్రిక ఖమ్మం :తల్లాడ (నవంబర్ 21)మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం వ్యవస్థాపకులు బాజోజు శేషభూషణరావు ఆధ్వర్యంలో బుధవారం నూతన కార్యవర్గం ఎన్నికోవడం జరిగింది అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రుద్రాక్ష నరసింహ చారి, తాటికొండ కృష్ణ, వీరికి గత సంఘం బాధ్యతలను అప్పగించారు, అలాగే మహిళ అధ్యక్ష కార్యదర్శులుగా తాటికొండ పద్మావతి, సునీత ఎన్నుకోవడం జరిగింది జాయింట్ గౌరవ సలహాదారులు ఇందొజు బ్రహ్మయ్య, బండారు వీర బ్రహ్మచారి, అనంతరం వారికి ఘన సన్మానించడం జరిగింది నూతన కార్యవర్గం చేత ప్రతిజ్ఞ చేశారు. ఈ



కార్యక్రమం లో తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం సోదరులు,సోదరీమణులు పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట మండలం పంచాయతీ రాజ శాఖ నూతన ఏఈగా బాధ్యతలు స్వీకరించిన మమ్మద్ జిషాన్

తెలంగాణ పత్రిక నవంబర్ 21 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో చిన్న సింగర్ పురం మండలం పంచాయతీ రాజ్ మహమ్మద్ జిషాన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించి సూరారం గ్రామానికి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ ఏఈ గారిని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల శంభుని రాజ్ కుమార్ షేక్ అక్బర్ కనకట్ల వెంకటేశం మొయినావుద్దీన్ సిద్ధిరాం రెడ్డి గోవర్ధన్ రెడ్డి సైదన మహేందర్ రానా బోయిన విట్టల్ సూరారం గ్రామపంచాయతీ పంచాయతి సెక్రటరీ నాంపల్లి తదితరులు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

## కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక ) సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రజిత పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలపతి రావు,60,వేలు రామచందర్,32,500, అమృత,60,వేలు భాగ్యలక్ష్మి,60,వేలు ఈష్తికార్ హుస్సేన్,60,వేలు మీరాదేవి గుప్త,31500 చొప్పున మంజూరైన చెక్కులను రజిత పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి ,ఆగం రెడ్డి ,మంచాల రఘు ,



అసలాం ,మాశెట్టి రాఘవేందర్ , పూజారి హనుమంత్ ,ఆనంద్ ప్రభు మంద సుమన్ రెడ్డి ,బజారు నవీన్ గౌడ్ ,రంగుల శేఖర్ పాల్గొన్నారు

# లిటిల్ స్కాలర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**- ఎంఈఓ ఖాళీ కుర్చీకి వినతి పత్రం .**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21:కామారెడ్డి మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో ఖాళీ కుర్చీ కి భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ కామారెడ్డి మండల కేంద్రంలో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని గత కొన్ని రోజుల నుండి మండల విద్యాశాఖ అధికారికి విన్నవించిన పట్టించుకోలేకపోవడం జరుగుతుందన్నారు. ఈరోజు స్థానిక కార్యాలయానికి వెళ్లి అక్కడ మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడం వలన ఖాళీ కుర్చీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. లిటిల్ స్కాలర్ పాఠశాల యజమాన్యం నిబంధనకు విరుద్ధంగా విద్యాసంస్థను నడిపిస్తున్నారు. గవర్నింగ్ బాడీ లేకుండానే ఇష్టానుసారంగా ఫీజులను విద్యార్థుల నుండి అధికంగా వసూలు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు ఆడుకోవడానికి ఆటస్థలం లేకపోవడం వలన విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐఐటి తరగతుల పేరుతో విద్యార్థుల నుండి అధిక



ఫీజులు వసూలు చేస్తున్నారు. మూత్రశయాలు, మరుగుదొడ్లు విద్యార్థులకు అనుగుణంగా లేవన్నారు. పరిమితికి మించి ఆ భవనంలో విద్యార్థులకు అడ్మిషన్లను తీసుకుంటున్నారన్నారు. ఇదే విషయం గతంలో విద్యాశాఖ విద్యాశాఖ అధికారులకు విన్నవించిన చర్యలు తీసుకోలేరన్నారు. విద్యను వ్యాపారం చేస్తున్న ఇలాంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పేరుమల బుల్లెట్,భారతీయ యావ మోర్చ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నాయకులు ఆర్బాస్ ఖాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వికలాంగురాలికి రావుల చేయూత

తెలంగాణ పత్రిక నవంబర్ 21 వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన మహేశ్వరికి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి ఆర్థిక సహాయంతో గురువారం కుట్టు మిషన్‌ను అందజేశారు వివరాల్లోకి వెళితే యాపర్ల గ్రామానికి చెందిన మహేశ్వరికి గ్రహణమొర్రి చెవులు సరిగ్గా వినపడవు, అదేక్రమంలో మాటలు సరిగ్గా రావు, విషయం తెరాస యువనాయకుడు వడ్డె రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. తను మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో ఆదుకునేవారే నిజమైన నాయకులు అంటూ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్ కిషోర్ కుమార్ రెడ్డి కుట్టుమిషన్ ను మహేశ్వరికి అందించారు. ఈ



కార్యక్రమంలో మద్దిలేటి, మునిస్వామి, రామకృష్ణ, గోఖారి, రవిగౌడ్, అంజి, బాలకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ పోటీ లో విద్యార్థులకు బహుమతులు అందజేత

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 21) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ని పాఠశాల లో సమావేశం సందర్బంగా సి రామరాజు మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లో ఉండేది మాత్రమే సైన్స్ కాదని, మన చుట్టూ ఉన్నదంతా సైన్సే అని, సైన్సును ఆచరించకుండా సజీవులే కాదు జీవ ప్రపంచం కూడా క్షణం సేపు మనుగడ సాగించలేవని జన విజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లా వ్యవస్థాపకులు సి. రామ రాజు జనవిజ్ఞాన వేదిక బోయినిపల్లి మండల స్థాయిలో ఈరోజు వెంకట్రావుపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన





విజేతల సభలో ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తిని అభిమానాన్ని పెంచుకోవాలని ఉద్బోధించారు. కన్వీనర్ గుండు నరసయ్య, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు విజేతలకు రామరాజు డిక్షనరీలు బహుకరించారు. విజేతలకు మండలం విద్యాధికారి శ్రవణ్ కుమార్, ప్రశాంత పత్రాలు ఇచ్చారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిజిపి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21 నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషల్ ప్రొటెక్టిన్ ఫోర్స్ డీజీపీ అనిల్ కుమార్ గురువారం సందర్శించారు. గురువారం ఎడపల్లి మండలంలోని జానకంపేటలోనీ సి టి సి కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్పీ టీపీసీలకు పాసింగ్ అవుట్ ప్రోగ్రాం కు వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోని, వార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని పోలీస్ భద్రతా సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ తనిఖీలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ఎన్నిక..

హుజురాబాద్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కుడుతాడి బాబురావు ల ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు



తెలిపారు. అదేవిధంగా రానున్న రోజులలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి బాపురావు, ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, వెంకట్రాజ్యం సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, సౌడమల్ల యోహన్, ఏబుషి సంపత్ ఖాజా ఖాన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి బాబా వేడుకలు

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 20:ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో 23న భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి జయంతి వేడుకలు పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా సత్యసాయి మందిరంలో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు బొప్పాపూర్ లో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ సిబ్బంది 14 మందికి సత్యసాయి సేవా సమితి తరఫున బట్టలు పంపిణీ చేశారు కార్యక్రమంలో కొండా రమేష్ గౌడ్ దంపతులు, సత్య సాయి బాబా భక్తులు పాల్గొన్నారు



# కుల గణనతో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21 కులగణన జరిగితేనే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కలుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం నగరంలోని మేరు భవన్ లో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల తర్వాత బీసీ కులగణన జరుగుతోందని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బీసీలు ఎంతో రిజర్వేషన్లు అంతే రావాలని, ఇది సాధ్యం కావాలంటే కుల గణన జరగాల్సిందేనన్నారు. బీసీ బిడ్డ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడు కావడంతోనే రాష్ట్రంలో సర్వే సాధ్యమైందన్నారు. 8 శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సాధించారని పేర్కొన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని, కానీ బీసీలకు రాజ్యాంగ బద్ధ అధికారాలు లేకపోవడంతో అన్యాయం జరుగుతుందని తెలిపారు. బ్రిటిష్ కాలంలో జరిగిన కులగణనలో 54శాతం బీసీలు ఉన్నట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం 130 కులాలతో సుమారు 60 శాతం ఉంటామన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్, ఉద్యోగ సంఘం ప్రతినిధి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, బుస్సా ఆంజనేయులు, ప్రసాద్, రవీందర్, దేవేందర్, గంగా కిషన్, శంకర్, శ్రీలత, నారాయణరెడ్డి, హన్మాండ్లు, లక్ష్మణా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల రుణాలను గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయిన 39 రుణాలను వేగంగా గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించి ట్రైకార్ రుణాలను, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను కూడా వేగంగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయము చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కేంద్ర బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలందరికీ చేరువ చేయాలన్నారు. ఇవి చాలా ముఖ్యమైన పథకాలని, బ్యాంకర్లు అందరూ సీరియస్ గా దృష్టి సారించాలని సూచించారు. ఆయా బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన ప్రతిఒక్కరికి బీమా పథకాలని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకులలో ఈ బీమా అమలు చాలా తక్కువగా ఉందని, సంఖ్య పెంచాలన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాలి. సమాజంలోని అన్ని వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. కాబట్టి అందరూ బ్యాంకర్లు సమాజంలో విభిన్న వర్గాల్లో ఆర్థిక అక్షరాస్యత కల్పించే దిశగా క్యాంపులను ఏర్పాటు చేయాలి అని సూచించారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, కాలేజీలలో ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ నగేష్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి పాప గుండె ఆపరేషన్ విజయవంతం

- ధాతల సహాయం తో ఆపరేషన్ దగ్గర ఉండి మరి ఆపరేషన్ చేయించిన మల్లెల రణధీర్

- పేదింటి కుటుంబం లో ఆనందభాష్పాలు

-తెలంగాణ పత్రిక కథనానికి ప్రతిస్పందన నేడు.. జరిగిన, ఈ చిన్నారి పాప గుండె ఆపరేషన్ విజయవంతంలో కీలకపాత్ర

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 21. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన, బాల్య స్వప్న కూతురు చిన్నారి శైని అనే 11 నెలల పాప అనారోగ్యం బాధపడుతుంటే ఆసుపత్రి కి తీసుకువెళ్లారు. పిడుగు లాంటి వార్త స్వప్న కు తెలిసింది. చిన్నారి శైని కి గుండె లో మూడు రంధ్రాలు ఉన్నాయని, ఆపరేషన్ చేయకపోతే పాప బతకడం కష్టమని డాక్టర్ లు చెప్పారు. రెక్కడితే డొక్కాడని స్వప్న కుటుంబం ఎంచేయాలో తెలియని పరిస్థితి, ఇంతలోనే కుటుంబానికి పెద్ద దిక్కు గా ఉన్న స్వప్న అన్న, వాహన ప్రమాదం లో మరణించారు. ఎం చేయాలో, ఎటు వెళ్లాలో తెలియదు. అయోమయంలో ఏడుస్తున్న వారి కుటుంబానికి నేనన్నాను. అంటూ ముందుకు వచ్చారు. కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. ఆసుపత్రి యాజమాన్యం తో మాట్లాడితే ఆపరేషన్ కు ఖర్చు బాగా అవుతుందని చెప్పారు. వెంటనే మల్లెల రణధీర్, వివిధ సోషల్ మీడియాలో పాప పరిస్థితి, వారి కుటుంబం దీనస్థితి గురించి పోస్ట్ చేయడం. వారి మిత్రులకు అధికారులకు తెలియజేయడంతో చాలా మంది ధాతలు వారికీ తోచిన సహాయం చేసారు. పాప పరిస్థితి ని ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ద్రుష్టి కి తీసుకువెళ్లగా, వెంటనే తన తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు కుంజ సూర్య స్పందించి, మల్లెల రణధీర్ తో కలిసి, అపోలో ఆసుపత్రి వెళ్లి యాజమాన్యంతో మాట్లాడారు. పాప కు సోమవారం రోజు అపోలో ఆసుపత్రిలో డాక్టర్ లు ఆపరేషన్ విజయవంతం చేసారు. పాప ఆరోగ్యం



నిలకడగా ఉందని పాప ను చుసిన ఆనందం లో స్వప్న గారు మాట్లాడుతూ... మా పాప కు ఆపరేషన్ కు సహాయం చేసిన, ప్రతి ఒక్కరికి పేరు పేరున పాదాభివందనం చేస్తున్నానీ, సర్పంచ్ మల్లెల రణధీర్ లేకపోతే మా పాప మాకు దక్కెది కాదని, మా జీవితాంతం మల్లెల రణధీర్ రుణపడి ఉంటామని, వివిధ సామజిక మధ్యమాల ద్వారా మాపరిస్థితి నీ ప్రజలకు చేరావేసిన గ్రూప్ అడ్మిన్ లకు దండాలు పెడుతున్నామని బాల్య స్వప్న తెలిపారు.

## ఎంసిపిఐ లో చేరికలు...



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 21( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండలం పెనుగొండ శివారు మర్రితండా లో గురువారం ఎంసిపిఐ మండల కన్వీనర్ మర్రిపల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ ఆధ్వర్యంలో ఎంసిపిఐ పార్టీలో 50 మంది చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంసిపిఐ పార్టీ కండువాను ఎంసిపిఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయిన దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ కృషితో ఈ ప్రాంతంలో అనేకమంది గిరిజనులకు పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయని తెలిపారు. ఓంకార్ పై ఉన్న అభిమానంతో తమ పార్టీలో గిరిజనులకు చేరుతున్నట్లు తెలిపారు. పోడు రైతులు, పేదల పక్షాన నిలబడి ఎంసిపిఐ పోరాటం చేస్తుందని చెప్పారు. మర్రితండాకు చెందిన వాంకుడోత్ మొగిలి, వాంకుడోత్ రాంజీ, వాంకుడోత్ వెంకన్న, బానోత్ శ్రీను, జాటోత్ వీరు, బోడ శంకర్, ఆంగోత్ బావుసింగ్, వాంకుడోత్ శ్రీను, భూక్య మంగ్యా, వాంగుడోత్ శ్రీను, భూక్య రెడ్యా తదితరులు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రచారమే జె వి వి లక్ష్యం

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ములుగు బాలరాజు

**నంగునూరు, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)**:సామాన్య ప్రజానీకంతో పాటు ప్రతి ఒక్కరికి శాస్త్ర ప్రచారం చేయడం ద్వారా రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకొనేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని ఆ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు ములుగు బాలరాజు చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంత ప్రచార ఉద్యమ గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ఫలితాలు ప్రతి ఒక్కరికి అందాలంటే అందరూ అక్షరాస్యులు కావాలని చెప్పారు. ఇందులో భాగంగానే జన విజ్ఞాన వేదిక అందరికీ విద్య అందరికీ బాధ్యత అనే నినాదంతో అక్షరాస్యత కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నిర్వహించిందని అన్నారు. ప్రజల కోసం.. ప్రగతి కోసం.. శాంతి కోసం.. దేశం కోసం..స్వావలంబన కోసం.. పర్యావరణ పరిరక్షణ



కోసం విజ్ఞాన శాస్త్రం అనే నినాదంతో జనవిజ్ఞాన వేదిక పని చేస్తున్నదని చెప్పారు. ప్రతి జాతి యథాతతంగా కాకుండా తన పూర్వీకుల నుండి ఆవిర్భవించిందని చార్లెస్ డార్లింగ్ తన జీవపరిణామ సిద్ధాంతంలో పేర్కొన్నాడని చెప్పారు. మారుతున్న ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పరిణామం చెందడం సహజమని చెప్పారు. జాతుల ఆవిర్భావం గురించి వివరించిన జీవ పరిణామ సిద్ధాంతాన్ని విజ్ఞాన శాస్త్ర పాఠ్య ప్రణాళిక నుంచి తొలగించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు రవీందర్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె. బిక్షపతి, కె. ఉమామహేశ్వరి, సీ హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచిన ప్రతిభాపరీక్ష

**నంగునూరు, నవంబర్ 21(తెలంగాణ పత్రిక)**:జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో గురువారం నిర్వహించిన చెక్ ముకి విజ్ఞాన ప్రతిభా పరీక్ష విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన కల్పించింది. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ములుగు బాలరాజు ఆధ్వర్యంలో నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అధ్యక్షతన ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు మొదటి బహుమతులను అందుకుని జిల్లా స్థాయి చెక్ ముకి విజ్ఞాన ప్రతిభా పరీక్షకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందించారు. ప్రతిభా పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో దుబ్బుడు రవీందర్



రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, గిరి తిరుపతి, కె. బిక్షపతి, కె. ఉమామహేశ్వరి, సీ హెచ్. సతీశ్, ఎస్.రమణారెడ్డి, ఎం.రాములు, గణపతి, తడకంటి రాజు, పరువెళ్లి రాజు, మునురాతి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21**విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, భూపేందర్ డిమాండ్ చేశారు. గురువారం డీఈవో అశోక్ తో పాటు కలెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగులను రెగ్యులర్ చేసే వరకు మినిమం టైం స్కేల్ ను అమలు చేయాలని కోరారు. అలాగే జీవిత బీమా రూ.20 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఉద్యోగ విరమణ చేసిన వారికి బెన్ఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లపై గతంలో అనేకసార్లు నిరసనలు తెలిపామని, సీఎం రేవంత్ రెడ్డి కి



కూడా వినతి పత్రం సమర్పించామన్నారు. అయినా ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు అష్రఫ్ అలీ, కార్యనిర్వాహక అధ్యక్షుడు విజయ్, గంగామణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలు

-రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం

**సుల్తానాబాద్, నవంబర్-21 (తెలంగాణ పత్రిక)**:తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల మత్స్య పారిశ్రామికసహకార సంఘం అధ్యక్షుడు గుర్రాల మల్లేశం అన్నారు.ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం,ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో గుర్రాల మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. అనంతరం గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ముదిరాజుల బిడ్డలు ఏళ్ల తరబడి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని,గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజుల భవిష్యత్తు కోసం ప్రత్యేక జీవోను తీసుకువచ్చి బీసీ డీ నుండి ఏ లో చేర్చే ప్రక్రియలో భాగంగా ఆడినెన్ జారీ చేసిన కొందరు కావాలని కుట్రపూరితంగా అక్రమ కేసులు వేసి ముదిరాజుజాతిని అని చూపిస్తున్నారని



అన్నారు.కామారెడ్డి జిల్లాలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన డిక్లరేషన్లు అమలు చేయాలని, ముదిరాజ్ జాతిలో జన్మించిన ఎందరోవిద్యార్థులుతమకు అవకాశాలు రాకనిరాశ నిస్పృహలకు లోనయ్యారనిప్రస్తుత ప్రభుత్వంప్రకటించిన విధంగా ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు గూడెల్లి తిరుపతి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ గర్రగంటి కుమార్ బాబు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని వినోద్, పండుగ నాగరాజు, భూమేష్నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి రాజును సన్మానించి డీలర్లు

**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్21.**కోటగిరి మండల నూతనంగా మండల వ్యవసాయ అధికారి రాజు బాధ్యతలు స్వీకరించినందుకు ఎరువుల, పురుగు మందుల అసోసియేషన్ అధ్యక్షులు కప్ప సంతోష్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారిని ఘనంగా పూలమాల వేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ... పురుగుల ,ఎరువుల మందుల వ్యాపారులకు అన్ని విధాల సహకరించాలని వ్యవసాయ అధికారి రాజును కోరారు. సన్మాన కార్యక్రమం సందర్భంగా ఏవో డీలర్లతో మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ఎరువుల పురుగు మందుల యాజమాన్లతో కలిసి రైతులకు పట్టిలేజర్స్ పెట్టి సైడ్స్ కొరత లేకుండా పనిచేద్దామని వ్యవసాయ అధికారి



అసోసియేషన్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కప్ప సంతోష్ కొండారెడ్డి గంగాధర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుంది

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)**: పోలీసు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందని..పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న యాదగిరి విధినిర్వహణలో గుండెనొప్పి రాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. పోలీసు డిపార్ట్మెంట్ భద్రత స్కీమ్ ద్వారా రూ. 8 లక్షల చెక్కును కమిషనర్ కార్యాలయంలో యాదగిరి కుటుంబ సభ్యులకు గురువారం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, భద్రత పథకం సిబ్బంది కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. పోలీసు కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తమను కలవాలని సూచించారు. డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే



డబ్బులను సక్రమంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ అలీషా నిమ్మల, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె రవీందర్ రెడ్డి, యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మూడు పద్మ (కీ,,శే,,కిషన్) గార్ల కూతురు వెన్నెల- శ్రీనివాస్ లా వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . వీరి వెంట నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రఘుపతిరావు, రేలకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంగళదాస్ రమేష్, సమ్మయ్య నాయక్, కాంగ్రెస్



నాయకుడు జునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కో-ఆపరేటివ్ ఏర్పాటు చేయాలి..

గుండా వెంకన్న-మల్లం యాకయ్య

బిసి-ఎ లో చేర్చాలి- ముత్తయ్య, దేవేందర్

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 21:**ప్రపంచ ముదిరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ముదిరాజులు గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఆరాధ్య దేవత పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మండల అధ్యక్షులు మల్లం యాకయ్య,జిల్లా ఇంచార్జ్ గుండా వెంకన్న తో కలిసి జండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మత్స్య కో-ఆపరేటివ్ ఏర్పాటు చేసి పాలక మండలికి ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు బేటి చెరువు వద్ద గ్రామ అధ్యక్షులు మాలు ముత్తయ్య,గుండ్రపల్లి దేవేందర్ లతో కలిసి ముదిరాజ్ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజులను బిసి-డి నుంచి ఎ కుమార్చాలన్నారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు



చిట్టబోయిన బిక్షం ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మాలు ముత్తయ్య,సొప్పరి శ్రీను, లింగాల వీరయ్య,చొప్పరి వెంకన్న,గుండ్రపల్లి పెద్ద శంకరయ్య,ఉత్తపు ఆగయ్య,మల్ల%శీ% ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**నంగునూరు, నవంబర్ 21(తెలంగాణ పత్రిక)**:ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధికి నిధులు కేటాయించి ముదిరాజుల అభివృద్ధికి తోడ్పడాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గౌరబోయిన సంపత్ కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గౌరబోయిన సంపత్ మాట్లాడుతూ ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ లో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు రాజు, శీను, సొప్పరి ఎల్లదాసు, ధర్మ ముదిరాజ్, రామకృష్ణ శ్రావణ్, శ్రీకాంత్, వస్తాదుల యాదగిరి, గౌరబోయిన కనకయ్య, కొండిల్ల సాయిలు, రాజు, బాలయ్య, రమేశ్ ముదిరాజు తదిత రులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# అబార్షన్లు,ప్రసవాలు,కొన్ని రకాల సర్జరీలు చేస్తూన ఆర్ఎంపీల పై కఠిన చర్యలు

## విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ నొప్పుల మాత్రల సరఫరా స్థాయికి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు

జగిత్యాల,నవంబర్ 21(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)గురువారం రోజున జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జగిత్యాల జిల్లా స్థాయి ఆర్ఎంపి పిఎంపీలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ హెచ్చరించారు.తప్పుడు వైద్యం,అబార్షన్లు, ప్రసవాలు,కొన్ని రకాల సర్జరీలు చేస్తూ కొందరు ఆర్ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు.అంతేగాకుండా విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ మందులను రోగులకు ఇస్తున్నారని,అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్–2010 ప్రకారం ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని ఆదేశించారు,ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాలప్రకారం నడుచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు.ఆర్ఎంపీలు తమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై ఫస్ట్ అయిడ్ సెంటర్ లేదా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ప్రదర్శించాలని.క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం,మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులను ప్రదర్శించరాదని పేర్కొంది. ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు సర్కారు సూచనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఎన్సిడి టీవీ కేసెస్ గుర్తించడంలో కూడా మీ వంతు సహకారం ఉండాలని తెలివినారు.ఆర్ఎంపీలకు సూచనలివీఆర్ఎంపీలు స్వయంగా రోగ నిర్ధారణ చేసి మందులు ఇవ్వడం లేదా ఇంజెక్షన్లు చేయడం వంటివి చేయరాదు.రోగులకు వైద్య మందుల చీటీని (ప్రిస్క్రిప్షన్) రాయకూడదు.రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించరాదు.ఇన్–పేషెంట్ వైద్యం చేయకూడదు, ల్యాబ్లను నిర్వహించరాదు.అబార్షన్లు, కాన్పుల వంటి హైరిస్క్ చికిత్సలు చేయరాదు.డాక్టర్ మాదిరిగానే చాలామంది నకిలీ డాక్టర్లు మానసిక ఔషధాల ప్రిస్క్రిప్షన్లోనూ ఇష్టారాజ్యంగా మందులు రాస్తున్నారని తేలింది.అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ పి అర్చన,డాక్టర్ జైపాల్ రెడ్డి మరియు పాల్గొన్నారు.తదనంతరం జిల్లా ఆర్ఎంపీ పి.ఎం.పి అసోసియేషన్ నూతనంగా నియమింపబడిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ కి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ రాజేశం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్,భూమేశ్వర్ హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.





## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్
## నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:21( తెలంగాణ దినపత్రిక )**నిరుపేదలకు వైద్య సహాయం కోసం ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు.గురువారం ఆమె శివంపేటమండలం గోమారం తన నివాసంలో నవాబ్ పేట గ్రామానికి చెందిన సీ.దివ్య భారతికి మంజూరైన ?60,000 /బి అరవైవేల రూపాయల చెక్కును అదే గ్రామానికి చెందిన లిసీ.హెచ్.నరేష్ కి మంజూరైన ?28,500/బి ఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల చెక్కును తాజా మాజీ సర్పంచ్ ఏనుగు అశోక్ రెడ్డికి అందజేశారు, కార్యక్రమంలో బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్ ,షేక్ హుస్సేన్,గూడూరు యాధా గౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయానికి భూమి పూజ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురైనటువంటి అంగడి భూమిని, కలిగిరి బంగ్లా, చేపల కేంద్రాలను ప్రభుత్వం చొరవ తీసుకొని భూకబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి అధ్యక్షోపన్యాసము చేస్తూ భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26కు పూర్తి చేసుకుంటుందని, జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, దున్నేవాడికి భూమి దక్కాలని భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షల ఎకరాల భూములను, వేలాది గ్రామాల ను విముక్తి చేసిన చరిత్ర సిపిఐ ఘనతని అన్నారు. వామపక్ష ఐక్యత పోరాటాలను ఉధృతం




చేస్తూ లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, కర్రే బిక్షపతి, నేదునూరి జ్యోతి, నేదునూరి రాజమౌళి, అదిరి శ్రీనివాస్, మోతే లింగారెడ్డి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి, మాలోపు శంకర్ నాయక్, కర్రే లక్ష్మణ్, దోమ రాకేష్, రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మధున జ్యోతి, సాంబరాజు యాదవ్ బుచ్చిరెడ్డి సుధాకర్ వెంకటేశ్వర్లు మాజీ సర్పంక్ రామకృష్ణారెడ్డి నేదునూరి సాంబయ్య షేక్ బాబ్ కొత్తగట్టు శ్యాంసుందర్, ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర సదానందం గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే 60 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
## - నవంబర్ 21 నాటికి గత సంవత్సరం 45 వేల 539 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు
## - ప్రస్తుత సంవత్సరం 72 వేల 951.8 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు పూర్తి
## - నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు
## - జిల్లాలో వడ్ల కొనుగోలు పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ –21 (తెలంగాణ పత్రిక):** జిల్లాలో గత సంవత్సరం కంటే 60 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు నేటికీ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో విడుదల చేశారు.పెద్దపెల్లి జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2023 లో నవంబర్ 21 నాటికి 6512 మంది రైతుల నుంచి 100 కోట్ల 30 లక్షల విలువ గల 45 వేల 439 .28 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 1762 మంది రైతులకు 25 కోట్ల పది లక్షల నగదు చెల్లించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 లో నవంబర్ 21 నాటికి గత ఏడాది కంటే 60% అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో 73% రైతులకు వడ్ల డబ్బులు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు 11 వేల 193 మంది రైతుల నుంచి 72 వేల 951.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8356 మంది రైతులకు 123 కోట్ల 75 లక్షల పైగా ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

## బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–** పార్లమెంట్ సమావేశాలు నవంబర్ 25 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జాతీయ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడం బాధాకరమని తెలిపారు. దేశవ్యాప్తంగా గత 40 సంవత్సరాలుగా బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ, బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా లేఖలు ఇచ్చాయని గుర్తు చేశారు. తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అసెంబ్లీ



తీర్మానం చేసి పంపినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టకపోవడం అంటే బీసీలను రాజకీయ వివక్ష గురి చేయడమే అవుతుందని తెలిపారు. బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా, పాలకులు ఎన్నేళ్లు దాటవేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీల ఆకాంక్షను గుర్తించి, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కర్రే లచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, సీనియర్ నాయకులు శాఖపూరి భీమ్సేన్, అక్కం సతీష్, ఆరెందుల రాజేశం లు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్ రాజశేఖర్ ను అభినందించిన

## షేక్ అబ్దుల్ రెహమాన్ (డి.ఎస్.పి) కొత్తగూడెం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక). కొత్తగూడెం :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చే 114వ "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రశంసలు, అభినందలు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రామవరం పట్టణానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్ రాజశేఖర్ (మొక్కల రాజశేఖర్ )ను కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహ్మాన్ తమ కార్యాలయానికి పిలిపించి రాజశేఖర్ ను ఘనంగా సన్మానించి ,అభినందించారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ నేటికీ 1604వ రోజు, సన్మాన అవార్డు గ్రహీతలకు, ప్రముఖులకు బొకేల బదులు మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తూ , చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ప్రకృతి హరిత దీక్ష లు ఇచ్చి మొక్కలు నాటించిటమే కాకుండా ప్లాస్టిక్ కవర్స్ వాడకుండా కాటన్ బ్యాగ్స్ వాడాలని, వన్యప్రాణుల సంరక్షణ కోసం పిచ్చుకల కు గూళు పెట్టి వాటిని సంరక్షించాలని , ప్రకృతిని సంరక్షించడానికి తన




వంతు బాధ్యతగా ప్రకృతి గురించి విశేష సేవలు చేస్తూ మన దేశ ప్రధాని చే గుర్తించ బడటం మన అందరికీ గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్ష క్లబ్ ముఖ్య సలహాదారు లయన్స్ క్లబ్ కొత్తగూడెం ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి (టీచర్) , యోగ గురువులుగుమలాపురం సత్యనారాయణ కొచ్చర్ల కమలా రాణి మరియు రాజేశ్వరావు , తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం

## -ఔదార్యం చాటుకున్న బండలేమూర్ మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్

**మంచాల నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–**పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం చేసి బండలేమూర్ మాజీ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ తన ఔదార్యాని చాటుకున్నారు.మంచాల మండల బండలేమూర్ గ్రామానికి చెందిన వట్టి మల్లేష్ జయమ్మ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 10,000/– రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.ప్రతి నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచులకు ఒక పెద్దన్నగా ఉంటూ ప్రతి ఆడపడుచు తన చెల్లిగా భావించి గత పది సంవత్సరాల నుండి పదవి ఉన్న లేకున్నా పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి వారికి సహాయం చేసే మా అభిమాన నాయకుడు గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వివాహానికి వచ్చి నవవధువులను ఆశీర్వదించి సహాయం చేసిన వారి కుటుంబానికి



ఆ భగవంతుడు ఎల్లప్పుడూ ప్రతి పేదవాడికి సహాయం చేసే గుణం ఆ ధైర్యం భగవంతుడు వారికి ఇవ్వాలని కోరుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల ఐలయ్య,మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్,మాజీ వార్డు నెంబర్ జోగు రాజు,కాంగ్రెస్ యువ నాయకుడు విక్రమ్ గౌడ్,కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాచారం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

## ములుగు జిల్లాలోని రాయినిగూడెం ప్రాథమిక సందర్శించిన నిమ్స్ బృందం

**ఏటూరునాగారం నవంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**ఆరోగ్య కేంద్రం, పరిధిలోని జంగాలపల్లి గ్రామాన్ని, నిమ్స్ వైద్య బృందము సందర్శించింది. మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని మరియు అవగాహన సదస్సును పరిశీలించి, వైద్య సిబ్బంది అందించిన, సేవలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, నాటు వైద్యులను సంప్రదించి వైద్యము తీసుకొని ప్రాణాల మీదికి కొని తెచ్చుకోకూడదని, అవసరానికి మించి రెగ్యులర్గా పెయిన్ కిల్లర్ వాడకూడదని, అనారోగ్యము ఉన్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లచే చికిత్స చేయించుకోవాలని సూచించారు. మూడు రోజు లు అందించిన సేవలు మరియు రక్త పరీక్షల రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు .అటు తరువాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులను టీ హబ్ కేంద్రాన్ని మరియు రేడియోలోజి హబ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్. ప్రసాద్ ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్ జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు , ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ ప్రేమ్ సింగ్ డాక్టర్ నవ్యరాణి ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు సూపర్వైజర్ దేవేందర్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్భంధంతో ప్రజాపాలన కొనసాగిస్తారా?

## ప్రజల కోసం నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటాం
## కొత్తగూడ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి నెహ్రు నాయక్

**పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం :– నవంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–**ప్రజాపాలన కొనసాగిస్తామని వ్యారంటీ లేని గ్యారెంటీ లతో, తెలంగాణ ప్రజానీకానికి మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం. సంవత్సర కాలంలోనే తన దురలోచన విధానాన్ని ప్రదర్శించిందని, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం హోదాలో వున్నా పార్టీ ప్రజల కోసం శాంతియుతంగా, మహబూబాబాద్ లో కార్యక్రమం నిర్వస్తామని ప్రకటించగానే, అనుమతి నిరాకరించి జిల్లా కేంద్రం లో 144 సెక్షన్ విధించి, పోలీస్ లతో భారీ లాంగ్ మార్చ్ లు దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పైన కక్ష్యలతో, ఆంక్షలు విధిస్తుంటే ప్రజలు మీ రాక్షస పాలన ను గమనిస్తున్నారని అన్నారు. రేవంత్ ప్రభుత్వానికి హై కోర్టు చురకలు. బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమం ను కుట్రలు పన్ని, ఆంక్షలు విధించిన రేవంత్ ప్రభుత్వం ను హై కోర్టు చురకలు అంటించిందని అన్నారు. శాంతియుతంగా కార్యక్రమం చేసుకోవచ్చని ఉన్నత న్యాయ స్థానం అనుమతి ఇవ్వడం తో, రేవంత్ కుట్రలు బహిర్గతం అయ్యాయని ఏద్దేవా చేశారు.



ఈ నెల 25 న వేలాది మంది హాజరై కార్యక్రమం ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పిఏం అజయ్ పథకానికి ఆసక్తి గల ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–21 (తెలంగాణ పత్రిక):** పీఎం అజయ్ పథకానికి ఆసక్తి గల ఎపి రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రభుత్వం ద్వారా వ్యవసాయ భూమి (కొనుగోలు లేదా అసైన్ భూములు) పొందిన షెడ్యూలు కులాల లబ్ధిదారులు ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం కింద అట్టి భూములలో బోర్ వెల్స్ టూ గర్ల్స్ డ్రిల్లింగ్ చేసి నీటి వసతి కల్పించుటకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.ఆసక్తిగల ఎస్సీ రైతులు తమ దరఖాస్తు లతో పాటు పట్టాదారు పాసు పుస్తకం కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ పాస్




పోర్ట్ సైజ్ ఫోటోలను జత చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వావిలాల విద్యార్థులు ఫోక్ డాన్స్ లో జాతీయ స్థాయికి ఎంపిక



పాలకుర్తి,నవంబర్ 21(తెలంగాణ పత్రిక):జానపద నృత్య పోటీలలో వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయిలో గురువారం రోజున హైదరాబాద్ ఎస్ సి ఆర్ టిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా విద్యాధికారి రాము, ఎం.ఎం.ఓ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కొనుకట్టు రాణి, విద్యార్థులను పాఠశాల మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సహాయ సహకారాలు అందిస్తున్న మహాత్మా హెల్పింగ్ హాండ్స్ అధినేత గంటా రవీందర్ విద్యార్థులను పాఠశాల సిబ్బందిని అభినందించారు. జాతీయ స్థాయిలో గ్వాలియర్ మధ్యప్రదేశ్ లో డిసెంబర్ లో జరగబోయే పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నారు.

# వైభవంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 21వ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా నలుమూలలా, ప్రతి గ్రామంలో పండుగగా ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ లు ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య ముదిరాజ్, జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై, ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముందుగా ముదిరాజ్ కుల బంధువులందరికీ అంతర్జాతీయ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ లను బిసి–డి నుండి బిసి–ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని కోరారు. ముదిరాజ్ లు ఆత్మాభిమానంతో బతకాలి తప్ప, బానిసలుగా బతకరాదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ముదిరాజ్ లు పదవులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జనాభాలో ముదిరాజ్ లు అత్యధికంగా 13 శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజ్ లకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గడచిన పదేళ్లలో ప్రస్తుత శాసనమండలి చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండి ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకారులకు సుమారు 1000 కోట్ల వరకు లబ్ధి చేకూరిందని, గ్రామంలోని సొసైటీలోని సభ్యులకు మోపెడ్ లు, ట్రాలీలు, ఉచిత చేప పిల్లల అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర కార్యదర్శి తండబోయిన శ్రీకాంత్, నాయకుడు కంకణాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల తిరుపతి, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..
# విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలి..

తోట రమేష్– దుస్స యాకన్న.



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 21:మత్స్యకారుల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు కేటాయించాలని మెప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్,ముదిరాజ్ యూత్ నాయకులు దుస్సయాక న్నప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ.. విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో మేమెంతో మాకు అంత వాటా రావాలన్నారు.బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలన్నారు. గత రెండు మాసాల క్రితం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు తె గిపోయి మత్స్యకారుల జీవితాలు అతలాకుతలమయ్యాయన్నారు. తక్షణమేఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.బత్తిని మల్లయ్య కోల సోమన్న అంజయ్య పిట్టల యాకన్న వివిధ గ్రామాల సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.


# వైభవంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 21వ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా నలుమూలలా, ప్రతి గ్రామంలో పండుగగా ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ లు ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య ముదిరాజ్, జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై, ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముందుగా ముదిరాజ్ కుల బంధువులందరికీ అంతర్జాతీయ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ లను బిసి–డి నుండి బిసి–ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని కోరారు. ముదిరాజ్ లు ఆత్మాభిమానంతో బతకాలి తప్ప, బానిసలుగా బతకరాదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ముదిరాజ్ లు పదవులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జనాభాలో ముదిరాజ్ లు అత్యధికంగా 13 శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజ్ లకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గడచిన పదేళ్లలో ప్రస్తుత శాసనమండలి చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండి ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకారులకు సుమారు 1000 కోట్ల వరకు లబ్ధి చేకూరిందని, గ్రామంలోని సొసైటీలోని సభ్యులకు మోపెడ్ లు, ట్రాలీలు, ఉచిత చేప పిల్లల అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర కార్యదర్శి తండబోయిన శ్రీకాంత్, నాయకుడు కంకణాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల తిరుపతి, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.


# టీఎన్జీవోఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21:టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో ముప్కల్ రైతువేదిక లో ఏర్పాటు చేసిన టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి,సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను తెలియజేశారు.యూనిట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించి,టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్టుగా తెలియజేస్తూ,సమస్యలు ఏమైనా ఉంటే వాటిని రెండు లేదా మూడు రోజుల్లో సమస్యలను విడతలవారీగా పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇస్తూ, ఉద్యోగులందరూ సంఘటితం ఉద్యోగుల హక్కుల సాధన కొరకై కృషి చేద్దామని తెలియజేశారు.టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఎస్సారెస్పీ యూనిట్ పక్షాన మరియు వివిధ శాఖల పక్షాన ఎన్.సుమన్ కుమార్ ని,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ కి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు జాకీర్ హుస్సేన్, జాఫర్ హుస్సేన్,ఉమా కిరణ్, మాణిక్యం,నిరంజన్ గౌడ్, ఎస్సారెస్పీ యూనిట్ మాజీ అధ్యక్షులు జాన్ సుభాకర్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు,వనమాల సుధాకర్,టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ పక్షాన శశికాంత్ రెడ్డి,వెటర్నని శాఖ తరపున గంగరాజు గారు, వివిధ శాఖల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు రామ్ చరణ్ క్షమాపణలు చెప్పాలి

...శంషాబాద్ అయ్యప్ప స్వాముల సంఘం



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 21, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని అయ్యప్ప స్వాములు రామ్ చరణ్ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. అయ్యప్ప మాల ను ధరించిన వ్యక్తి దర్గాకు వెళ్లడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. నుదిటిన తిలకం లేకుండా అయ్యప్ప స్వాములు ఎలా మాల లో ఉంటారని, దీక్షలో ఉన్న వ్యక్తి దర్గాకు వెళ్లి హిందూ ధర్మాన్ని వ్యతిరేకిస్తున్నాడని తీవ్రంగా రామ్ చరణ్ పై మండిపడ్డారు. వెంటనే రామ్ చరణ్ అయ్యప్ప స్వాములకు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బాబాయ్ సనాతన ధర్మం అంటూ హిందూ ధర్మాన్ని కాపాడుతుంటే అబ్బాయి మాత్రం హిందూ ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని రామ్ చరణ్ పై శంషాబాద్ లోని అయ్యప్ప స్వాములు తీవ్రంగా మండిపడ్డారు రామ్ చరణ్ వెంటనే హిందూ ధర్మానికి, అయ్యప్ప స్వాములకు క్షమాపణలు చెప్పాలని అన్నారు చెప్పకుంటే నిరసనలు చేస్తామని హెచ్చరించారు. రామ్ చరణ్ సినిమాలు తెలంగాణలో ఆడకుండా చేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కామగాని వెంకటయ్య మృతి

## మతాలకు అతీతంగా పాడేమోసిన మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాష



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :– నవంబర్ 21 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మండల కేంద్రం పరిధిలోని, గాజుల గట్టు గ్రామానికి చెందిన, నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామగాని చంద్రమౌళి గౌడ్, సొసైటీ డైరెక్టర్ కామగాని శ్రీనివాస్ గౌడ్ ల తండ్రి, కామగాని వెంకటయ్య గౌడ్ హాట్ హాట్ గా మరణించగా,విషయం తెలుసుకున్న గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ పాషా, గూడూరు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకుడు కంకటి ఉప్పలయ్య గౌడ్ లు, వారి స్వగృహానికి చేరుకొని, వారి పార్థివ దేహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. తదానంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం జరిగిన దహన సంస్కారాల సమయంలో, మతాలకు అతీతంగా, ముస్లిం సోదరుడు మహమ్మద్ యాకూబ్ పాషా, సీనియర్ నాయకుడు కామగాని వెంకటయ్య పాడెను సైతం మోశారు. వారితోపాటు గాజుల గట్టు మాజీ ఉప సర్పంచ్ వెలికట్టి వెంకన్న, మండల సీనియర్ నాయకుడు కన్నెబోయిన వెంకన్న, మాజీ వార్డు సభ్యులు హెచ్చు శివ, గూడూరు మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, గొడుగు మూణేష్, దోమ శీను, మహమ్మద్ మాలిక్ పాషా, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాసాయిపేట్ మండలంలోని షేరి పంజాబీ ఫ్యామిలీ దాబాలో

# ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం దాడులు ఎక్సైజ్ సీఐ వీణరెడ్డి






వెల్దుర్తి నవంబర్ 21 తెలంగాణ పత్రిక షేర్ పంజాబీ డాబాపై గురువారం ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు.సంగారెడ్డిఎన్ ఫోర్ సుమెంట్ సీఐ వీణరెడ్డి ఆధ్వర్యంలో దాడులుచేశారు. దాబాలో తమ సిబ్బందిచే తనిఖీలు చేయగా ఓపియం ఎ రన్ ముడి పదార్థము128 గ్రాములు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు రాజస్థాన్ రాష్ట్రంలో పండించే ఈపంట చిన్న కాయల రూపంలో ఉంటుందనిదాంట్లో నుంచి ముడి పదార్థం చేసి విక్రయాలు చేపడుతున్నట్లు సిఐ అన్నారు.ముడి పదార్థాల సరుకులను ఇతర రాష్ట్రాల నుండి వచ్చే లారీల ద్వారా రవాణా చేసి విక్రయాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పదార్థాన్ని టీలోగాని ఇతర వాటిలో వేసుకుని సేవిస్తే మత్తు వస్తుందని సిఐ తెలిపారు.బుధవారం సాయంత్రం మనోహరాబాద్ మండలం కళాకల్లోని దీపక్ యూపి డాబా లోతనిఖీలు చేయగా రెండు కిలోలమూడువందలగ్రాముల ఓపియంఎరన్ నుస్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. పదార్థాన్ని అమ్మేందుకుడాబా యజమానివద్ద ఎలాంటి అనుమతులులేకపోవడంతో ఎన్డిపిఎస్ యాక్ట్ 1985 ద్వారా కేసు నమోదు చేసి దాబా యజమాని రవీందర్ సింగ్ ను అరెస్ట్ చేసి రామయంపేట ఎక్సైజ్ సర్కిల్ కు అప్పగించామన్నారు.అలాగే దాబాయజమానిపై కేసు నమోదు చేశామని,ఇప్పటికైన డాబా యజమానులు ఇలాంటి విక్రయాలను మానుకోవాలని లేకుంటే కేసులు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో ఎస్సై అనిల్ హెడ్ కానిస్టేబుల్ ఆజం కానిస్టేబులు ఉమారాణి గోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి




సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 21: కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ అధికారులతో ఎన్ ఫోర్స్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి సమీక్షాఎక్సైజ్, ఎన్ ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ యంత్రాంగం ప్రత్యేకంగా ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అదేశించారు.గురువారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరిండెట్ల పరిధిలో జరు గుతున్న పని తీరుపై సమీక్షించారు. ఎక్సైజ్ పోలీసుల వందనం స్వీకరించారు.ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్ తోపాటు నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలపై పై ప్రత్యేకం గా నిఘా పెట్టాలన్నారు. వీటితోపాటు పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్‌ను డిస్పోజల్ అధికారి అనుమతితో కాల్చివేయాలని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండ చర్యలు పేట్టాలన్నారు. స్టేషన్లలో చార్జ్‌షీట్ వేయని కేసుల్లో వెంటనే చార్జీషీట్స్ వేయాలని కేసుల్లో శిక్షలు పడేవిధాంగా చర్యలు చేపడితే ఎక్సైజ్ క్రైమ్ చేయాలంటే నేరస్థులు భయపడు తారని అన్నారు. మద్యం ఎంఆర్‌పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే విషయంపై కూడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి తగిన సూచనలు సల హాలు ఇస్తూ మంచి ఫలితాలను రాబాట్టాలన్నారు. ఈ ఎక్సైజ్ సమీక్షా సమావేశంలో కరీంనగర్ డిప్యూటి కమిషనర్ టి.డెవిడ్ రవికాంత్, అసిస్టేంట్ కమిషనర్ కె.వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ఎక్సైజ్ సూపరిండెంట్లు పి.శ్రీనివాసరావు ఏ.సత్యనా రాయణ, ఎస్.పంచాక్షరీ, ఆర్. మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌ల ఎన్నికల ఫలితాల్లో కమల వికశించడం ఖాయం

**- ఒక్క ఏడాదికే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చింది**

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21:కామారెడ్డి పట్టణానికి చెందిన 91 మంది యువకులు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొని బీజేపీ పార్టీలో చేరరు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీజేపీ కి రోజు రోజుకి ఆదరణ పెరుగుతుందని మహారాష్ట్ర, జార్ఖండ్ ల ఎన్నికల ఫలితాల్లో కమల వికశించడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఒక్క ఏడాదికే తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందనీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేదని అన్నారు.

# నవంబర్ 26 దేశవ్యాప్త ఉద్యమాన్ని నిజాంబాద్ జిల్లాలో విజయవంతం చేయాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21: సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఏం ) సెంట్రల్ ట్రేడ్ యూనియన్ సంయుక్త సమావేశం 21 నవంబర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశం కామ్రేడ్ మాలోత్ జబ్బర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెపే కుట్రలకు వ్యతిరేకంగా కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా ప్రవేశపెట్టి పని గంటలు పెంచే కుట్రలకు వ్యతిరేకంగా నవంబర్ 26 దేశవ్యాప్త ఉద్యమాన్ని నిజాంబాద్ జిల్లాలో విజయవంతం చేయడానికి సమిష్టిక కృషి చేయా లన్నారు. మోడీ సర్కార్ రెండు పర్యాయాలు మతాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో గెలిచి మూడోసారి సాధ్యం కాదని సంక్షేమ పథకాల వరాలను గుప్పించారు. ఎమ్మెస్ పి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేసి రైతులనురాజు చేస్తానని,, వాగ్దానం చేసిన సంగతి రైతులు మరువలేరన్నారు. రైతులకుఅప్పులు రద్దు చేయడానికిమోడీకి మనసు రావడం లేదు. గాని ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు 17 లక్షల కోట్లు రుణాలు మాఫీ చేసి తన వర్గ స్వభావాన్ని చాటుకున్నారని అన్నారు. రైతు రుణమాఫీ శాశ్వత చట్టం తెస్తానని.. నిరుద్యోగ భృతి ఇస్తానని.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకివచ్చిన మోడీ సర్కార్ మరోసారి మోసం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు, అమలుచేసి రైతాంగాన్ని. యువకులకు నిరుద్యోగ సమస్య. మహిళా సంక్షేమం అంశాలను ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారు. కానీ రెండు లక్షల ఏకకాలంలో రుణమాఫీ రైతులకు చేయలేదని. రైతు భరోసా కు అతిగతి లేదని. మహిళాలకు ఉచిత బస్సు స్కీం అమలు చేస్తూ 3000 బస్సులు రద్దు చేయడం సబబు కాదని గుర్తు చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 26వ తేదీ జరిగే దేశవ్యాప్త ఆందోళన విజయంతో చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ నాయకులు జబ్బర్ నాయక్, మూతిరామ్, దేవి సింగ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ





వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 21.వలిగొండ మండల పరిధిలో. ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు. అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నిమ్మల సురేష్, గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను, నిమ్మల అశోక్, మారబోయిన శంకరయ్య, దుద్దు చంద్రం, పిట్టల లక్ష్మయ్య, బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య, చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుద్దు గణేష్, దుద్దు నవీన్, బుంగపట్ల వెంకట్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్, దుద్దు ఆంజనేయులు, చెవ్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి కంకన బద్ధులై కరీంనగర్ నుండి వేములవాడ రాజన్న సన్నిధికి ఈనెల 27, 28 తేదీలలో మహా పాదయాత్రకు పిలుపునిచ్చారు అట్టి పిలుపును అందుకొని వర్ధన్నపేటలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చిలువేరు రమేష్ మాట్లాడుతూ ఉద్యమ కారుల పాద యాత్రకు ముందే నిన్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శివా అనుగ్రహం పొందడం శుభ సూచకంగా భావి స్తున్నాం. మేనిఫెస్టో లో పెట్టిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని ఈ మహా పాదయాత్రకు వర్ధన్నపేట నియోజక వర్గం నుండి 500 మంది ఉద్యమ కారులు శ్రీను అడుగులో అడుగై ముందుకు సాగుతూ ఉద్యమ కారుల హక్కులు సాదించుకుంటాం అని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా టి యు ఎఫ్ అధ్యక్షులు నందగిరి రజినీకాంత్. జిల్లా మహిళా అధ్యక్షురాలు వంటల మల్లక్క వర్ధన్నపేట మండల అధ్యక్షులు. ఎండి అన్వర్. పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్. పర్వతగిరి మండల అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు రాజు లక్ష్మణ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయిన గోవిందారం విద్యార్థులు




మేడిపల్లి, భీమారం. నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) భీమారం మండలం గోవిందారం గ్రామంలోని హై స్కూల్ విద్యార్థులు పి.నవదిప్, పి.రిస్వంత్, కే.రాంచరణ్, సి.హెచ్.నగేష్ జిల్లా స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మెదక్ లో ఈ నెల 23,24 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఆస్ఫక్ హుస్సేన్ తెలిపారు. వ్యాయా మ ఉపాధ్యాయు డు ప్రశాంత్‌ను విద్యార్థులను, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ఘనంగా స్వాగతం పలికిన మెదక్ ఎంపి

దుబ్బాక ప్రతినిధి,నవంబర్21(తెలంగాణ పత్రిక):భాగ్యనగరంలో కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు.



## సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన ...ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్....శంషాబాద్ కౌన్సిలర్ జాంగిర్



శంషాబాద్ ప్రతినిధి,నవంబర్ 21, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నయకులు కోడిగంటి చంద్రరెడ్డి కూతురువివాహ నిశ్చితార్థం కార్యక్రమానికి రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ , శంషాబాద్ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోనీరటి రాజు,కొలను మహేందర్ రెడ్డి, ఆర్ గణేష్ గుప్తా, అనేగౌని శ్రీధర్, కౌన్సిలర్లు,మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు అందించాలి:డీఎస్పీ డిమాండ్

### .రాష్ట్రంలో 90%ఉన్న బహుజన ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం. డిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు



దుబ్బాక ప్రతినిధి,నవంబర్21(తెలంగాణ పత్రిక):పేద,మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈబిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మిరుదొడ్డి తహసిల్దార్ హరి కిరణ్ కి ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90% పైన పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ ప్రజలు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయని వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు సమస్యలనుపరిష్కరించాలన్నారు.ప్రజలందరికీ కేజీ నుంచి పిజి వరకు నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం అందించాలని.నిరుద్యోగులకు వారి అర్హతలను బట్టి ఉపాధి అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించిఆర్థిక స్థితిని మెరుగుపరిచాలన్నారు.అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని అందించాలి.ఇల్లు లేనివారికి 200 గజాల స్థలంతో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షిరాం ల పేర్లు పెట్టి ప్రభుత్వం పగడ్బందీగా అమలుచేసి రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజల జీవితాలలో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పుని తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ మండల అధ్యక్షులు దీపక్ ,నాయకులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల ప్రజలను మాయమాటలతో మోసం చేసిన గత ప్రభుత్వం

### – సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి శివలింగకృష్ణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక): మాయమాటలతో నమ్మించి, మోసం చేసి ముంపు బాధితులకు అన్ని రకాల ప్యాకేజీలు అందించామని, గత ప్రభుత్వం గొప్పలు చెప్పుతున్నారని, నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీలు కాలి గోటితో సమానమని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ శివలింగ కృష్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మాణ సమయంలో నిర్వాసితులను నమ్మించి గత ప్రభుత్వం మోసం చేసిందని, ఇల్లుకు ఇల్లు, బడికి బడి, గుడికి గుడి ఇస్తామని చెప్పి ఊర్లను ఖాళీ చేయించారని, సస్తే బొంద పెట్టడానికి కూడా జాగా కేటాయించకుండా నిర్వాసితుల పట్ల కపట ప్రేమ చూపించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టిన ఊరిని వదిలి ఎక్కడో అనాధలుగా నివాసాలు ఏర్పాటు చేశారని, అక్కడ కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా నిర్వాసితులను గాలికి వదిలేశారని, అధికారం కోల్పోయాక నిర్వాసితులను కన్నబిడ్డలవలె చూసుకొని, అన్ని సౌకర్యాలు కల్పించామని గత ప్రభుత్వం అబద్ధాల ప్రచారం నిర్వహిస్తున్నారని గత పాలకులపై ఆయన ఘాటుగా విమర్శించారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితుల సమస్యలు తెలుసుకొని అసెంబ్లీలో ప్రస్తావించడానికి శుక్రవారం ఉదయం ఖమ్మం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో పర్యటిస్తున్నారని, నిర్వాసితుల సమస్యలు తెలుసుకుని అసెంబ్లీలో ఎర్రజెండా సాక్షిగా నిర్వాసితులకు అండగా ఉండి పోరాటం చేస్తారని శివలింగ కృష్ణ తెలిపారు.

## చెత్త సేకరణ సిబ్బందికి అవగాహన





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక): పట్టణ ప్రజలు ఇంటి వద్దనే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి స్వచ్ఛ వాహనాలకు ఇవ్వడంతో పాటు, బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని పారిశుద్ధ్యం పనులు, ఇంటింటి చెత్త సేకరణను గురువారం మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య పర్యవేక్షించారు. అనంతరం కమీషనర్ చెత్తను సేకరించు స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు, సిబ్బందికి చెత్తను సేకరించేటప్పుడు ఇంటి వద్దనే తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి తీసుకుంటూ ఇంటి యజమానులకు తెలియజేయాలని నిర్వహించిన అవగాన సదస్సులో సూచించారు. పట్టణ ప్రజలు ఇంటి వద్దనే తడిని, పొడిని, హానికర చెత్తను వేరుచేసి స్వచ్ఛ వాహనాలకు ఇవ్వడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో వేయవాద్దని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, జవాన్లు, కార్యాలయ సిబ్బంది పల్గొన్నారు.

## వావిలాల విద్యార్థులు ఫోక్ డాన్స్ లో జాతీయ స్థాయికి ఎంపిక

పాలకుర్తి,నవంబర్ 21(తెలంగాణ పత్రిక):జానపద నృత్య పోటీలలో వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయిలో గురువారం రోజున హైదరాబాద్ ఎస్ సి ఆర్ టిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా విద్యాధికారి రాము, ఎం.ఎం.ఓ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కొనుకట్టు రాణి, విద్యార్థులను పాఠశాల మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సహాయ సహకారాలు అందిస్తున్న మహాత్మా హెల్పింగ్ హాండ్స్ అధినేత గంటా రవీందర్ విద్యార్థులను పాఠశాల సిబ్బందిని అభినందించారు. జాతీయ స్థాయిలో గ్వాలియర్ మధ్యప్రదేశ్ లో డిసెంబర్ లో జరగబోయే పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నారు.

## మాజీ సర్పంచ్ పీటర్ కు అభినందించిన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 21న్యాల్కల్ మండల్ మెటల్ కుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పీటర్ నూతనంగా జెసిబి తీసుకున్న సందర్భంగా శాలువా కప్పి మిఠాయి తినిపించి పీటర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు శ్రీనివాస్ రెడ్డి చంద్రప్ప తదితరులు ఉన్నారు

## నర్సాపూర్ పట్టణంలో సిసి రోడ్ మరో మత్తులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:21( తెలంగాణ దినపత్రిక )నర్సాపూర్ పట్టణంలోని వివిధ వార్డులలో సిసి రోడ్ మరమ్మతులు పరిశీలిస్తున్న, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి దుర్గాప్ప అశోక్ గౌడ్ వార్డ్ కౌన్సిలర్ ఎరుకలి యాదగిరి పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి నాయకు లు బాల్ రెడ్డి మేనేజర్ మధుసూదన్ వార్డ్ ఆఫీసర్ పరశురాం రెడ్డి రణదీప్ రాములు సబ్ఇంజనీరింగ్ భూపాల్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే డాటా ఎంట్రీ కార్యక్రమం



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 21. కోటగిరి మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉమ్మడి మండలాల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే) నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ యాజమాన్యాల వివరాలను కంప్యూటర్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ,ఎంఈఓలు ఏల్.శంకర్ శ్రీనివాసరావు, ఎంపీఓ చందర్, డాటా ఎంట్రీ నిర్వాహకులు ఉన్నారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జే క్రాంతి

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 21( తెలంగాణ పత్రిక) గురువారం కేసముద్రం మండల ఎంపీడీవో గా జె. క్రాంతి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఎంపీడీవో డి. ఉదయశ్రీ మహబూబాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లడం జరిగింది.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి నిజామాబాద్ జిల్లా నుండి బదిలీ పై వచ్చి కేసముద్రం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు



# ఎం ఆర్ పి ఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధర్మ యుద్ధం.. డిసెంబర్ 21నమాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి.. మంద కుమార మాదిగఎం ఎస్ పి జాతీయ నేత. వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎం ఎస్ పి జాతీయ నాయకులు. దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 21( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండల కేంద్రం లక్ష్మి నగర్ లక్ష్మి సాయి గార్డెన్లో కేసముద్రం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి సభధ్యక్షులుగా ఎం ఎస్ పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ వ్యవహరించగ ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎం ఆర్ పి ఎస్ ఉద్యమ చరిత్రను వివరించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏ బి సి డి వర్గీకరణను భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం లోనే మొట్ట మొదటగా అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. నాలుగు నెలలు గడిచినా కూడాఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుంది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా. లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కేసముద్రం మండల కమిటీని నియమించడం జరిగింది. ఎం ఆర్ పి ఎస్ కేసముద్రం మండల కమిటీ ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులుగా : కొమ్ము నాగార్జున మాదిగ , అధికార ప్రతినిధి:- జల్లే అనిల్ మాదిగజి ప్రధాన కార్యదర్శి : జల్లంపల్లి ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులు : జల్లె హరీష్ మాదిగ , మంద ప్రవీణ్ మాదిగ, దండు శరత్ మాదిగ, కార్యదర్శి : పందుల అజిత్ మాదిగ , వల్లందాసు శ్రీనాథ్ మాదిగ, ఎన్నిక కావడం



జరిగింది మాదిగ యువసేన కమిటీ అధ్యక్షులు: బండ వినయ్ మాదిగ. జిల్లా కార్యదర్శి : బిర్రు యుగంధర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు : మంద విక్రమ్ మాదిగ. ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలో ... పోలేపాక శంకర్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. బిర్రు యుగంధర్ మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు, వలందాస్ రవికుమార్ మాదిగ, అంబేద్కర్ కమిటి మండల అధ్యక్షులు, ఏకాంబరం మాదిగ, మంద శ్రీను మాదిగ, జలంధర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అమ్మకాలపై సొసైటీ సీఈఓ, డీలర్లతో సమీక్ష: ఏవో రాజు.



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 21. కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో సహకార సంఘ కార్యదర్శులతో ప్రైవేట్ డీలర్లతో ఎరువుల అమ్మకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఏవో రాజు మాట్లాడుతూ... యాసంగి సీజన్ 2024 25 ప్రారంభం కావడంతో రైతులకు డిఏపి యూరియా కొరత లేకుండా అందుబాటులో ఎరువులను ఉంచాలని సూచించారు. రైతులకు సకాలంలో అన్ని రకాల ఎరువులను ఎమ్మార్పీఎస్ ధరలకే అమ్మకాలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈఓ గౌస్ సహకార సంఘ కార్యదర్శి ప్రవేట్ ఎరువుల అమ్మకం దారులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి లో ఘనంగా ఉసిరి చెట్ల నడుమ సత్యనారాయణ నోము



వీర్నపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉసిరి చెట్ల లో చెట్ల తీర్థల సందర్బంగా సత్యనారాయణ నోమును నిర్వహించారు.నోము అనంతరం పిండి వంటల తో తీర్ద ప్రసాదాల ను స్వీకరించారు .ఈ సందర్భంగా వైశ్య సంఘం కుటుంబ సభ్యులు తో కలిసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి మండలంలోని పాఠశాలలను పరిశీలించిన కామారెడ్డి ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21: కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గురువారం మాచారెడ్డి మండలంలోని మినీ గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మాచారెడ్డీ మండల కేంద్రంలోని గిరిజన బాలికల మిని గురుకుల పాఠశాలను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల మౌలిక వసతులను పరిశీలించి,విద్యార్థులతో, సిబ్బందితో మాట్లాడరు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాచారెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు

## కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం...



హుజురాబాద్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)దక్షిణ కాశీగా పిలవబడే వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి నిత్య అన్నదాన సత్రానికి 35.25 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గాను, సీఎం రేవంత్ రెడ్డి కి రవాణా - బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, ల చిత్రప టాలకు వంగ రామకృష్ణ, ఆధ్వర్యంలో ఇల్లంధకుంట మండల కేంద్రంలో పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న పానుగంటి ప్రవీణ్.

శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 21, తెలంగాణ పత్రిక.. బహజన్ సమాజ్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని నానాజిపూర్ గ్రామంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లగల్ల యాదన్న అద్వర్యంలో జన కళ్యాణ్ దివాస్, పార్టీ సభ్యత్వము ఏర్పాటు చేశారు . కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ కుమార్ హాజరై బహుజనుల అభివృద్ధికై మహనీయులు కాన్షిరాం నిర్మాణం చేసినటువంటి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని బెహన్జి మాయావతి నాయకత్వాన్ని బలపరచాలని మాట్లాడారు. అదేవిధంగా జన కళ్యాణ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని కార్యకర్తలకు తెలియజేశారు.అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి యాపచేట్టు యాదగిరి, మైలారం సుధాకర్, దయాకర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్ రాజ్ పిల్లల దవాఖానలో నవజాత శిశువుకి అరుదైన ఆపరేషన్ విజయవంతం

### అంతులేని ఆనందంలో తల్లిదండ్రులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-21-తెలంగాణ పత్రిక:- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేంద్రానికి చెందిన ఉమర్ నేహా దంపతులకు ఈనెల 11వ తేదీన పండంటి పాప జన్మించింది. కానీ ఏదో సమస్య ఉ ందని పట్టణంలోని ఎస్.వి.ఆర్ పిల్లల దవాఖానాలో అడ్మిట్ చేశారు. ఆ పాపకి అన్నవాహికకు మరియు శ్వాసనాలానికి మధ్య సరైన సంబంధం లేకపోగా జీర్ణాశయానికి సైతం సంబంధం లేకపోవడం వల్ల పాప ప్రాణాలకే ముప్పు ఉంటుందని గ్రహించిన డాక్టర్. సంతోష్ రాజ్ పాపకి శ్వాసతోపాటు పాలు తాగేందుకు సైతం వీలు లేకపోవడం వల్ల ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని తల్లిదండ్రులకు తెలపడంతో తల్లిదండ్రులు ఎలాగైనా తమ కూతుర్ని బతికించండి అంటూ వేడుకున్నారు. దీంతో డాక్టర్ సంతోష్ రాజ్, డాక్టర్ దేవిదాస్ (ఆదిలాబాద్ పీడియాట్రిక్ సర్జన్), డాక్టర్ నిఖిల్ ల ఆధ్వర్యంలో దాదాపు నాలుగున్నర గంటల పాటు ఆపరేషన్ చేశారు. అనంతరం పాపను ఎన్ఐసి లో ఉంచి వెంటిలేటర్ సహాయంతో కృత్రిమ శ్వాసనం అందించారు దీంతో నాలుగు రోజులపాటు వెంటిలేటర్ పై ఉ న్న పాప ఆరోగ్యం కుదుటపడడంతో ఆ పాపను తల్లిదండ్రులకు సంతోషం గా అందజేశారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు చేసిన ఈ ఆపరేషన్ పెద్ద నగరాలలో అది కూడా కేవలం కార్పొరేట్ హాస్పిటల్లో మాత్రమే ఇలాంటి ఆపరేషన్లు ఉంటాయని అలాంటిది మొట్టమొదటిసారి నిర్మల్ పట్టణంలోని ఎస్వీఆర్ పిల్లల దవాఖానాలో అంటే డాక్టర్ సంతోష్ రాజ్



హాస్పిటల్లో ఇలాంటి అరుదైన ఆపరేషన్ విజయవంతం అవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అటు డాక్టర్ల సిబ్బంది సైతం సంతోషాన్ని వ్యక్తం చేశారు తమ పాపని కంటికి రెప్పలా కాపాడి ఆపరేషన్ ద్వారా పాపని బ్రతికించినందుకు తల్లిదండ్రులతో పాటు స్థానిక పట్టణ ప్రజలకు ఈ విషయం తెలిసిన పలువురు ఎస్.వి.ఆర్ పిల్లల దవాఖాన డాక్టర్ సంతోష్ రాజ్ కి అభినందనలు తెలియజేశారు.

## పై చదువుల కొరకు ఆర్థిక సహాయం అందజేసిన మందుల సామేలు



తుంగతుర్తి : నవంబర్ 21. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి : తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ. జాజిరెడ్డిగూడెం మండలంలోనీ కాసర్లపాడ్ గ్రామనికి చెందిన ఓగోటి దివ్య డాట్రా ఆఫ్ లింగయ్య. కూతురు కి గురువారం రోజున పై చదువుల కొరకు రూ. 20,000/- రుపాయలు ఆర్థిక సాయం అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులుగౌరవ. శ్రీ. మందుల సామేలు గారు.

## మల్లన్న ఆలయంలో నాగస్వరూప ఆకారంలో దీపోత్సవం



కొమురవెల్లి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):కార్తీక మాసం పునస్కరించుకొని ప్రదోషకాలం స్వామివారి మహా మండప ఆవరణలో గురువారం ఉత్సవమూర్తుల గణపతి ప్రార్ధన, గణపతిసూక్తము, సర్ప సూక్తము, పారాయణము గావించి దీపోత్సవం జరుపబడినది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి ప్రధాన అర్చకులు అలాగే ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జపంతో సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - 10 నెలల పాలనలో అస్వస్థతకు గురైన విద్యార్థులను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి - బిఆర్ఎస్వీ నాయకులు గుజ్జరాజు, బండి శ్రీకాంత్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పేరుతో జపం చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలమెల్లదీస్తుందే తప్ప ప్రజా పాలన పేరుతో ప్రజలకు చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్వీ నాయకులు గుజ్జరాజు, బండి శ్రీకాంత్ అన్నారు. గురువారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల పాలనలో అనేకమార్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విద్యార్థులు అస్వస్థత గురౌతే సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ప్రజా శ్రేయస్సును ప్రజా శ్రేయస్సును గాలికొదిలేసి.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా.. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలు చెబుతున్నరని అన్నారు. చెయ్యలేదనుకుంటా సగం రైతులకు రుణమాఫీ చేసి.. రైతులం దరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని డబ్బా కొట్టుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రజల ఏం ప్రయోజనం లేదని అన్నారు. ఏం చేయక ముందే తెలంగాణను అనేక రంగాల్లో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటి వారు ప్రపంచంలో ఎక్కడ కూడా ఉ ండరని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మాటలను గూర్చి మాట్లాడకుండా ప్రజా సంక్షేమం కోసం, విద్యార్థుల కోసం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. వారి వెంట విఆర్ఎస్వీ నాయకులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాకేష్ తదితరులున్నారు.

## చిన్న శంకరంపేట మండల పరిధిలో వివిధ గ్రామల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్న మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



తెలంగాణ పత్రిక నవంబర్ 21 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరోసాయంత్రం నాలుగు గంటలకు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సాయంత్రం ఐదు గంటలకు పాపన్నపేట మండలం లోని మొదళ్ళకుంట తాండాలో నిర్వహించే దసరా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొంటారుఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు మాజీ వార్డ్ మెంబర్లు జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయాలి

## ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్, శంషాబాద్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్

శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 21,తెలంగాణ పత్రిక..ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అంబేద్కర్ గ్రౌండ్ వద్ద ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను ప్రారంభించారు. గౌరవ అతిథులుగా ఆల్ ఇండియా ఫిషర్మెన్ కాంగ్రెస్ జాతీయ చైర్మన్ అర్మ్స్ట్రాంగ్ ఫెర్నాండో హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ పీసీసీ హన్మంతరావు గారి తో కలిసి పాల్గొనడం జరిగింది తెలంగాణలోని పలువురు మత్స్యకారులకు ప్రముఖల



చేతుల మీదుగా ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు.రాష్ట్ర మత్స్యశాఖ ఉన్నత అధికారులకు సేవలు అందించినందుకుగాను పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

## 5క్విం.ల పిడిఎస్ బియ్యం పట్టివేత..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 21:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం ను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని గురువారం పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. టాటా ఏసీ ట్రాలీ వాహనంలో ఇనుగుర్తి మండలానికి చెందిన కుంచర రాజు,తమ్మడపల్లి పవన్,రమేష్ లు ప్రభుత్వ చౌక ధరల కు చెందిన 5క్విం.ల బియ్యం అక్రమంగా తరలించడాన్ని గుర్తించి పట్టుకొని స్వాధీనం చేసుకున్నామన్నారు.వాహనంతో పాటు బియ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. సంబంధిత ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన పి డీఎస్ బియ్యం, నిషేధిత గంజాయి, సారాయి బెల్లం క్రయవిక్రయాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు బస్సు కిందపడి బాలుడు మృతి

పాలకుర్తి/కోడకండ్ల (తెలంగాణ పత్రిక) : కొడకండ్ల మండలంలోని ప్రమాదవశాత్తు ప్రైవేట్ బస్సు కింద పడి వంకుడోతూ శ్రీహన్ (2) సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. వంకుడోతు రమేష్ భార్య సర్వజన 8.40 గంటల ప్రాంతంలో తన పెద్ద కూతురు సాన్వికను స్కూలు బస్సు ఎక్కిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బాలుడు బస్సు ఎదురుంగా రావడంతో గమనించని బాలయేసు స్కూల్ బస్సు డ్రైవర్ బాలుడిపై నుంచి బస్సు టైరు ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనుకోకుండా జరిగిన సంఘటనతో కుటుంబ సభ్యులలో తీవ్ర విషాదం నెలకొంది. ఒక్కగానొక్క కొడుకు ప్రమాద శాతం మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక కొడకండ్ల ఎస్సై రాజు, దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్,



ఏఎస్ఐ రమేష్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలాన్ని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి పరిశీలించారు.

## బీసీల జనాభా ఆధారంగా ఉద్యోగ వాటా చేసినప్పుడే బీసీలకు న్యాయం



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) వీరబోయిన తిరుపతి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసులో భూసాని వెంకటేశ్వర రావు చైర్మన్ తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో బహిరంగ విచారణ లో హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు వీరబోయిన తిరుపతి తెలంగాణ బీసీ డెడికేటెడ్ కమిషన్ దృష్టికి తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర సభ్యులు వీరబోయిన తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల జనాభా ఎక్కువ ఆ జనాభాకు తగ్గ రాజకీయ వాటా అమలు కావడం లేదు బీసీ బిడ్డలకు రాజకీయంగా ఉద్యోగపరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీల ఆర్థిక రాజకీయ సామాజిక దృక్పథం ఆధారంగా బీసీ లో ఏ బి సి డి లో ఎవరిని ఎక్కడ ఉంచాలో దాని పరంగా నిర్ణయం చేయాలని, బిసి–డి, బీసీ–బి లో ఎక్కువ కులాలు ఉన్నాయి జనాభా ఎక్కువ ఉన్నారు వారి జనాభాకు తగ్గ వాటా దక్కడం లేదు బీసీ లందరికీ అన్యాయం జరుగుతుంది. ఆటు దేశాభివృద్ధిలో గాని , ఇటు రాష్ట్ర అభివృద్ధిలో గాని ఎక్కువ జనాభా ఉన్న బీసీల భాగస్వామ్యం ఉందని అలాంటి బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని , జనాభా ప్రాతిపదికన ప్రతి వాటా బీసీలకు దక్కాలని వీరబోయిన తిరుపతి తెలంగాణ బీసీ డిడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వరరావు ను కోరారు, ఈ న్యాయబద్ధమైన డిమాండ్ ను సామాజిక కోణంలో తెలంగాణ డెడికేటెడ్ కమిషన్ తక్షణమే ఈ ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు.

# సమగ్ర కుల జనగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలి

## బి.సి లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి




హన్మకొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) బి.సి కమీషన్ కు నివేదించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం 75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మొట్ట మొదటి సారి చేపడుతున్న సమగ్ర బి.సి జనగణన చట్టం ముందు నిలిచే విధంగా ఉండాలని, ఆ దిశగా బి.సి సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జన గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి తెలంగాణ లో కుల జన గణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం చేసే ప్రయత్నాలకు బి.సి సమాజం పక్షాన ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మెన్ సాయిని నరేందర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అద్యక్షులు తాడిశెట్టి క్రాంతీకుమార్ లు ధన్యవాదాలు తెలుపుతూ 35 డిమాండ్లతో కూడిన తన నివేదికను బి.సి డెడికేషన్ కమీషన్ కు అందించారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బి.సి డెడికేషన్ కమీషన్ బహిరంగ విచారణలో పాల్గొని కమీషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు కు నివేదికను అందించి ప్రసంగించారు. సమగ్ర కుల జనగణన జరపాలని ఆ జన గణన చట్టం ముందు నిలబడే విధంగా సమగ్రంగా ఉండాలని, కుల జనగణలో అతి ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని, బి.సిల సామాజిక, ఆర్థిక స్థితి గతులను స్పష్టంగా లెక్క వేయాలని, స్త్రీ, పురుషుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి లెక్కలు తీయాలని, విద్యార్హతలు, వృత్తి, స్వంత ఇల్లు, ఆస్తులు, మంచి నీటి సౌకర్యాలు, వంట గ్యాస్ తదితర సౌకర్యాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరారు. భారతదేశానికి వెన్నుముకగా ఉన్న బి.సి సమాజం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పారిశ్రామికీకరణ తదితర సామాజిక మార్పులు, పాలకుల విధానాల వల్ల కుల వృత్తులు ధ్వంసమై బ్రతుక లేక బలిదానాలు చేసుకుంటున్నారని, ప్రధాన వృత్తులు ధ్వంసమైన నేటి తరుణంలో కుల వృత్తులను ఆధునీకరించి ఆయా కులాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ పట్టభద్రులను తయారు చేసి తద్వారా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని, ఉత్పత్తి రంగం నుండి సేవా రంగంలోకి మారిన వారికి నిత్యం పని దొరకక చాలీ చాలని వేతనా ల వల్ల అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాలు, ఉపాధి లేకపోవడంతో బి.సి యువత అసంఘటిత రంగంలో సేవ చేస్తుందని తెలిపారు. ప్రైవేటు విద్యా, వైద్య ఖర్చులతో నానాటికి పెరుగుతున్న జీవన ఖర్చులను భరించలేక అప్పుల పాలై కుటుంబాలను విడిచి పారిశ్రామిక నగరాలకు, విదేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. ప్రైవేటీ కరణలో కార్పొరీకరణ వల్ల పెద్ద మాల్స్ రావడం వల్ల చిరు వ్యాపారాలు, మధ్యస్థ వ్యాపారాలు, విద్యా సంస్థలపై ఆధారపడిన బి.సి సమాజం తీవ్రంగా నష్టపోతుంది. నిరుద్యోగ సమస్య బి.సి సమాజంలో ఎక్కువగా ఉందని నిరుద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాది అవకాశాలు కల్పించాలని అన్నారు. అభివృద్ధి పేరుతో విధ్వంసం జరిగి నిరాశ్రయులైన వారిని అన్ని రకాలుగా ఆదు కోవాలని, గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణాలకు వలస వచ్చి అడ్డ మీద కూలీలుగా బతుకుతున్న వారికి, నివాసం లేక, ఫుట్ పాత్ లపై జీవనం గడుపుతున్నారని అలాంటి వారికి ఆసరాగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఏ వర్గాల్లో లేని క్రిమీలేయర్ విధానాన్ని బి.సి లో ఎత్తి వేయాలని, జాతీయ న్యాయ కళాశాలల్లో, జుడీషియరీలో బి.సి లకు రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి సమాజానికి నష్టం చేస్తున్న ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని, చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పోరాటం చేయాలని అన్నారు. బి.సి లు రాజకీయంగా ఎదగడం కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వ హించాలని, మంత్రి పదవుల్లో బి.సి లకు 50 శాతం కేటాయించాలని, పబ్లిక్ సర్వీస్ కమీషన్ల లాంటి నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బి.సి లకు కేటాయించాలని డిమాండు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలని. జాతీయ స్థాయిలో జరిగే జన గణనలో బి.సి జన గణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. అత్యంత వెనుకబడిన తరగతులు (ఎం బి సి), సంచార జాతుల స్థితిగతు లను సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలి. కుల కార్పొరేషన్లను బలోపేతం చేయాలని, ఎం బి సి ల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి విద్యార్థి నాయకులు గొల్లపల్లి వీరాస్వామి, ఒబిసి జాక్ నాయకులు నారాయణగిరి రాజు, మేరు సంఘం నాయకులు వెంకట్రాజ్యం, నాయకులు సిద్ధిరాజ్ యాదవ్, పెరిక సంఘం నాయకులు వడ్డే రవీందర్ సంఘాల నాయకులు డేవిడ్, రమేష్, నయీమొద్దీన్, కత్తుల కవిత, వీరభద్రయ్య, ముదురుకోల విజయ్ కుమార్, ఆలకుంట్ల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం..

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ.



హుజురాబాద్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. జమ్మికుంట మండలం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం తునికి వసంత్ మాదిగ, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది మాల ఎంఎల్ఏ లు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి, ఇచ్చిన ప్రకటనను చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రోత్బలం ఉందని అన్నారు. మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెనుకుంట్ల సాగర్మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకు లు ఎర్ర ఆదిత్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాం పెల్లి శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు దండు అంజయ్య మాదిగ, ఎం ఎస్ పి,జిల్లా అధికారప్రతినిది అంబాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంబాల మధునయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గుండ్ల గణపతి మాదిగ, ఎం ఎస్ పి నాయకులు మోలు గురి అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాచపెల్లి సదానందం, దొడ్డే అనిల్ మాదిగ, రాచపెల్లి నవీన్ మాదిగ, సంపత్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు..

## బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి

### –చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ




ఇబ్రహీంపట్నం నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–బిసి కులగణన చేసి,బిసిలకు ఏ బి సి డి వర్గీకరణ,బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి అని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. గురువారం రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో బీసీ డెడికేటెడ్ కమిషన్ ముందు స్థానిక సంస్థలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బిసి కమిషన్ ఛైర్మెన్ కు వినతిపత్రాలు,కులగణన పై సలహాలు,సూచనల నిమిత్తం హియరింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా చేతివృత్తిదారుల సమన్వయ కమిటి రాష్ట్ర నాయకులు పల్లపు విఘ్నేశ్ మాట్లడుతూ నేటికి అనేక మంది చేతి వృత్తిదారులైన మత్స్యకార్మికారులు,గొర్రెల మేకల పెంపకందారులు,రజకులు,వడ్డెంవృత్తిదారులు,క్షౌర వృత్తిదారులు, కమ్మరి,కుమ్మరి సంచార జాతులు వృత్తిదారులు జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. చేతి వృత్తిదారులు నేటి రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఉన్నారని అన్నారు. బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బిసిలలో ఎబిసిడి చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం వివిధ వృత్తిదారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ,క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్,కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ గౌడ్,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు మల్లేష్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నేరాల అదుపునకు సీసీ కెమెరాల పాత్ర కీలకం

### –ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

### –శ్రీ గణేష్ శ్రీనివాస రంగాపురం కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం



తుర్కయాంజల్ మున్సిపాలిటీ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–నిఘానేత్రాలతోనే నేరాలను అదుపు చేయవచ్చని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీనివాస రంగాపురం కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. తుర్కయాంజల్ మున్సిపల్ పరిధిలో అన్ని కాలనీల ప్రతినిధులు వారి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శం కావాలన్నారు. ఒక్క సీసీ కెమెరా100వందమంది పోలీసులతో సమానమని, నేరాలు అదుపులో కీలకంగా పని చేస్తాయని చెప్పారు. మహి ళలు,ప్రజల రక్షణ,దొంగతనాలు అరికట్టడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తుర్కయాంజాల్ కౌన్సిలర్లు, ధనరాజ్ గౌడ్,కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,ఐలయ్య,గోపాల్ రెడ్డి,మునిసిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి,ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి,మల్ రెడ్డి యాదిరెడ్డి,భీంరెడ్డి,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 50 పడకల భవన నిర్మాణానికి

# ప్రణాళికలు తయారు చేయాలి

### - టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ చేసిన కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–21 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద మరో 50 పడకల భవన నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. హౌజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతి, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, మంథని, పెద్దపల్లి, నంది మేడారం పరిధిలో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల స్థితిగతుల పై సమీక్షించిన కలెక్టర్ వేగవంతంగా వాటిని పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి ను తనిఖీ చేసిన కలెక్టర్ స్థలం అందుబాటులో ఉన్నందున మరో 50 పడకల భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి.ఎస్ ఇ దేవేందర్, డీఈ రవీందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 21): పొంగులేటి వీరాభిమానిగా పొంగులేటి నమ్మకస్తుడిగా జిల్లాలో మంచి పేరు ఉన్న ఉమ్మినేని కృష్ణ ,ఖమ్మం, నవంబర్ 21: బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీలో నమ్మకస్తుడిగా పనిచేసిన ఉమ్మినేని కృష్ణ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుల్లో ఒకరిగా జిల్లా వ్యాప్తంగా సుపరిచితులు. ఈయన జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మరియు పొంగులేటి కార్యాలయంలో అట్టహాసంగా ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి జన్మదిన వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, డివియల్ కరాటే వేణు, చింత మల్ల గురుమూర్తి, షేక్ ఇమామ్ భాయ్,పొంగులేటి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):–వాడ బలిజ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోడెంకి మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోడెంకి చందు ముఖ్య అతిథిగా హాజరుకాగా, కార్యక్రమానికి బోడెంకి మహేష్ అధ్యక్షత వహించారు. ముందుగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల మల్లయ్య సంఘం జెండాను ఆవిష్కరించారుచందు మాట్లాడుతూ, నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నప్పటికీ, మత్స్య కారుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభు త్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికీ మత్స్యకారులు విద్యా, వైద్య, రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నారని తెలిపారు. జిల్లాలో మత్స్యకారులు అంటే గంగపుత్ర, వాడబలిజ, బెస్త లు ఉన్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం సబ్సిడీతో ఐదు లక్షల రూపాయ లు రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 50 సంవత్సరాలు పైబడిన మత్స్యకారు లకు పింఛన్ ఇవ్వాలని, జిల్లాలో మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ వాడబలిజ కులానికి కుల ధృవీకరణ పత్రం అందించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం నాయకులు గగ్గూరి రాజన్న, బోడెంకి కుమార్, చెవుల మధునయ్య, గగ్గూరి సత్తయ్య, చిక్కాల చంద్రయ్య, ఎర్రోళ్ల రాజేష్, గగ్గూరి తిరుపతి, బోడెంకి మనోజ్, బద్ది సంజయ్, రాజన్న, బోడెంకి రాజేష్, చిక్కాల సత్తయ్య లు పాల్గొన్నారు.

# టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-21 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 3 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ సంచాలకులు టెక్నికల్ కోర్స్ పరీక్షలు జనవరి 2025 సంబంధించి లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గుర్తించబడిన కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 7వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లోయర్ గ్రేట్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేట్ టెక్నికల్ పరీక్ష లేదా దీనికి సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత ట్రేడ్ లో హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు. డిసెంబర్ 3,2024 లోగా దరఖాస్తు చేసుకుని అట్టి డౌన్ లోడ్ చేసిన సమాచారము సంబంధించిన ఫారం లు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగన్వాడి సెంటర్లు తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్..





రాయికల్ నవంబర్ 21(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలంలోని మహితపూర్ అంగన్ వాడి సెంటర్ నుజిల్లాకలెక్టర్బి.సత్యప్రసాద్ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ తెలుసు రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా అని తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టిక ఆహారం మరియు బాలామృతం ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే పౌష్టికహారం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నర్సరీ ని సందర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, పూల మొక్కలు పెంచాలని కలెక్టర్ సూచించారు.. కలెక్టర్ వెంట, ఆర్డీవో మధు సుధన్ , ఏఇ ప్రేమ, అబ్దుల్ రహమాన్, తహసిల్దార్ ఖయ్యూం, ఎంపీఓ సుష్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు



**-తెలంగాణ ముదిరాజ్ మహాసభల జెండా - ఆవిష్కరించినమండలఅధ్యక్షులు ఉల్లెంగుల సాయి కుమార్ ముదిరాజ్**

తొగుట, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం తొగుటలో తెలంగాణ ముదిరాజు మహాసభల మండల అధ్యక్షులు, ఉల్లెంగుల సాయికుమార్ ముదిరాజ్ గురువారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మత్స్య సంపదను పెంపొందించాల్సిన బాధ్యత ముదిరాజు కులస్తులందరిపై ఉందని గుర్తు చేశారు, ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుండి బీసీ ఏ వర్గీకరణకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందనారు. మత్స్య కార్మికులకు చెరువులలో చేపలు పట్టుకునేందుకు వీలుగా రాయితీపై వలలు, ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీల్స్ వెహికల్స్ ని తెప్పలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు బర్రెంకల మల్లేష్ ముదిరాజ్, బర్రెంకల స్వామి ముదిరాజ్, చిక్కుడు కరుణాకర్ ముదిరాజ్, లచ్చోళ్ళ గణేష్ ముదిరాజ్, కాళ్ల సజ్జు ముదిరాజ్, బర్రెంకల శ్రీను ముదిరాజ్, చిక్కుడు స్వామి ముదిరాజ్, బర్రెంకల రవి ముదిరాజ్, చిక్కుడు బాలమల్లు ముదిరాజ్, పిట్ల నరేష్ ముదిరాజ్, చిక్కుడు సుధాకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నట్టు భ్రమలో బిఆర్ఎస్ నేతలు!

**- దళితులకు సీఎం చేస్తానని మోసం చేసింది మీరు కాదా?**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):ప్రజా విశ్వాసం కోల్పోయి ఓడిపోయినా.. ఏడాది కాలంగా తామే అధికారంలో ఉన్నట్లు బిఆర్ఎస్ నేతలు భ్రమ పడుతున్నారని, రాష్ట్ర ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి కలిగే విధంగా బిఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని, గత పదేండ్లు అధికారంలో ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, అన్ని వర్గాలకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందితే ప్రజలు ఎందుకు అధికారం ఇవ్వలేదని బిఆర్ఎస్ నేతలు వివరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గురువారం జంగం రమేష్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆదేశాలతో ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను ఏడాదిలోనే అమలు అవుతున్నాయని, రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రజాపాలన కొనసాగిస్తుంటే ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో వ్యతిరేక భావాలు కలిగే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేండ్లు అధికారంలో ఉండి ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తారని దళితులను మోసం చేయలేదా అని నిలదీశారు. మీ పాలనలో ఎంత మంది బీసీలకు, మహిళలకు, మైనార్టీలకు మంత్రి పదవులు ఇచ్చారో రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. వచ్చే ఏడాది నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం కాబోతుందని, అర్హులకు రేషన్ కార్డులు అందుతాయని తెలిపారు. దీనిపై ఎలాంటి అపోహలు లేవని ఆయన అన్నారు.

# బాధిత కుటుబానికి సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేసిన కౌన్సిలర్



దుబ్బాక ప్రతినిధి,నవంబర్21(తెలంగాణ పత్రిక)దుబ్బాక మున్సిపల్ పరిధి లోని చెల్లాపూర్ రెండవ వార్డ్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రెండవ వార్డ్ లో కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి- సంజీవరెడ్డి వార్డ్ కు చెందిన బాధితుడు పోన్నబోయిన శ్రీనివాస్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం చాలాఉపయోగకరంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ నాయకులు ఒగ్గు రాములు తదిరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..



రాయికల్ నవంబర్ 21(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం రామోజీపేట్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని పెద్దమ్మ తల్లికీ ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తల్లిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి , నారాయణ ,మోహన్ రెడ్డి, రాజేశ్వర్ రావు , కిరణ్, సుధీర్ ,హరీష్ రావు, శేఖర్ రెడ్డి , రాజు ,రాములు రవి ,గంగారెడ్డి మహేందర్ గౌడ్, రమేష్ మహిపాల్ రెడ్డి,రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు...

# దొంగనే దొంగ దొంగ అని అరవడం ఏంటి..?





**-మిర్యాలగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్స్ ప్లకార్డులతో నిరసన**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 21: మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుంచి బైకాట్ చేసి బయటికి వచ్చి నిరసన చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ ప్రస్తుతం ఉన్న మున్సిపల్ చైర్మన్ గత 15 సంవత్సరాలుగా మున్సిపల్ కజనా దోచుకొని ఎన్నో అవినీతి పనులు చేసి ఈరోజు డ్రామాలు ఆడుతున్నారు అంటూ విమర్శలు... దొంగనే, దొంగ దొంగ అని అరవడం ఏంటి అని ప్రశ్నించారు తానే అక్రమ కట్టడాలకు పాల్పడి తానే గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్లు తింటూ ఇప్పుడు ఆర్టిఐ లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ కండువా మార్చి మరల దొచ్చుకోవాలి అని చూస్తున్న చైర్మన్ కి కాంగ్రెస్ పార్టీలో బహిష్కరించడంతో కొత్త డ్రామాని తెరపైకి తెచ్చి ప్రజలను,అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని అన్నారు.చైర్మన్ కమిషన్లు కావాలన్న ప్రతీ సారి ఇలా మున్సిపల్ కాంప్లెక్స్ లో టెండర్స్ అంటూ షాప్స్ వారిని బ్లాక్ మెయిల్ చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం చైర్మన్ కు ఎన్నో సంవత్సరాల నుంచి అనుభవం అని అన్నారు.ఇలాంటి అవినీతి పరులను మా కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వము అంటూ నినాదాలు చేసారు.ష్ఘ

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయి



తొగుట, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బోయిని కిషన్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై ఇటీవల మరణించారు. బాధిత కుటుంబానికి తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయి ముదిరాజు గురువారం పరామర్శించి యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల కృష్ణ, వెంకట్, చిక్కుడు గోపాల్, ప్రశాంత్, స్వామి, భర్రె%శీ%కల స్వామి. యాదయ్య, బోయిని భాలరాజ్, చెరుకు నరేష్ రెడ్డి, వంగ కనకయ్య, దూలం నవీన్, రాములు, లింగాల దర్గయ్య, చంద్రయ్య బర్రెంకల మల్లయ్య, శ్రీను, రవి, భాల రాజు, గొడుగు వెంకట్, గుడిసె బాబు, గంద్యాల అంజనేయులు, చిక్కుడు కర్ణకర్, సుధాకర్, స్వామి, యాదయ్య, కనకయ్య, శ్రీకాంత్ గ్రామస్తులు యువకులు పాలోన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాయికల్ నవంబర్ 21(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం వీరాపూర్ ఫ్యాక్స్ మరియు ఐకెపి సెంటర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ బి .సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి సెంటర్ వారిగా సెంటర్లలో ట్యాబ్ డాటా ఎంట్రీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల కొనుగోలు ప్రక్రియని ట్యాబ్ డేటా ఎంట్రీ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డివో మధు సూదన్, తహసిల్దార్ ఖయ్యూం ,సివిల్ సప్లై, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్**



-వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్

రాయికల్నవంబర్21(తెలంగాణప్రతిక):లయన్స్క్లబ్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 134 మందికి కంటి పరీక్షలు చేయగా 44 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెల్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 1983 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ డీసీ మ్యాకల రమేష్, రేకుర్తి హాస్పిటల్ వైద్యులు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు ఎద్దండి దివాకర్,బొడుగం అంజిరెడ్డి,సాంబారు శ్రీనివాస్,బెక్కం తిరుపతి,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,ప్రణయ్,యువకులు రాజేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**-ఏఐఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి**

నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)గురువారం నాడు ఏఐఎఫ్ డి స్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట ఓంకార్ భవన్ లో ఏ ఐ ఫ్ డి ఎస్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి గడ్డం నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లే మురళి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో మరియు వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది. విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు.విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు.అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. బాసర త్రిపుల్ ఐటీ విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అనంతరంఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున,రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతు..రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగ%శీ%పై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, ఏ ఐ కె ఫ్ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ నాగెల్లి కొమురయ్య కమిటి సభ్యులు కల్లెపలి రాకేష్, అజయ్, బన్ని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ




సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 21:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ .ఎస్. డాక్టర్ రజిత సాధారణ ప్రసవా లు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలని చీర్లవంచ మరియు విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మండల వైద్యాధికారులతో వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినారు. మండల ఆరోగ్య ఉప ఆరోగ్య కేంద్రాలలో పని చేసే ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీల నమోదు కార్యక్రమంలో ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి, ఐ రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయవలసిందిగా సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేటట్లు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సూచించినారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ,రక్తపోటు, మధుమేహం, క్యాన్సరు( రొమ్ము క్యాన్సరు, నోటి క్యాన్సరు, గర్భాశయ కాన్సర్లను) గుర్తించి, ఆరోగ్య సేవలు అందించి,వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయవలసిందిగా సూచించినారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, డాక్టర్ అనిత విలాసాగర్, చీర్లవంచ డాక్టర్ రామకృష్ణ,ఏఎన్ఎంలు, ఆశాలు, సిహెచ్ఓ సత్యనారాయణ, డిడిఎం కార్తీక్ పాల్గొన్నారు.

# రాయికల్ మండలలోని నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులను బ్రిడ్జి డ్రైనేజీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




రాయికల్ నవంబర్ 21(తెలంగాణ ప్రతిక)రాయికల్ మండల లోని మహితపూర్ గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా 25 లక్షల మంజూరైన సీసీ రోడ్డు డ్రైనేజీ పూర్తి చేసిన పనులను గురువారం రోజున అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే మహితాపూర్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం 20 లక్షల నిధుల ద్వారా చేపడుతున్న అంగన్ వాడి సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఇటిక్యాల నుంచి రామారావు పల్లి బ్రిడ్జి మరియు ఇటిక్యాల గ్రామం నుండి భూపతిపూర్ ఎక్స్ రోడ్ మూటపల్లి ఇటిక్యాల మీదుగా వెళుతున్న రోడ్డు మరియు మార్గమధ్యంలో 9 కోట్ల వ్యయంతో నిర్మాణం అవుతున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో బ్రిడ్జి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో, ఆర్డీవో, మధు సుధన్, ఈ ప్రేమ అబ్దుల్ రెహమాన్ , తహసిల్దార్ ఖయ్యూం , ఎంపిడివో సుష్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో మద్యానికి బానిసై ఆత్మహత్య



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21నిజామాబాద్ నగరంలో మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఒకటోటౌన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచమ్మగల్లికి చెందిన నరేశ్(40) మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో బుధవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలలు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైన్స్ పై పట్టు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ గ్రామీణ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు సరైన సైన్స్ కిట్ లేకపోవడం వల్ల సైన్స్ సబ్జెక్ట్ లో వెనుకబడి పోతుంటారని అందువల్ల వారిలోని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సూర్య చంద్ర ప్యాలెస్ హైస్కూల్ లో గురువారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న 52వ రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని మరియు 12వ ఇన్స్పిరేషన్ అవార్డుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ సైన్స్ అంటే నిజం అని ఇది జీవితంలో చాలా ముఖ్యమైనదని అన్నారు. చాల సంవత్సరాల ముందు నుంచే విద్యా పరంగా వనపర్తి ముందు ఉంటుందని, పాలిటెక్నిక్ కళాశాల, పి.జి కళాశాల తదితర కళాశాలలు ఇక్కడ ఉన్నాయని ఇలాంటి ప్రాంతంలో వైజ్ఞానిక పరంగా కూడా ముందు ఉంచాడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆకర్షితులను చేయడానికి జిల్లా యంత్రాంగం నుండి అన్ని పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో సైతం వైజ్ఞానిక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించబడిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని, స్ఫూర్తి పొంది భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్ వంటి గొప్ప కళాశాలల్లో సీట్లు సంపాదించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ నేటి నుంచి 3 రోజుల పాటు సైన్స్ ఫెయిర్ తో పాటు కేంద్ర ప్రభుత్వ 12 వ ఇన్స్పిరేషన్ అవార్డు కార్యక్రమం నిర్వహించడం.జరుగుతుందన్నారుజూనియర్ స్థాయిలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులు, సీనియర్ స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనే ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారిని డిసెంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలకు పంపడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే ఇన్స్పిరేషన్ అవార్డుల్లో మొదటిస్థానం పొందిన వారికి స్కాలర్ షిప్ సైతం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రపంచం ఇంత వేగంగా అభివృద్ధి సాధించడానికి కారణం విజ్ఞాన శాస్త్రం అభివృద్దే అని , వనపర్తి జిల్లాలోని విద్యార్థులను విజ్ఞాన శాస్త్ర పరంగా అభివృద్ధి సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యాబుద్దులు బాగా నేర్పించి ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా ఉపాద్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. వనపర్తి జిల్లాకు ఉన్న విద్యాపర్తి జిల్లా పేరును మరింత బలోపేతం చేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యా అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న చలిగాలులు..



తెలుగు రాష్ట్రాల్లో అసాధారణంగా చలిగాలులు వీస్తున్నందున ఉష్ణోగ్రతలు తగ్గుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ఉష్ణోగ్రతలు భయంకరమైన కనిష్ట స్థాయికి చేరుకోవడంతో తెల్లవారుజామున చాలా మందికి వణుకు పుట్టించే అనుభవంగా మారింది.పాడేరు ఏజెన్సీలో ఈరోజు చలి 9 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.ఈ శీతాకాలంలో ఒకే-అంకెల ఉష్ణోగ్రతల మొదటి ఉదాహరణగా గుర్తించడం జరిగింది. మినుములూరులో అదే శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అధికారులు గుర్తించారు. కాగా, పాడేరులో 12 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదైంది.ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నందున, చలి తరంగం వెచ్చదనం కోసం చల్లటి మంటలను నిర్మించడానికి స్థానికులను నడిపించేంత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాలలో పరిస్థితులు మరింత దిగజారిపోతాయనే ఆందోళనలు ఎక్కువగా ఉన్నాయి.

# 24 వ మండల పూజలో 08వ రోజు మహా అన్నదాన కార్యక్రమం




నర్సంపేట నవంబర్ 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు ఈరోజు గురు వారం 21నవంబర్ 2024 శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో దాతలుగా ఎనిమిదో రోజు వనమాల చంద్రప్రకాష్ కవిత పెళ్లిరోజు అమెరికా నివాసితులు శ్రీరామేశ్వరయ్య అల్లుడు కూతురు, దొడ్డ రమేష్ రమాదేవి జన్మదిన సందర్భంగా పోలపెల్లి రాహుల్ రూప పెళ్లిరోజు, కీర్తిశేషులు తంగళ్ళపెల్లి సంపత్ కుమార్ తిరుమల దేవి దంపతుల కుమార్తె వైష్ణవి జన్మదిన సందర్భం లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడమట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహానదం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, శ్రీరాం కిరణ్ బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు శ్రీరాముల కార్తీక్, భరత్ స్వామి కాట రఘు స్వామి రాజేంద్రప్రసాద్ రెడ్డి స్వామి బేతం అఖిల్ స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము, శ్రీధర్, మఠ్రి రాజు మాలదార స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల,నవంబర్ 21(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)జగిత్యాల పట్టణ గల్ఫ్ గంగపుత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమం లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే కి చేపలు అందజేసిన గంగ పుత్ర సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగాపుత్ర సంఘం అధ్యక్షులు తిరుపతి,కౌన్సిలర్ జుంభర్తీ రాజ్ కుమార్,ఎఫ్ ఏస్ సి డైరెక్టర్ ఆరుముళ్ళపవన్ ,నాచుపల్లి రెడ్డి,మాజీ ఎంపీటీసీ తురగ రాజీ రెడ్డి,ఎఫ్ ఏస్ సి సంఘం అద్యక్షులు గుమ్మల అంజయ్య,శ్రీనివాస్,సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో దొంగల హల్చల్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 21నిజామాబాద్ నగరంలో బుధవారం రాత్రి దొంగలు హల్చల్ చేశారు. నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మి నగర్లో ఓ ఇంట్లో చోరీ చేశారు. తాళం వేసి ఉండడానికి గమనించిన దొంగలు లోనికి చొరబడి ఐదున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కాగా దొంగలు కాలనీలో తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.

# విద్యార్థి దశ నుండే శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



విద్యార్థి దశ నుండే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక మరియు వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తొర్రూరు ఎస్ఐ ఉపేందర్ లు అన్నారు.జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను గురువారం పట్టణ కేంద్రంలోని హైస్కూల్ లో నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల నుండి 19 టీంలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య సమన్వయంతో నిర్వహించారు. అనంతరం విజేతులకు బహుమతులు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి ఒక్కరు కూడా చెకుముకి రాయి లాగా తారాజువ్వలను వెదజల్లుతూ చీకటిని తొలగించుకుని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం వైపు అడుగులు వేయాలని అందుకు అక్షరమే సరైన ఆయుధమని అన్నారు.ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ సైన్స్ లేనిది ఈ సమాజం లేదని విద్యార్థి మీ దశ నుండే వివేచన వివక్షనన్ను పెంపొందించుకోవాలని కోరారు. ప్రభుత్వ విభాగంలో తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో కేజీబీవీ, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో జడ్పీహెచ్ఎస్ కంఠాయపాలెం, ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ తొర్రూరు, రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానంలో టీఎస్ ఎంఎస్ మోడల్ స్కూల్ గుర్తురు, ద్వితీయ స్థానంలో సోషల్ వెల్ఫేర్,ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో వికాస్ హై స్కూల్, ద్వితీయ స్థానంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.ఇందులో ప్రథమ స్థానంలో గెలుపొందిన టీమ్ లు ఈనెల 28న జిల్లా స్థాయి మహబూబాబాద్ లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొననున్నట్లు పాల్గొంటారని తెలిపారు. మెమొంటోలను జెవివి మాజీ మండల అధ్యక్షులు కీ.శే కొల్లవజుల చంద్ర శేఖర్ జ్ఞాపకార్థం వారి తండ్రి రాధాకృష్ణమూర్తి అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు లక్ష్మీనారాయణ, శనిగరం వీరస్వామి,జెవివి జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుందర్ , చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, కోశాధికారి ఎద్దు వెంకన్న, బాధ్యులు జ్యోతి, రేణుకా దేవి, లింగమూర్తి, బ్రహ్మానందరెడ్డి, కొండం జనార్ధన్,ప్రేమలత, చంద్రమౌళి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి శాఖ నిధులు నేలపాలు!

- రోడ్డు నిర్మాణం కాంట్రాక్టుల కమిషన్ కోసమా ?
- కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము కాంట్రాక్టర్ పాలా !
- జన సంచరం లేనీ చోటా నిధులు వినియోగమా ?
- ప్రభుత్వ భూములలో భారీగా మట్టి దొంగలింపు !
- ప్రజా ప్రతినిధులకు దాసోహం పడుతున్న యంత్రాంగం ?
- దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నట్టుగా ఉన్న శాఖ తీరు !





**అశ్వారావుపేట ఆర్సీ నవంబర్ 21(తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోనీ ఆర్ అండ్ బి శాఖ పనితీరుమరింత దుర్భర పరిస్థితిగా మారింది.కోట్లు రూపాయల పనులు జరుగుతున్న పనుల పర్యవేక్షణలో ఆయా శాఖకు సంబంధించిన ఏ ఒక్క అధికారి సైతం కనపడిన దాఖలాలు ఉండవు. కాంట్రాక్టర్లు తమకు నచ్చిన రీతిలో పనులు జరిపిస్తున్న సందర్భంలో అధికారులు సైతం వారికి అన్ని రకాలుగా సహకారాలు అందిస్తూ ప్రభుత్వ సొమ్మును మింగేసిన పట్టించుకున్న పరిస్థితి కనుమరుగవుతుంది. ఆవాసాలు లేని ప్రదేశాలలో కోట్ల రూపాయలను వినియోగించి ఆర్ఎంబి శాఖ రోడ్లు నిర్మాణం జరుగుతున్న ఘటనల్లో అనేక విమర్శలు చోటు చేసుకుంటున్నాయి కేవలం కాంట్రాక్టుల కోసమా లేక ప్రభుత్వ సొమ్ము నేలపాలు కోసమా దీనికి కాంట్రాక్టర్లు ప్రభుత్వ భూములలో భారీ స్థాయి యంత్రాలతో మట్టితోవకాలు జరిపిస్తున్న అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోని పరిస్థితి కనుమరుగయింది నిజానికి ఏ పనులు జరిపించిన అధికారుల సమన్వయం లోపం కనిపిస్తుందని మండలంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి అశ్వరావుపేట పట్టణంలోని భీముడు గూడెం గ్రామ సమీపంలో సుమారు కోటి 80 లక్షల రూపాయలతో 1. 30 కిలోమీటర్ల పొడవునా రోడ్డు నిర్మాణం కొనసాగుతుంది ఇటువంటి రోడ్డు నిర్మాణాన్ని ఆర్ఎంబి శాఖ నిధుల నుండి వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది కానీ ఇటువంటి రోడ్డు నిర్మాణం వల్ల కేవలం కొందరు బడా బాబుల వారి సొలోభావాల కోసమే పోస్తున్నారని వాదన.రోడ్డు నిర్మాణంలో కీలక నాయకులా హస్తంమండల పరిధిలోని భీముడు గూడెం సమీపంలో ఆర్ఎంబి శాఖ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు ఇరువైపులా భారీ పామాయిల్ పంట సాగు కొనసాగుతుంది ఇటువంటి పంటల యాజమాన్యం రాజకీయ నాయకులు కావడం పంట రవాణా సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే కోట్ల రూపాయల నిధులను అట్టు ప్రదేశంలో వినియోగించడం జరుగుతుందని భారీ స్థాయిలో



విమర్శలు ఉన్నాయి దీని వెనక గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆధిపత్యం చెలాయించిన కొందరు నాయకులే మరల కాంగ్రెస్ పార్టీలో కండవా కదుపుకొని ఇటువంటి పనులను కొనసాగిస్తున్నారని భారీ స్థాయిలో విమర్శలు ఉన్నాయిప్రభుత్వ భూముల నుండి భారీగా మట్టి తరలింపు భీముడు గూడెం సమీపంలో ఆర్ఎంపీ శాఖకు సంబంధించిన రోడ్డు నిర్మాణానికి కొందరు కాంట్రాక్టర్లు ప్రభుత్వ భూమిలోని అక్రమంగా భారీ స్థాయిలో జెసిపి యంత్రాలతో మట్టిని లారీలు ద్వారా తరలిస్తున్న అధికార యంత్రంగా మాత్రం మౌనంగా వహించటం అనేక అనుమానాలకు దారితీస్తుంది సామాన్యుడు మట్టి అవసరాలకు అనుమతులు కోసం మైనింగ్ శాఖ రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ వంటి ఆయా కార్యాలయాలు చుట్టూ ప్రదక్షణలు చేసిన ఫలితం మాత్రం శూన్యం బడా బాబులు మాత్రం ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని విమర్శలు లేకపోలేదు.

పేట మండలంలో ఆర్ అండ్ బి అధికారులు నీల్నియోజకవర్గ కేంద్ర బిందువైన అశ్వరావుపేట దమ్మపేట మండలాలకి ఆర్అండ్ బి శాఖలో అధికారులు లేకపోవడం తో లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులు నాశరకంగా నిర్మించడం జరుగుతుంది పట్టణంలోని కేవలం గ్యాంగ్ మేనులతో పనులు కొనసాగించటం దురదృష్టకరంగా మారింది రెండు మండలాలకి వర్క్ ఇన్స్పెక్టర్ గాని మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కానీ లేకపోవడం దురదృష్టకరం అశ్వరావుపేట వర్గంలోని దమ్మపేట అన్నపరెడ్డి పల్లి ప్రైవేటు వ్యక్తుల ద్వారా వివిధ పనులు కొనసాగించటం జరుగుతుందే తప్ప అధికారులు నియమించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అశ్వరావుపేట పట్టణంలో ఓ రిటైర్మెంట్ అయిన అధికారి చేత పనులను కొనసాగించటం పట్టణంలోని పలు అనుమానాలను చోటు చేసుకుంటుంది కొందరు కాంట్రాక్టర్లకు ఆ అధికారి అతి సన్నిహి తంగా మెలగడం వల్ల పనుల్లో నాణ్యత లోపిస్తుందని దీనివల్ల కాంట్రాక్టర్లు ముడుపులు చెల్లించడంతో పనులు నాసరక నిర్మాణం కొనసాగుతుందని పట్టణమంతా కూడా వస్తుందిఅయినా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఆర్ఎంపీ శాఖలో జరుగుతున్న అక్రమాలు మరియు నిర్వాస పాఠశాలలో రోడ్డు నిర్మాణాలు ఎందుకు కొనసాగిస్తున్నారు తెలియని పరిస్థితిలో అశ్వరావుపేట పట్టణం ప్రజలు ఉన్నారని పట్టణంలో 30 పంచాయతీలలో రోడ్లు లేక అనేక ఇబ్బందులు గురవుతున్న కోట్ల రూపాయల ఆర్ అండ్ బి శాఖ నిధులను నేలపాలు చేస్తున్నారని ఇటువంటి పనులను ప్రభుత్వం పర్యవేక్షించాలని పట్టణం వాసులు కోరుకుంటున్నారు

# ప్రజాపాలనలో ప్రజా సమస్యల పరిష్కారం

- రేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా సమస్యల ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ సింగారంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ పథకాల ప్రచార రథంను గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం సృష్టించిన సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. మొదటి నెలలోనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత గృహ విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, వరుసగా రైతు రుణమాఫీ లను చేశారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఆలస్యం అవుతుందని ప్రజలు భావిస్తున్నారని, కానీ గత ప్రభుత్వం చేసిన అనవసర అప్పులతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక మొత్తంలో వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీ ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్యాకేజీలు ఇచ్చామని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు చెప్పుకుంటున్నారని, గత ఏడాదిగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకులకు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు అర్థమయ్యాయన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా నర్సారెడ్డి తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారంతో పాటు మరింత అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా వరంగల్, వేములవాడ అభివృద్ధికి సీఎం



రేవంత్ రెడ్డి ప్రణాళికలు ప్రకటించి పనులు ప్రారంభించారని, గజ్వేల్లో కూడా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న పథకాలను సాంస్కృతిక సారధి కళాకారులతో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు నర్సింహారెడ్డి, వహీద్, యాదయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు సమీర్, లక్ష్మారెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, జంగం రమేశ్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, జహీర్, అస్గర్, గుంటుక శీను, కొడకండ్ల బాలు, డప్పు గణేష్ గ్రామ అధ్యక్షుడు రాములు, రమేష్ రుద్రారం సత్యనారాయణ, లష్కర్ సత్తయ్య, గోపాల్ రెడ్డి, నర్సింలు, సాంస్కృతిక సారధి కళాకారులు శ్యామ్, రవి, ప్రకాష్, కనకయ్య, బిక్షపతి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కొండగట్టు కళాశాలలోమెకానికల్ ఇంజనీరింగ్ సెకండియర్ చదువుతున్న ఏ హితేష్ మిస్సింగ్



**కోడిమ్యాల నవంబర్ 21. (తెలంగాణ పత్రిక,)**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ కొండగట్టు జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ బిట్ల ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం, తేది. 19-11-2024 వ రోజున సాయంత్రం సుమారు 05.00 గంటల ప్రాంతం వరకు కూడా తప్పిపోయిన విద్యార్థి / ఎ. హితేష్ వయస్సు 19 సంవత్సరాలు అనునతను తన యొక్క హాస్టల్ గదికి రాకపోవడంతో అతడు కాలేజీ నుండి వెళ్లిపోయి ఉంటాడని గమనించిన కేరుటేకర్ గా విధులు నిర్వహిస్తున్న యుగేందర్ ద్వారా విషయం తెలుసుకున్న నేను అట్టి విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలియపరచగా వారు కూడా వారి ఇంటికి రాలేదని వాళ్ళ బంధువుల వద్ద కి వెళ్లరేమో అని కనుక్కున్నా కూడా అతడి ఆచూకీ లభించలేదని తెలుపటంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇస్తున్నానని పేర్కొన్నారు. తప్పిపోయిన వ్యక్తి తెలుపు రంగు కలిగి ఎత్తు అందాజా 5'3" కలిగి ఉంటాడు ఈ ఘటన విషయమై ఫిర్యధు ఇవ్వగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు. హెడ్ కానిస్టేబుల్ . హర్ష, రాజు, ఎస్. హెచ్. ఓ, కొడిమ్యాల కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించుకోవాలి

## మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 21( తెలంగాణ పత్రిక:)** జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి గారు హాజరై టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ టెస్ట్ కు మండలం లోని 12 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు హాజరై విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి పెనుగొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.యశ్వంత్ సాయి,ఐ.భరత్,ఎం.రణ సాత్విక్ లు,తెలుగు మీడియం విభాగం నుండి కల్వల ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.నందిని,ఏ.రక్షిత, బి.సింధు లు,రెసిడెన్షియల్ పాఠశాల విభాగం నుండి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కేసముద్రం విద్యార్థులు బి.వశిష్ఠ,బి.తేజస్విని, కె.దివ్య లు, ప్రయివేటు పాఠశాలల విభాగం నుండి శ్రీ వివేకవర్ధిని పాఠశాల విద్యార్థులు సయ్యద్ అర్షియా, బి.ఓం సాయి,ఎస్. లోకేష్ లు ప్రథమ స్థానం సంపాదించి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం జరిగింది.అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా ప్రజల్లో ఉన్న



మూఢనమ్మకాలను ప్రారదోలాడానికి కృషి చేస్తున్నదని,టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచుకోవడానికి అవకాశం కలుగుతుందని,విద్యార్థులు సైన్స్ పట్ల అవహగన పెంపొందించుకొని ,భావిభారత శాస్త్రవేత్తలు గా మారాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ హై స్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్,మండల శాఖ గౌరవ అధ్యక్షులు గనే యాదగిరి,కోశాధికారి శ్రీ జి.మోహన కృష్ణ ,చెకుముకి జిల్లా కన్వీనర్ ఏ. సురేష్, మండల కన్వీనర్ ఎన్.నర్సింహ రాజు మండల ఉపాధ్యక్షులు బి.విజయ్ చందర్,వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు ఆర్.యాకయ్య,బి.ఉమారాని,ఎం.శ్రీనివాస్, డి.విజయ్ చందర్,ఈ శ్రీనివాస్,టి.వినోద్ రాజు జి.మురళి,జె.సోమయ్య,జి.శ్రీనివాస్,డి.రాధిక ,జె.భవాని లు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి మున్సిపల్ శాఖ సహకరించాలి

**మందమర్రి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):**-పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజల ప్రాణాల రక్షాణ నిమిత్తం కోల్ బెల్ట్ రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీల నిర్మాణానికి మున్సిపల్ అధికారులు సహకరించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, పట్టణ పాత బస్టాండ్ సిరి మెడికల్ షాప్ నుండి సమీకృత దుకాణాల సముదాయం వరకు నిర్మించనున్న డ్రైన్ నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయని, గతంలో పాత సిటీ ప్యాలెస్ హొటల్ నుండి రామన్ కాలనీ వరకు 50 నుండి 55 ఫీట్లు డ్రైనేజీ రోడ్ కోసం కేటాయించారని, ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైనేజీ కొరకు 45 నుండి 48 సీట్ల వరకు రోడ్ కేటాయింపు చూస్తుంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే అని స్పష్టంగా కనిపిస్తుంది,



ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైనేజీ కి సంబంధించిన కొలతలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంథని నియోజక వర్గ ఇంఛార్జ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు మాయ రమేష్, నాయకులు ఆశాది సురేష్, యాదగిరి ప్రసాద్, సిరికొండ సతీష్, బోనగిరి కిరణ్, మహేందర్ లు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం సబ్ డివిజన్ టిడబ్ల్యూజెప వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షులుగా రవీంద్రనాథ్ ఠాగూర్ ఏకగ్రీవంగా



ఏటూరునాగారం నవంబర్ 21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఏటూర్నాగారం సబ్ డివిజన్ టిడబ్ల్యూజెఏ వర్కింగ్ జర్నలిస్టు కమిటీ అ ద్వ ర్యం లో ఏటూరునాగారం సబ్ డివిజన్ నూతన కమిటీ వర్కింగ్ జర్నలిస్టు కమిటీ ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాగా వర్కింగ్ జర్నలిస్టుల అధ్వర్యంలో టి డబ్ల్యూ జేఏ ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో ఎన్నిక ద్వారా ఈ కమిటీని ప్రకటించడం జరిగింది,సబ్ డివిజన్ ఏటూరునాగారం వర్కింగ్ జర్నలిస్టు కమిటీ అధ్యక్షుడుగా భూక్యా రవీంద్రనాథ్ ఠాగూర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి, వెంకటాపూర్ , ను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ప్రకటించారు. ఎన్నిక తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ కమిటీ నిర్ణయాల మేరకు యూనియన్ అభివృద్ధి కోసం మరియు జర్నలిస్టు సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకుధన్యవాదములు తెలుపుతున్నానన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపాల్ గౌడ్ కి పరామర్శ

## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి,నవంబర్21 (తెలంగాణ పత్రిక):**మిరుదొడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ తండ్రి చెన్నై బాలు మల్ల గౌడ్ మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు మిద్దెల



రాజేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ నేరెళ్ల భూమా గౌడ్, అల్వాల తాజీ మాజీ సర్పంచ్ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకారెడ్డి, కిష్టా గౌడ్, నరేష్, నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య





**నంగునూరు, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):** మహిళలను సమర్ధవంతులయిన వ్యాపారవేత్తలుగా తయారు చేయడమే ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య అన్నారు. గురువారం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో యూనియన్ బ్యాంకు ద్వారా మహిళ సంఘాలకు పీఎంఎఫ్ఎంఈ పథకం కింద ఆరు కోట్ల రూపాయల చెక్కులను పంపిణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా అనేక రకాల యూనిట్లని ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్పారు. వ్యక్తిగత రుణాలతో పాటు గ్రూప్ రుణాలను పొంది ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ పథకం కింద గరిష్టంగా రూ.50 లక్షల వరకు వ్యక్తిగత రుణం పొందవచ్చు అన్నారు. ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ సభ్యులతో ఏర్పడిన గ్రూప్ కు రూ.10 కోట్ల వరకు రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. వ్యక్తిగతంగా పొందిన రుణానికి 35 శాతం రాయితీతో గరిష్టంగా రూ.10 లక్షల వరకు, అలాగే గ్రూప్ వారిగా పొందిన రుణానికి గరిష్టంగా మూడు కోట్ల రూపాయల వరకు రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద ఇద్దరికీ మంజూరు ఉత్తర్వులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వికాస్, ఎల్ డి ఎం హరిబాబు, బ్యాంక్ మేనేజర్ అనిల్. నాయకులు దేవులపల్లి యాదగిరి, చక్రపాణి, ఐకెపి ఏపీఎం మహిపాల్, సీసీలు లింగం, సాయిలు, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, బాలకిషన్, ఆయా గ్రామాల వి ఓ ఏలతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు. జరిపించిన మద్దెల పుల్లారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ దిశ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సీనియర్ నాయకులు ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మందలపల్లి ముద్దు బిడ్డ అభివృద్ధి ప్రదాత గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు గారపాటి సూర్యనారాయణ అభిమాని మద్దెల పుల్లారావు ఘనంగా వారి ఇంటి వద్ద వృద్ధులతో కలిసి కేక్ కటింగ్ చేసినారు కేక్ కటింగ్ తరువాత వృద్ధులకు అన్నదానం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినారు తదనంతరం ఆయన మాట్లాడుతూ గారపాటి సూర్యనారాయణ అంటే ఇష్టపడని వ్యక్తి ఉండరు చేతులెత్తి దండం పెట్టని మనిషి ఉండరు ఎందుకంటే చిన్న పెద్ద తేడా లేకుండా పేద సాదా అని తేడా ప్రతి ఒక్కరిని ఎంతో ప్రేమగా ఆత్మీయంగా పలకరించే మంచి మనసు ఉన్న మంచి మనిషి అంతేకాదు ఫీడ్ ద నీడ్ అనే స్వచ్ఛంద సేవ సంస్థ పేరుతో నిరుపేదలకు



ఎంతో మందికి సహాయం చేసి మరియు మందలపల్లి ఉప సర్పంచ్ గా మారు మూల తరతరాలుగా అభివృద్ధికి నోచుకోని మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా పోసి చరిత్ర సృష్టించి ఎన్నడూ జరగని అభివృద్ధి చేసి చూపించిన ఘనత ఒక్క గారపాటి సూర్యనారాయణ కే దక్కుతుంది ఇది నేను అంటున్న మాట కాదు ప్రజలు అనుకుంటున్న మాట ఆయన మాటల మనిషి కాదు చేతల మనిషి అని అంత గొప్ప మనసు ఉన్న ఆయనకు నేను అభిమాని అవటం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు మద్దెల పుల్లారావు. ఈ కార్యక్రమంలో సూర్య అభిమానులు ఆడిమేల్లి సుబ్బారావు ,ఆడిమేల్లి పాండు, నందికొల్ల చినబాబు, బందెల నాని ,తోట గోపి, కనపర్తి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు హాస్పిటల్ భూమి పూజ

**నస్పూర్, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):** మంచిర్యాల జిల్లాలోని ఐబి చౌరస్తాలో గురువారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మాతా శిశు హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖామాత్యులు దామోదర నరసింహులు, రాష్ట్ర ఐటి శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వస్తున్న సందర్భంగా నస్పూర్ మున్సిపాలిటీ రెండవ వార్డ్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ మడిగా మల్లయ్య, వార్డ్ ఇంచార్జ్ భూపతి శ్రీనివాస్, మహిళ నాయకులు శైలజ, కాంగ్రెస్ కార్యకర్తలు ఫైరాల సతీష్, బుద్ధ రాజయ్య, విత్తనాల శ్రీనివాస్, కొమ్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు చేస్తే చర్యలు





**తెలంగాణ పత్రిక నవంబర్ 21ఝరాసంగం,:** బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారిణి లలితకుమారి అన్నారు. గురువారం ఝరాసంగంలోని జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడ పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా 181, 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో అంజమ్మ,డి ఎచ్ ఈ డబ్లూ జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, విశాల, సూపర్ వేజర్స్ అనితాకుమారి,ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చాప పిల్లల పంపిణీ...



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 21( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది,.మండలంలోని కుంటలలో 35-40 ఎం ఎం 2024 -25 సంవత్సరమునకు గాను అన్ని గ్రామ మరియు సొసైటీ పరిధిలో గల 36 చెరువులకు గాను 666900 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీవో ఉదయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ ఎర్రయ్య, ఎం పి ఓ, హరి ప్రసాద్, వ్యవసాయ అధికారి బి వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు రాజు, అశోక్,మరియు జిల్లా మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్ మరియు సిబ్బంది వేణు, ముదిరాజ్ సొసైటీ మండల అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, అశోక్ పాల్గొనడం జరిగినది.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విస్డం విద్యార్థులు...

**రాయికల్ నవంబర్ 21(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పెల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అండర్ 8/10/12 పోటీలలో విస్డం హై స్కూల్ రాయికల్ కి చెందిన విద్యార్థులు 50 మీ పరుగు పందెం మరియు స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో బొమ్మెన లోకేశ్వర్ స్వర్ణం మరియు రజతం, గడ్డం తన్మయ 50మీ మరియు 300 మీ పరుగు పందెం లో కాంస్యం ,చౌడారపు దేవాన్ష్(స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో కాంస్యం ), పెద్దిరెడ్డి హర్షిత్ రెడ్డి (50 మీ పరుగులో కాంస్యం )పతకాలు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, విజ్డం హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ప్రెస్ క్లబ్ జేపీసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ అభినందించి మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు.




# రాజన్న సిరిసిల్ల జిల్లా

## నిమ్మపల్లిలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**కోనరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 21:**రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గురువారం మానుపాటి చంద్రయ్య(55) ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు.కుటుంబ సభ్యుల,గ్రామస్తుల వివరాల ప్రకారం మృతుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నడని ఇంతకు ముందు కూడా చనిపోవడానికి ప్రయత్నం చేశాడని వారు తెలిపారు. అనారోగ్య పరిస్థితి వల్లే భాధ తట్టుకోలేక ఉరి వేసుకొని మృతి చెంది ఉంటడని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తెలిపారు.పోలీసులకు సమాచారం ఇవ్వండంతో ఘటన స్థలానికి చేరుకొని మృతి గల కారణాలు అడిగి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.పంచినమా అనంతరం



పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా అస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మి, కొడుకులు రాజు, శేఖర్, కూతురు రాజమణి లు ఉన్నారు

# కోర్టు అనుమతివ్వడం హర్షదాయకం తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి : నవంబర్ 19. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.తుంగతుర్తి మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం యందు గురువారం రోజున తాటికొండ సీతయ్య, ఎక్స్.ఎంపీపీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు. బుధవారం రోజున మహబూబాబాద్ లో జరగాల్సిన బిఆర్ఎస్ మహా ధర్నా కు హైకోర్టు అనుమతివ్వడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం కుట్ర చేసి మహాధర్నా జరుగ కుండా చేయాలని చూసినప్పటికీ కోర్టు అనుకూలంగా తీర్పివ్వడం ప్రభుత్వానికి ఎదురు దెబ్బ అని అన్నారు.



# భారత రాష్ట్రపతికి అభినందనలు తెలిపిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)**భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము ను బేగంపేట విమానాశ్రయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేసిన తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,



# ఎన్నికల అధికారులుగా బిజెపి సీనియర్ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 21( తెలంగాణ పత్రిక)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి డివిజన్ల ఎన్నికల అధికారులుగా కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్నికల అధికారిగా మారినేని ఫణిందర్నుకూకట్పల్లి డివిజన్ ఎన్నికల అధికారులుగా బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహంకాళి లక్ష్మణు లు మల్కాజిగిరి డివిజన్ఎన్నికల అధికారిగా గొరిగ కృష్ణ ను నియమించారు



# పాన్ గల్: తెలంగాణ పత్రికను విడుదల చేసిన ఎస్సై శ్రీనివాస్ ఎమ్మార్వో సత్యనారాయణ రెడ్డి








తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం రిపోర్టర్ ప్రతినిధి:పాన్ గల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నాగరాజ్ ఆధ్వర్యంలో వేరువేరుగా తెలంగాణ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త పత్రికలు పనిచేయాలని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయాలని సూచించారు. వనపర్తి జిల్లా ఇన్చార్జి రంజిత్, మండల మండల్ రిపోర్టర్ కురుమూర్తి కొల్లాపూర్ మండల్ రిపోర్టర్ సాయిబాబా పాల్గొన్నారు

# మహిళల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన.. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 21:**సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళల శక్తి కార్యక్రమం కింద వివిధ రకాల సహకారాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.గురువారం ఆమె అనుముల మండలం హాలియాలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళ శక్తి క్యాంటీన్ ను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళల శక్తి కార్యక్రమాల లో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి క్యాంటీన్లు బ్యాక్, సోలార్ పవర్ జనరేషన్, ఉచిత బస్సు ,మొబైల్ ఫిష్ అవుట్ లెట్లు ,మిల్క్ పార్లర్లు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నమని తెలిపారు.మహిళా సంఘాలలో ఇప్పటివరకు చేరని సభ్యులను గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.మహిళా సంఘాల సభ్యులు ఎవరైనా సహాజ మరణం పొందినట్లయితే రెండు లక్షల జీవిత భీమా,ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు,అంగ వైకల్యం కలిగితే 5 లక్షల రూపాయల బీమా సౌకర్యానికి కలుగజేస్తున్నదని తెలిపారు.ఈ సంవత్సరం జిల్లాలో బ్యాంకు లింకేజీ కింద 1500 కోట్ల రూపాయల రుణాలు ఇప్పించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సంబరాలలో భాగంగా గ్రామాలలో తెలంగాణ సంబరాలు కింద మండలం పరిధిలో మండల సమాఖ్య సమావేశాలను ఈ నెల18 న పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రామాలలో గ్రామ సమాఖ్యా సమావేశాలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆమె తెలిపారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే మొదటిసారిగా హాలియాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడం సంతోషమని,వీరిని ఆదర్శంగా తీసుకొని ఇతర ప్రాంతాలు, మహిళలు కూడా అభివృద్ధి చెందే విధంగా పనిచేసే మంచి లాభాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం మహిళలకు సంబంధించిన అమలు



చేసే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూగతంలో మహిళలకు 800 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మాత్రమేఇవ్వగా, ఇప్పుడు 1500 కోట్లు ప్రభుత్వం ఇవ్వనున్నదని తెలిపారు.మున్సిపల్ చైర్మన్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెక్ ముఖికి మల్యాల విద్యార్థులు ఎంపిక



**వేములవాడ.తెలంగాణ పత్రిక. నవంబర్ 21**. చెకిముకి సైన్స్ 2024 సంబరాల లో భాగంగా , జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో , మండల స్థాయి చెకిముఖి సైన్స్ 2024 టాలెంట్ టెస్ట్ గురువారం నిర్వహించడం జరిగింది. చందుర్తి మండలం మల్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపి జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు.విద్యార్థులు , బండారి హర్షిణి(10వ), పులి కీర్తన (9వ ), మహిదీక్షిత( 8వ ) లు ఎంపికయ్యారు వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థి, విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమం

## జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల,నవంబర్ 21(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో వచ్చే డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ క్రీడా పోటీలను గురువారం మధ్యాహ్నం 12-30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దివ్యంగులు అందరిలా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.సమాజంలో అందరితోపాటూ దివ్యంగులు సమానమేనని, ప్రభుత్వం అందగా ఉంటుందన్నారు.తాను రాజకీయాలలోకి రాకముందే రోటరీ క్లబ్ ఆఫీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు తెలిపారు. బ్యాటరీ సైకిల్స్,కృత్రిమ కాలు,చేతు అవయవాలు అందజేయటం జరిగిందని వివరించారు.డబల్ బెడ్ రూం ఇండ్ల లో 5 శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేయటం జరిగిందనీ.



ఇంకా పొందని దివ్యంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ క్రీడలకు సంబందించి ముగింపు సంబరాల్లో తన వంతుగా విజేతలకు బహుమతులందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యంగుల సంక్షేమ అధికారి డా.నరేష్, కౌన్సిలర్ చుక్క నవీన్, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మి రాం నాయక్, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, డి వై ఎస్ ఓ రవి కుమార్, జిల్క బాలల సంరక్షణ అధికారి హరీష్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గొడిసెల గంగాధర్, దివ్యంగా సంఘ నాయకులు లంకదాసరి శ్రీనివాస్, జాన్సన్, సత్యనారాయణ, వ్యక్తిత్వ వికాశం నిపుణుడు అజీజ్, శ్రవణ్, బాబా,

# ప్రశాంతంగా చెకుముకి టాలెంట్ టెస్ట్..

## జిల్లా స్థాయికి ఎంపికైన ప్రతిభావంతులు..

( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి నవంబర్ 21:జన విజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ గురువారం స్థానిక హైస్కూల్లో నిర్వహించారు. ఇనుగుర్తి,కోమటిపలి ,,చిన్న ముప్పారం ఉన్నత పాఠశాలల,బాలికల గురుకులం 8 9 10 తరగతిలో బాల-బాలికలు టెస్టులో పాల్గొన్నారు. ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి టెస్ట్ పోటీల కుఇనుగుర్తి హైస్కూల్ నుంచి వి. కార్తీక్, ఎ. అక్షయ, జి. సాయి చందన, ఇనుగుర్తి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు బి. హిందు, ఎన్. వర్షిత, ఎస్, శృతి లు ఎంపికైనట్లు జేవీవీ ప్రతినిధులు ప్రకటించారు. వీరికి ఎంఈఓ రూపరాణి బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో జేవీవీ మండల కమిటీ గౌరవ అధ్యక్షులు గంజి వీరేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు



ఆది చందు,యాకయ్య, ఎం. ప్రవీణ్ కుమార్, చెకుముకి కన్వీనర్చంద్రమోహన్,రజినీకాంత్,ఉపాధ్యాయులు ఎల్సు గొండ మధుకర్,గుండ్రపెల్లి రవీందర్, తదితర పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించిన పాఠశాలల యజమాన్యాలు

**తుంగతుర్తి : నవంబర్ 21. తెలంగాణ పత్రిక ప్రతినిధి:**తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున జడ్పీ.హెచ్.ఎస్. బాలుర పాఠశాల యందు చెకుముకి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షకు అన్ని యజమాన్యాల పాఠశాలలు 17 గ్రూపులు పాల్గొన్నారు. వీరిలో 1. రెసిడెన్షియల్ విభాగంలో 1, టీ.జీ.ఆర్.ఎస్ ( బాయ్స్ ).వెలుగు పల్లి రోడ్డు ( ప్రథమ ). 2. టీ.జి. ఎస్. డబ్ల్యూ.ఆర్. ఎస్ ( గర్ల్స్ ) నాగారం రోడ్డు ( ద్వితీయ ) 2, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ( ఇంగ్లీష్ మీడియం ) 1. జడ్పీ.హెచ్.ఎస్ ( గర్ల్స్ ) తుంగతుర్తి ( ప్రథమ ) 2. జెడ్పి.హెచ్.ఎస్. గొట్టిపర్తి ( ద్వితీయ ) 3, ప్రభుత్వ పాఠశాలల ( తెలుగు మీడియం ) విభాగంలో 1. జడ్పీ.హెచ్.ఎస్.అన్నారం ( ప్రథమ ) 2. జెడ్పి.హెచ్. ఎస్. వెంపటి. ( ద్వితీయ ) 4, ప్రైవేటు విభాగంలో 1. విద్యా భారతి ఉన్నత



పాఠశాల ( ప్రథమ ) స్థానంలో సంపాదించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏం. ఈ.ఓ లింగయ్య, జెడ్పి .హెచ్.ఎస్. తుంగతుర్తి ప్రధానోపాధ్యాయులు, చెకుముకి కన్వీనర్ ఎడ్ల. గోపయ్య, మరియు వివిధ పాఠశాలలోనీ ఉపాధ్యాయులు, ఇతరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో ఇంట్లో వస్తువులు దగ్ధం

## -సూమారు రూ. 45 వేల రూపాయలు మూడు క్వింటాళ్ల బియ్యం దగ్ధం

**చిన్న శంకరంపేట నవంబర్ 21 తెలంగాణ పత్రిక:** మండల కేంద్రమైన చిన్న శంకరంపేట ఖాజాపూర్ గ్రామంలో గురువారం షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైందన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖాజాపూర్ గ్రామానికి చెందిన కుంట సాయిని యాదమ్మ ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో వస్తువులు దగ్ధమయ్యాయి. యాదమ్మ స్థానికంగా ఉన్న కావేరి ఐరన్ పరిశ్రమలో రోజువారీగా కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంది. రోజువారి మాదిరిగానే ఉదయం ఎనిమిది గంటలకు ఇంటికి తాళం వేసి కంపెనీలో పనికి వెళ్ళింది. మధ్యాహ్నం సమయంలో షార్ట్ సర్క్యూట్ తో పొగలు మంటలు లేవడంతో గల్లీలో ఉన్న స్థానికులు తలుపులు పగలగొట్టి, మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా, అప్పటికే వస్తువులు ఖాళీ బూడిద అయినా విషయం తెలుసుకున్న యాదమ్మ హుటాహుటిన తన ఇంటి వద్దకు చేరుకొని కాలిపోయిన వస్తువులను చూసి లబోదిపమంటూ కన్నీరు పెట్టుకున్నారు. సుమారు రూ .45



వేల నగతో పాటు, మూడు కింటల బియ్యం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్, ఓటర్ ఐడి కార్డు, బట్టలు వస్తువులు కాళీ బూడిదఅయ్యాయని తెలిపింది. స్థానికులు ఈ విషయం తహసీల్దార్ మన్నన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన హుటాహుటిగా ఘటనా స్థలానికి చేరుకొని తహసిల్దార్ మన్నన్, జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ రాజు, విద్యుత్ సిబ్బంది, స్థానికులు గుడ్డు, బిక్షపతి, కుంట నరేష్, తిగుళ్ల స్వామీ, కుంట శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుదాం

## జడ్పీటీసీ నుండి సర్పంచ్ ల వరకు అన్ని పదవులకు పోటీ చేసి గెలవాల్సిందే రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి

**తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**కొందుర్గు మండల కేంద్రంలోని ఆర్యసమాజంలో నిర్వహించిన బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు అభియాన్ సమీక్షా సమావేశం మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి,, సభ్యత్వ నమోదు మండల ఇంచార్జి కక్కునూరి వెంకటేష్ గుప్తా, హాజరయ్యారు.ఈ సందర్భంగా భూపాల చారి మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్‌లో మెజారిటీ సభ్యత్వాలు నిమగ్నం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు,సునాయాసమవుతుందని, ప్రతి పోలింగ్ బూత్‌లో ఇద్దరు క్రియాశీల సభ్యులను గుర్తించి వారి కృషి పెంచాలని సూచించారు.ఇక,





వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, క్రియాశీల సభ్యత్వం పొందిన వారికి పార్టీ పదవులు లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు పొందే అవకాశాలు ఉంటాయని గుర్తుచేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొల్ల రాజు, మైసగళ్ల రాజు, శ్రీశైలం, ఎదిర రాజు, విఠల్, భీమయ్య, హరీష్, నవీన్, కోరే వెంకటేష్, సాయిరాం, రవీందర్ రెడ్డి, మల్లేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా బీజేపీ స్థానిక సంస్థలలో తమ బలాన్ని పెంచేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ

**తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం నవంబర్21:**-కన్నాయిగూడెం మండలంలోని దేవదుల మరియు లక్ష్మిపురం గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడబలిజ కుల సంఘ మండల ఆధ్యక్షుడు ఎర్రోళ్ల సర్వేశ్ మాట్లాడుతూ.. గురువారం నాడు ప్రపంచం అంతా మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ప్రపంచం మొత్తం మత్స్యకారులకు గుర్తింపు వున్నప్పటికీ, స్థానికంగా ఇప్పటికీ మనం మాత్రం వృత్తి రిత్యా వెనకబడి వుండటం చాలా బాధాకరామని, మన వృత్తిని, కులాన్ని బలోపేతం చేయడం కోసం పలు సలహాలు, సూచనలు వివరించారు. మనమంతా ఐక్య%శీ%గా లేనంత వరకు మనకు ఈ వెనుకబాటుతనం తపదన్నారు. ఇప్పటికైనా మన కులస్తులు, పిల్లలు, పెద్దలు, యువత, రాజకీయ నాయకులు మేల్కొని మన వృత్తిని, కులాన్ని, కుల సంఘాన్ని ముందుకు తీసుకెళ్ళి, ప్రభుత్వం అందించే పతకాలు అందరికి చెరెలగా చూడాలన్నారు.అంతేకాకుండా





మత్స్యకారులు సొసైటీ సంఘాల సభ్యత్వం తీసుకోవడం వల్ల ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల నరసింహారావు,అంబార్కని వినోద్,రమాకాంత్ ,రామయ్యా,సతీష్, రాములు,రాంబాబు,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోషం కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి



**మందమర్రి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):**-పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు పోషం గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో గాయపడి, పేదరికంతో బాధపడుతున్న పోషం కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. నార్లాపూర్ లోని పోషం స్వగృహంలో గురువారం ఆటో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ పోషక కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, పోషం గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వెన్నుపూస ఎముకలు విరగడం వలన అతని కుటుంబం పేదరికంతో జీవనం కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ చైర్మన్ మొయ్య రాంబాబు, సభ్యులు సముద్రాల శ్రీనివాస్, సూరం శ్రీనివాస్, పంబాల శ్రీనివాస్, మామిడాల సారయ్య, ఏదులపురం రాజు, ఆకుల శ్రీనివాస్, పాల రమేష్, కొప్పుల సంజీవ్, జనార్ధన్, ఐ రమేష్, దుర్గం రవి లు పాల్గొన్నారు.

# నేతకానీ ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**మందమర్రి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):**-నేతకానీ మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో నవంబర్ 23న నిర్వహించు నేతకానీ ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజు లు కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ సభకు ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ హాజరవుతున్నారని, నేతకానీ సమాజం ఈ సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన నేతకానీ ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి నేతకానీ కుల భాందువునిపై ఉందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సంఘం నస్పూర్ మండల అధ్యక్షుడు దుర్గం శివరాం, జిల్లా నాయకులకు దుర్గం లింగయ్య, దుర్గం లక్ష్మి, విద్యార్థి, యువజన రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్ చాపిడి విగ్నేష్ లు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలి

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక)**మునగాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సోషియో ఎకనామిక్ సర్వే డేటా నమోదు కార్యక్రమాన్ని తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాన్ని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ గురువారం పరిశీలించారు. నమోదు కార్యక్రమంలో ఎలాంటి తప్పితాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి విషయాన్ని పరిశీలించి ఎంటర్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఆర్ ఐ రామారావు, డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

